UNIVERSAL LIBRARY
OU_204273
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T83/K58Y Accession No. T1418

Author

Title వేసుబొక్క గ్రంథమాలిక

This book should be returned on or before the date last marked below.

శ్రీ

బ్రహ్మపుర

# వేగుంజుక్క గ్రంథమాల

13 వ మణిచి

యగు

# కోటీశ్వరతనయ

Millionair's daughter

అను

అద్భుత విరోధక నవల.

ఇయ్యది

మ॥రా॥రా॥ తాతా కృష్ణమూర్తి బి.ఏ. గారు

రచియించిరి.

వేగుంజుక్క గ్రంథమండలిచే సంపాదితము.

మొదటి కూర్పు.

వేగుంజుక్క ముద్రాలయము,

బరంపురం.

1922.

Registered.] [Price Rs. 1-4-0

# వేగుంజుక్క గ్రంథమాల.

ఇదివరకు ప్రచురింపబడిన గ్రంథములు

| | | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|---|
| 1. | ఉషఃకాలము | 0 14 0 | 1 8 0 |
| 2. | వాఁడే వీఁడు | 1 0 0 | 1 4 0 |
| 3. | ప్రేమపాశా | ప్రతులు లేవు. | |
| 4. | సుహృల్లత | 0 12 0 | 1 4 0 |
| 5. | పద్మినీపరిణయము | ప్రతులు లేవు. | |
| 6. | విలాసార్జునము | 0 8 0 | 0 12 0 |
| 7. | సగుణ (మొదటిభాగము) | 1 4 0 | 1 8 0 |
| 8. | ,, (రెండవభాగము) | 0 10 0 | 0 12 0 |
| 9. | ,, (మూడవభాగము) | 0 10 0 | 0 12 0 |
| 10. | క్రొవ్వ్యాఖ్యు | ప్రతులు లేవు. | |
| 11. | వేంకటరావు | 1 0 0 | 1 8 0 |
| 12. | నేనే (వాఁడేవీఁడునకు రెండవభా॥) | 1 0 0 | 1 6 0 |
| 13. | కోటీశు తనయ | 1 0 0 | 1 4 0 |

రాబోవు గ్రంథము:—కాలూరాయి.

ఫూల్ సాహెబు-జమీందారులను తన బుద్ధివిశేషముచే ధించిన అప్రతిహతప్రతాపవంతు డనదగిన అరిందమ్ము వంటి మహోద్ధృత మేధాశాలినే, అరెస్టుచేయించి, పర్యాయమున 'జితోస్మి' యనిపించిన కాలూరాయి చరిత్ర వినవిన గౌతూహలమును, ఆలోచించినకొలందిని స్థంభీభూతత్వమును, చదువరులకు గల్గింకమానవు. తినబోవుకూరకు ముస్నంగు రుచులు దెలుపనేల!

VEGU-JUKKA OFFICE,
BERHAMPORE.

**D. V. Krishnarao,**
*Secretary.*

# సంపాదకీయోపోద్ఘాతము

...లూరా, [illegible] 1965

సరిగా నాలుగు సంవత్సరములకు పైబడిన తరువాత తిరుగ ...ము గలసికొను నవకాశము గలిగినందులకు సంతసము ముద ...ందుచున్నాము. నేను మొకవంక, ఘోరసంగ్రామ మొక ...వ, కాగితపుకరవు ఒక తెరపున, అసహాయోద్యమపు కార్యా ...ములతో ందర లోకకీర్తిన, మనలను నేమించుచుండ గ్రంథ రచనలకుగాని, ప్రచురమునకుగాని, మనస్థయిర్యముగాని, మీ ...గాని మీ యామోదముగాని బడయజాలమను నంతుచే ...జక్క తన పదమూడవది యగు నీగ్రంథ మింతకు పూ ...వెలువడుపజాలక పోయినది.

డిల్లీద్ ఆఘూ (బీజపూరు సంస్థాన సంబంధ మగు నొక చారిత్రక నవల) యను గ్రంథము పదమూడవదిగా ప్రచు ...ర సమకట్టియు కారణాంతరములచే నయ్యది ప్రచురింపజా ...క, వాడేమియు నేనేల తరువాయి గ్రంథ మగు కాలూరాయి ...కొన్ని యవాంతరములచే నిష్పత్తికైనను ప్రచురింపజాలక ...యూ కోటీశు తనయను తన పదమూడవ మకుచిగా బ్రచురింప జేసినది.

జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లండు, అమెరికా మొదలగు నాగరిక దేశము లనుభవించుకొనుచున్న పాశ్చాత్య విద్యాభివృద్ధిచే గలిగిన గర్భనిర్భేదకరమగు క్రూరకృత్యములును, వానిం బరిశోధింప డిటెక్టివ్ ఆఫీసర్ల బుద్ధికుశలతయు, అప్రతిహతములగు వారి ప్రయత్నములును చదువరుల గుండియ లవియజేయును.

క్షణ మెడములేక బయస్కోపు ఫిల్మువలె కాలచక్రము కన్న విపరీత వేగముతో హంతకునిచే జరుపబడిన భయానక దురంత కార్యములు చదువరుల గుండెలు కంపింపజేయును.

ఏ కారణములవలననో గాని గ్రంథకర్త యీ కథాకాలము గాని, యీ కథ జరిగిన ప్రదేశము గాని, గ్రంథమం దెచ్చటనైన చెప్పకుండుటయేగాక, మా యాంధ్ర పాఠకులకు ఆంగ్లేయ కుటుంబ మర్యాదలును, సంఘ మర్యాదలును గ్రంథమం దచ్చటచ్చట గనుపరచియే యున్నారు. మఱియు నీ కథయంతయు ఏడు దినములలో జరిగిన విషయముగా వ్రాసియున్నారు. కావున కథావిభజనమును, ఏడు దినములకును దినచర్యావిభజనమును మా పాఠకులదే. ఇప్పటికి తెలుగున వ్రాయబడిన అపరాధపరిశోధక నవలలలో నేదియు నిదివలె క్రొత్తత్రోవల దొక్కినవి కావు.

గ్రంథమును నచ్చటచ్చట చిఱుమార్పులు చేయుమని మేము కోరగా గ్రంథకర్తగారు యేలకో గాని చేయలేదు. ఆ కారణముచే మేము వ్రేలిడుటకే నవకాశము చిక్కలేదు.

అపరాధ పరిశోధక నవలలలో జూడదగినవి: కథాసందర్భము, కథావిధానము, పాత్రోచితమగు భాషయు, శైలియు, పాత్రముల స్వభావోన్మీలనమును మాత్రమే. పాత్రౌచిత్యమును, గ్రంథప్రాశస్త్యము మొదలగు సన్నివిషయములును మా పాఠకులనే స్వతంత్రముగ దెలిసికొనగోరుచున్నాము.

సుమారు మరి మూడు మాసములలో "కాలువరాయి" తో మీ దర్శనము మరల సేయ నేటికి సెలవు గైకొందుము.

ఇట్లు,

జూలై, 1922. సంపాదకుడు.

# PREFACE.

The present Novel is my first venture in serious telugu composition done with what success my readers alone can judge.

Of late I have been reading a deal of sensational fiction, especially the writings of Edgar Allan Poe, Arthur B. Reeve, Conan Doyle, Maurice Le Blanc, William Le Cruix and others of note. The bold idea to write a really good and interesting detective novel in Telugu, first struck me some three years ago, when for the first time I read Mr. Reeve's skillful story "The Exploits of Elaine or the Clutching Hand." My readers can easily note that to some extent my "Kotisu Tanaya" runs on similar lines with Mr. Reeve's novel. But I make bold to say my story is more or less original. It is therefore entitled, I fear, to many limitations.

No one is better aware than myself how great is my indebtedness to the foreign writers of detective fiction. In fact some of the strange and *outer* incidents mentioned in my work are reminiscent of the writings of those ingenious Western Story-Tellers.

It is my belief that there are no detective novels worth the name in Telugu literature. Perhaps Indian life does not afford much scope for the development of good detective fiction.

Everyone knows that criminals in India are no such diabolical or pathological geniuses as are readily believed to be found in the West. Indian life, thank God!, is not much tinctured with European or American civilization. I am not very sorry for the absence of a Sherlock Holmes or Arsene Lupin in our society, but I am really glad there are no Clutching Hands or Zigomars in India. I cannot imagine how some of our Telugu writers are emboldened to weave strange stories of mystery and crime about the common life of Bengal.

Mine is for very obvious reasons no Indian story. It is American or English or a mixture o both if you like. My scenes and characters accordingly are foreign.

The reader will forgive me if in this wor' I can offer him no more than an interesting pl and dramatic characterization. If the tim sequence of the plot is carefully followed, the reader will easily find that the duration of the action of the story is exactly a week.

I shall be thankful to my readers for any suggestions for improvement in my next edition and shall gladly welcome all honest criticism.

BERHAMPORE,
February, 1922. } T. KRISTNA MURTI, B. A.

TO

*My late lamented brother*

# *T. S. Rama Sastri,*

*" Perhaps a frail memorial, but sincere ;*
*Not scorn'd in Heaven, though little noticed here."*

# వేగుంజుక్క గ్రంథమాల,

## బరంపురం (గంజాం)

వాడేవీడు 1912 సంవత్సరమునను, నేనే 1918 సంవత్సరమునను ప్రచురింపబడినవి. ఈ రెండు గ్రంథముల తరువాయియునగు "కాలూరాయి" అనుగ్రంథము సెప్టెంబరు తరువాత వెలువడగలదు. కాలూరాయి ప్రచురింపబడిన తరువాత మూడు మాసములకు వాడేవీడు, నేనే, కాలూరాయి యను నా మూడు గ్రంథములను గూర్చియు సుమారు 1923 సం॥ జనవరి నెలలో నొక బహుమానపరీక్ష జరుపబడును.

ప్రథమ బహుమానము రూ. 200 లు.

ద్వితీయ ,, ,, 100 లు.

ఎచ్చటనైనను పరీక్షలకు ప్రత్యేకస్థల మేర్పాటు కాజాలదు. ఎవరి యింట వారు గూరుచుండి వారివారి యుపకరణముల (కలం, కాగితము, సిరా మొదలగువాని)తోనే జవాబులువ్రాసి పంపవలెను.

"కోటీశు తనయ" బహుమాన పరీక్షా నియమములే యీ పరీక్షకును వర్తించగలవు. బహుమానములును, తేదీలును మాత్రమే భేదించుచుండును.

"కాలూరాయి" అను గ్రంథము ఈ గ్రంథాలయము నుండి తెప్పించుకొని ఆ గ్రంథముపై నుండు సంఖ్యను దెలుపుచు పరీక్షకు దరఖాస్తు చేయుట జరుగవలెను. ఒకే నెంబరు అనగా ఒకేగ్రంథముతో నిరువురుగాని ముప్పురుగాని ఏక కుటుంబమువారుగాని ఏకసంఘము వారుగాని, మరెట్టి సంబంధము గలవారుగాని పరీక్షకు దరఖాస్తు చేయజాలరు.

డి. వి. కృష్ణా రావు, సెక్రెటరీ.

# కోటీశ్వర తనయ

## మొదటి పరిచ్ఛేదము

### పాము - పువ్వు.

తే॥ “కలహంసగామినుల నిండు ఝంపపుతెల్లఁ
దెలుపు గానఁ జేసి నిశ్చల దీపపు నీడఁ
గానరాదు గాఢ బొడిము మృదుమునఁ గోలె
నాంద్రపదాద్రి తుహిన శాప్యములు గుసుసి.”

మా. దత్రియము.

నడిరేయి — చాని తేజోవంతముగ నుండెను. ఆకసమున నెచ్చటను మబ్బులేదు. నక్షత్రములు కాంతితో బ్రకాశించు చుండెను. శశి తన పూర్ణ కళలతో వెలుగుచుండెను. నా వెన్నెలలో తుషారబిందువులు ముత్యములవలె మెరయుచుండెను.

“లాలి మందిరము” చంద్రకాంతులలో కడురమ్యముగ నగుపడుచుండెను. అదియొక రెండంతస్థుల రమణీయ సౌధము. అద్దాని వెనుక భాగమున నొక చక్కని పూదోట కలదు. అందు పలువిధములైన పుష్పఫల జాతుల వృక్షములు చిత్రముగ నాటబడియుండెను. ఆ రాము మధ్యమున గల జలయంత్రమున కొకింత దవ్వున నొక పెద్ద గులాబి పొదయుండెను.

పొదనీడ నెవ్వరో యొక పురుషుడు నిలచి, నాడు పూచిన పూవులలో పెద్దవగు వాని నెల్ల ద్రుంచివైచు చుండెను. సుమారు పైదడుగులకు పొదవ్వున మించని యా పుష్ప

షుడు దృఢకాయుడై, చూచువారికి రమారమి నలువదియేండ్లు వయసుగలవానివలె గన్పట్టును. రాత్రియగుటచే, వెన్నెల యున్నను, చెట్లనడుగున నున్న వాని ముఖాకారము పరీక్షించి చెప్పుటకు సాధ్యముగాదు. వాడొక గులాబి మొక్కపై తన రెండు చేతులను సుమారొక పదినిముసములదనుక నుంచి, పిమ్మట దీసివేసెను. పిదప వాడా పూదోట నెల్ల యెడల బరికించి, కొన్ని పుష్పముల గోసికొని, వెంటనే యుద్యానము వీడి చనెను.

* * * * * *

నాడు తెలతెల వారు సమయమున, వచ్చియు రాని మొలకనవ్వుతో నేదో కలగని యుండుటచే గాబోలు, 'లాలీ' సెజ్జపై శయనించినదై, కన్నులు విప్పక, తనలో దా మెల్లగ నవ్వుకొనుచుండెను. ఇంతలో గదిలోనున్న గడియారము టంగు టంగున మ్రోగ దొడగ, లాలీ యా ధ్వనికి మేల్కాంచి కన్నులు విచ్చెను. మంచమునుండిలేచి, యథాకాలమున తన గది గోడకు దగుల్పబడి యుండిన యద్దములో మోము జూచుకొని, ముంగురుల సవరించుకొని నాతిను దర్పణము చెంతకేగి నిలచెను.

వాని శయనాగారము విశాలమై, పరిశుభ్రమై యుండెను. గదిలోనున్న మంచమున కొకింత దవ్వున నొక పెద్ద మేజాబల్లయు, నద్దాని వెనుక నొక యినుప ఖజానా పెట్టెయు నుండెను. గోడ కమర్చబడియున్న యద్దములో జూచిన నద్దె యినుప పెట్టె కూడ కొంత భాగము కనబడును.

అరువది దెబ్బది యేండ్లకు పైబడు వయస్సు కలిగియున్న లాలీ మిగుల బలాఢ్యురాలై యుండెను. మెరుపు దీపము వెలుగు యద్దములో తన ప్రతిబింబమును జూచుకొనుచు నిలచిన,

తని నవ్వును చూడగలుగు వారికి, లాలీ యవ్వనములో నున్నప్పుడు మిక్కిలి బలిష్ఠుడై సౌందర్యమూర్తి యనదగు గాంభీర్య రేఖా విలాసములు గలిగియుండెనని తోచకమానదు. దర్పణమున తన ముఖబింబము గమనించుకొనుచుండిన లాలీ కన్నులకేమి గోచరించెనో కాని, ధైర్యము గలవాడయ్యు, నాతడు తటాలున రెండడుగులు ముందునుండి వెనుకకు వచ్చి, యూరక నేమియు తోచని వానివలె నిలచెను. వాని మోమున భయాశ్చర్య చిహ్నములు విశద మగుచుండెను. కొంతసేపట్లు నిలచి, మెల్లగా వెనుకకు దిరిగి, లాలీ చప్పుడు జేయక తన మేజా సొరుగులోనున్న పిస్తోలును దీసి, యెక్కుబెట్టి, నేలపై గురిచూచి, కొట్ట సిద్ధపడెను.

“...ఈ పాము గదిలోనికెట్లు రాగలిగినదో కదా? నా యింట నెన్నడును సర్పమనునది కానరాలేదే!...నయమే.—అద్దములో చూచుట మేలైనది. లేనిచో నన్నిది కఱచి యుండును.” అని తనలో ననుకొనుచు, నా వృద్ధుడు తన ఖజానా పెట్టెకు సమీపమునను జుట్టుకొని, కదలక మెదలక యుండిన విషసర్పముపైపు దృష్టినిగిడ్చి చూచుచుండెను. లేశమాత్రమైనను సవ్వడి వినవచ్చినచో, సర్పము వెనుదిరిగి తనపై బడునేమోయని, లాలీ తన యూపిరిగూడ బిగపట్టి, పిస్తోలుతో నా పామును కాల్చెను. గుండు ప్రేలినవెంటనే గదినిండ పొగ గ్రమ్మెను. అద్దములో నొక పెద్దమెఱుపు కానవచ్చెను. గదిలో పుట్టిన ధ్వనికి గృహములో నున్న వారందరును త్రుళ్లిపడి లేచిరి.

“ఏమిది!— తుపాకిధ్వనియెక్కడ?” అని, నిద్దురలేచిన

మేరీ దుస్తుల సవరించుకొని, తన గదిలోనుండి వెలుపలికే తెంచెను. ఆమె సుమారు పదియేండ్ల జవ్వని. లాలీగారి యేక పుత్రిక. ఆమెకు బాల్యము గడువక పూర్వమే తల్లి మృతి నొందుటచే, లాలీ గారు ముద్దుకూతు నతి గారాబముతో పెంచుచుండెను.

గుమ్మముపైనుండి "ఠాం" మ్మను శబ్దము వినినతోడనే మేరీ బిరాన నిజజనకుని గదికి వచ్చి, తలుపు దట్టబోయెను. ఇంతలో తోటమాలికుఱ్ఱ 'టామీ' వచ్చి మేడపై నామె కెదురుపడెను. వాడంత మేరీ నుద్దేశించి, "అమ్మా, నేను తోటలో మంచి పువ్వు లేవియు లేవు. గులాబీలలో పెద్దదికము పూయలేదు." అని పల్కి, తాగోసి తెచ్చిన సుమముల నామెకు జూపెను. పుష్పములన్నియు పరికించిజూచి, యా సుందరి కొంచెము పెద్దదై యున్న యొక చక్కని గులాబీ నందుకొని, పదిలముగ నా పూవును తన వక్షస్థలమున దగిలించుకొనుచు, "టామీ, పువ్వుల మాటకేమిగాని, నీవేదైన శబ్దము వింటివా?" అని యడిగెను.

వాడామె పల్కుల వినిపించుకొననట్లే వెనుదిరిగి చనసాగెను. మేరీ చూచి, "టామీ...టామీ!—అబ్బా వీని కెంత చెముడు!" అని తనలో దాననుకొనుచు, నింతలో వాడు వెనుదిరిగి చూడ, "సరియే, పొమ్ము—నీ పని నీవు చూచుకొనుము" అని పల్కి, యామె తన జనకుని గది తలుపు దట్టసాగెను. ఎన్నిసారు లామె గంట మ్రోగించినను, లోనుండి జవాబు రాకుండెను.

"ఏమిది?" అని యాశ్చర్యపడుచు మేరీ మరల మరల పిలుచుచుండెను. కాని కదలికయు లేకుండెను. అంత మేరీభయపడి

మేడహాలులోనికి జని, అలారము గంటను మోగించెను. తోడనే యా ధ్వనికి తత్తరపడి గృహమున నున్న వారందరును మేడ మీదకు వచ్చిరి.

తలుపు నెన్నిసార్లు తట్టినను, లాలీగారని పిలిచినను, యెలుగెత్తినను, లోనుండి యెట్టి జవాబును రాకుండెను. అంత కంతకు మిక్కిలి దిగులు గలుగసాగెను. జనుల కెట్టి ప్రమాదకరమైన సమకూరెనో యని యేమో మనసున తత్తరపడ దొడగెను.

అందరును గూడి, కవాటము బద్దలు చేసిరి. తలుపు తెరువబడగనే మేడమీది హాలులోని ప్రవేశించెను, ఆమె కన్నుల కేమి యగుపడెనో కాని, హాహా యని బిగ్గర కెవ్వున నరచుచు సొమ్మసిల్లి, నేలబడి స్మృతి దప్పెను. అటనున్న వారందరును నిశ్చేష్టులై నిలువబడిరి. గదివద్ద మూగిన వారిలో ధైర్యవంతుడొకడు లోని బ్రవేశించి యంతయు బరికించెను. నేలబడి యున్న పిస్తోలు గనిపించెను, దానిపై 'లాలీ' యను రెండక్షరములు స్పష్టముగ జెక్కబడి యుండెను.

"ఏమీ!—తనకు దానే కొట్టుకొనెనా? కారణ మేమై యుండును?" అనుచు నందరు నాశ్చర్యపడుచుండిరి. లాలీగారి ప్రైవేటు సెక్రెటరీ (అనగా యెల్లప్పుడును దన యొద్ద మానుని హాజూరున నుండెడువాడు) పోలీసు ఠాణాకు టెలిఫోను లో వర్తమానము నంపెను. 'లాలీమందిరము'న నెట్టి యో కలవరము పుట్టినదను వార్త పురమెల్లను శీఘ్రముగ వ్యాపించెను. మేడచుట్టును పెక్కుమంది గుమిగూడి పలుపలువిధముల మాటలాడుకొనుచుండిరి. ఆత్మహత్యయని కొందరును, ఆకస్మిక

మేడహాలులోనికి జని, ఒకసారి గంటను మోగించెను. తోడనే యాధ్వనికి తత్తరపడి గృహమున నున్న వారందరును మేడ మీదకు వచ్చిరి.

తలుపు నెందరెన్నిసారులు దట్టినను, లాలీగారిని పిలచినను, యఱచినను, లోనుండి యెట్టి జవాబును రాకుండెను. అంతకంతకు మేరీ దిగులు పడసాగెను. జనకుని కెట్టి యాపదయైన సమకూరెనో యని యామె మనసున తత్తరపడ దొడగెను.

అందరును గూడి, కవాటము బ్రద్దలుచేసిరి. తలుపు తెరువబడగనే మేరీ తటాలున లోబ్రవేశించెను, ఆమె కన్నుల కేమి యగుపడెనోకాని, హాహా యని బిగ్గరగ నఱచుచు సొమ్మసిలి, నేలబడి స్మృతి దప్పెను. అటనున్న వారందరును నిశ్చేష్టులై నిలుబడిరి. గదివద్ద మూగిన వారిలో ధైర్యవంతుడొకడు లోనికి బ్రవేశించి సాంతముగ బరీక్షించెను. నేలబడి యున్న పిస్తోలు గానిచూడ, నాళముపై 'లాలీ' యను రెండక్షరములు స్పష్టముగ జెక్కబడి యుండెను.

"ఏమీ!—తనకు దానే కొట్టుకొనెనా? కారణ మేమై యుండును?" అనుచు నందరు నాశ్చర్యపడుచుండిరి. లాలీగారి ప్రైవేటు సెక్రిటరీ (అనగా యెల్లప్పుడును యజమానుని హుజూరున నుండెడువాడు) పోలీసు ఠాణాకు టెలీఫోను లో వర్తమానము నంపెను. 'లాలీమందిరము'న నెవియో కలవరము పుట్టినదను వార్త పురమెల్లను శీఘ్రముగ వ్యాపించెను. మేడచుట్టును పెక్కండ్రు గుమిగూడి పరిపరివిధముల మాటలాడుకొనుచుండిరి. ఆత్మహత్యయని కొందరును, ఆకస్మిక

చున్నారు ?" అని ప్రశ్నించెను.

"ఇనస్పెక్టరు వచ్చి శెనిఖీ చేయుచున్నారు." అని రాస్ కడు వినయవిధేయతలతో బదులు పల్కెను. మేరీ కొంతవరకేమియు మాటాడక యూరుకొని, నిట్టూర్పుతో లేచి సోఫాపై గూర్చుని, తనచెంత నిలచియున్న రాస్ నుద్దేశించి, మోము పైకెత్తి వానివైపు నిదానించి చూచుచు, "అయ్యా, ఇనస్పెక్టరు తప్ప ఇం కెవ్వరైన వచ్చియున్నారా ?" అని యడిగెను.

"ముగ్గురు జవానులు కూడ వచ్చియున్నారు."

"ఇనస్పెక్టరనగా 'మేయో' గారే కదా ?"

"అవును; ఆయన చాల తెలివైనవాడు."

"నే నెరుగుదును. ఆయనతో నంతగా పరిచయము లేకున్నను, మేయో గూర్చి నా జనకుడు చెప్పగా వినియుంటిని. కాని—" అని యేమో యనబోయి, మేరీ మరల యూరకుండెను. "అయ్యా, నా తండ్రి యెటు మరణించెనో యూహించ గలరా?"

"ఆ విషయమై నాకు, తలయు తోకయు నందకున్నది. మనసు స్థిమితము లేనప్పుడు బుద్ధి యేమియును పాలుపోదు. మరల నీ జన్మములో నా కట్టి యజమానుడు లభింపడు. కన్న కొడుకుకన్న నన్నెక్కువగా జూచుచుండిన లార్డుగారిని నే నెట్లు మరువగలను ? ఆయనకు మరణ మెట్టి సంభవించినదో కూడ తెలియకున్నదే ? ఈ వార్త తెలియవచ్చినదాదిగా నా కేమో పిచ్చి యెత్తినట్లున్నది" అని దీనస్వరముతో రాస్, కన్నులు నీరునిండ్ర, బలికెను.

"నా మమూత్రము జనకుని మరణము ఆత్మహత్యవలె దో

చను. ఆయన తన్నా దా జాపుకొనునంతటి మూర్ఖుడు కాడు. ఎవరో శత్రువు లాయనను చంపియుండవలెను." అనుచు మేరీ యాలోచించుచున్నదానివలె శిరము వంచి, పల్కెను.

'రా' సెమిత్తు మారుపలుకక యూరకుండెను. పిదప మేరీ వాని నుద్దేశించి, "నిరూపణ నెవ్వని నైన నియమించినచో బాగుగ నుండునేమో?......సరి , యెందుకైనను మంచిది. రోలో నిటుకు రప్పించి వారిమూల మంపుము" అని పలికి, యొక విలాసము నాయనకు జెప్పి, గదవీడి చనుమనెను.

రాసు సెలవు దీసికొని, కచేరీ చావడిలోనికి జని యొక తంతి వ్రాసి యంపెను.

* * * * *

'మేయో' గృహమున నున్న దాసదాసీజనములను ప్రశ్నించి, యొక్కొక్కరు నుడివిన దంతయు వ్రాసికొనెను, లాంతరు పడియున్న గదిలోని కెవ్వరిని పోనీయరాదని ... పించి, యిరువురు పోలీసు జవానులను ద్వారముచెంత కావలి యుంచెను. మేరీ యేమి చెప్పగలదో కనుగొందమని, మేయో చావడిలో ప్రవేశించి, రాసును కలిసికొనెను.

"అయ్యా, మీ యజమానురాలితో నేను కొన్ని సంగతులు మాట్లాడవలసియున్నది. ఆమెకు నా మనవి దెలియ జేయుదురా?"

"అందుకభ్యంతరమేమి? కాని యామె పాప మిట్టి యవస్థలో నేమి చెప్పగలదు? తండ్రి మరణము జూచి, యధైర్యపడి, యామె శరీరమున నస్వస్థతజెంది యున్నది. శోక

మున వచ్చు బడలికచే నామె మంచముపై సొమ్మసిలియున్నది. ఐనను, రండు—ఆమె దరికేగి మాటలాడుదము" అని పలికి, యుపస్కరమును తోడ్కొని, రాస్, మేరీయున్న గదికి బోవుచుండెను. ఇంతలో నొక సేవకుడు వారి కెదురుగ వచ్చి, సలాము చేసి రాస్ కొక తంతి నందిచ్చె. చేవ్రాలు చేసికొని యొసగెను. అందుకొని, కవరు విప్పి, చదువుకొని, రాస్ నిర్ఘాంతపడి నిలువబడెను. ఆవైఖరి గనిపెట్టి మేయో, "సంగతి యేమి?" అని యడిగెను. మారుపలుకక, రాస్ వానికా తంతి నొసగెను. తనలో జదువుకొని, యేమియు దెలిసికొనలేక మేయో, "మిత్రమా, దీని యర్థమేమి?" అని ప్రశ్నించెను.

"రోలోను రమ్మని కబురంపవలసినదని మేరీ నా కాజ్ఞాపించెను. వెంటనే వానికొక తంతి నేనంపితిని. ఇప్పుడిది వచ్చినది. అంతకన్నధికము మీకెంత తెలియునో, నాకును, అంతే తెలియును."

"ఎంతసేపటి క్రింద నీవు రోలోకు తంతి నిచ్చితివి?"

"సుమారు ఇరువది నిముసముల క్రిందట."

"వింతగనున్నదే—మేరితో మాట్లాడుచున్నప్పుడు నీవు గాక వేరెవరైన గదిలో నుండిరా?"

"ఎవరును లేరనియే తలంచెదను." అని రాస్ పలికెను.

"నాకేమియు నర్థము కాకున్నది. ఈ తంతి నంపినవానికి రోలోను రప్పించుచున్న వార్త యెట్లు తెలియవచ్చెను?" అని మేయో నిర్ఘాంతచిత్తతో నడిగెను.

"నేనును, ఆ విషయమును గూర్చియే యాలోచించుచున్నాను."

ఇటు వా రిరువురును మాట్లాడుకొనుచు, మేరీ యున్న గది జేరిరి. లోనికి జన సెలవు నంది, వా రిద్దరును గదిలో ప్రవేశించిరి. బడలికతో మేరీ సెజ్జనుండి యొత్తిగిలి, బలహీనతతో నుంటచే లేవలేనందుకు క్షమాపణ జెప్పి, వారితో నిట్లు సంభాషింపదొడగెను :—

"అయ్యా, మీచేతనున్న యాకాగితము నాకొఱకేనా?" అని యామె మేయో పట్టుకొనియున్న తంతిని గాంచి ఆతురమున నడిగెను.

"ఇది రాస్ పేరను వచ్చిన యొక తంతి. కాని—" అని మేయో యూరకుండెను.

"తంతి నామెకుజూపుడు. అందువలన నష్టమేమి ?" అని రాస్ పలికెను.

"ఆమెకు భీతి వొడమునేమో యని జంకుచున్నాను." మేరీ చెయి జాచ, మేయో యామె కా కాగితము నొసంగెను. అందుకొని యామె తనలో నిట్లు చదువుకొనెను :—

"రోలోకు కబు రంపకుము. వాడే వచ్చిన, నీచావు కూడ సిద్ధము".

బాలిక యగుటచే తొలుత మేరీ యీ వాక్యముల జదివి దిగు లందెనే గాని, మరల ధైర్యము దెచ్చుకొని, యినస్పెక్టరు నుద్దేశించి, "అయ్యా, దీని యర్థమేమి ?" అని యడిగెను.

"ఏమియును లేదనియే నా యభిప్రాయము. రోలో వచ్చినపిదప యాలోచించెదము".

ఇంతలో నొక మోటారుబండి వచ్చి యానందమందిరము వాకిట నిలచిన ట్లాచోకే యయ్యెను. అందుండి సుమారు

ముప్పది యేండ్ల పురుషు డొకడు దిగి, త్వరగా లోనికివచ్చెను. మేడమీదకు వచ్చి యాపురుషుడు మెట్లవద్ద నిలచియున్న యొక సేవకుని పిలచి, యేమో ప్రశ్నించి, వాడు లాలీ పడియున్న గదివైపు చేయితో సంజ్ఞ చేయ, నాతడు గదివద్ద కేగెను. కావలియున్న పోలీసువారివలన గొన్ని సంగతులు దెలిసికొని, "మేరీ యెక్కడ?" అని యడిగి, మేరీ గదిలో నాతడున్నట్లు కనుగొని, వెంటనే యట కేగెను. గదిలోనున్న వారింతట సంతోషముతో నా నిరూపకు నెదుర్కొనిరి. మేరీ మిక్కిలి కష్టముతో లేచి కూర్చొని, చిరునగవుతో వాని చేతికి తా బట్టుకొనియున్న తంతి నొసంగెను. తనలో జదువుకొని, మెల్లగ నవ్వి, రోలో యూరకుండెను.

"మేరీ — సుస్తీగా నున్న ట్లగుపడుచున్నావేమి?" అని రోలో యభిమానదృష్టితో నామెను చూచుచు, ప్రశ్నించెను.

"ఏమో నాకును తెలియదు; కాని శరీరములో చాల యాయాసముగా నున్నది" అనుచు నాసుందరి తనహస్తమును చాపెను. ఆమె మంచమునకు ప్రక్కనే వేయబడియున్న సోఫా కుర్చీపై గూర్చొనియున్న రోలో హస్తము నందుకొని నాడి పరీక్షించెను. తోడనే వాని ముఖము వైవర్ణ్యతనందెను.

రోలో యొక గొప్ప సిపాయుడేగాక, మంచి వైద్యుడును, రసాయనశాస్త్రమున నసమాన పాండిత్యము గలవాడును! పూర్వము తాను డాక్టరు పరీక్షకు చదువుకొనుచుండిన దినములలో నాయన, యప్పుడప్పుడు లాలీగారి మందిరమునకు వచ్చుచు పోవుచు నుండెడివాడు. అప్పటి మేరీరోలోల యన్యోన్యమైత్రి యనేదినే యభివృద్ధియై, పిదప వారి "స్నేహము"

"ప్రేమము"గా పరిణమించెను. లాలీ యొకప్పుడు తన ముద్దు కూతును రోలో కిచ్చి పెండ్లి యొనర్చిన బాగుగ నుండునని యనుకొనుచుండెడివాడు. విద్యార్థిగా నున్నప్పుడు రోలో లాలీ వద్ద వలయు ద్రవ్యసహాయము నందుచుండెడివాడు. రోలో తండ్రి లాలీగారి ప్రాణమిత్రుడు. ఆ కారణమున రోలోపై మేరీ జనకుని కభిమానము మెండుగానుండెను. ఇప్పుడు రోలో నిరూపకులలో నగ్రగణ్యుడై, డాక్టర్లలో నెల్ల నిపుణుడై, దినే దినే ధన మార్జించుచు, కీర్తి నందుచు, నందరిచే నెన్నికొనబడుచు, తన కింకొరి ద్రవ్యసహాయ మవసరము లేకున్నను, పూర్వము లాలీ తన కొనర్చిన మేలును మరువక, మేరీయందుండు తన తొలి యనురాగమును వీడక, యెప్పటికిని చనవుతో నా బాలికయెడ వర్తించుచుండెను.

సుందరి చేయిగాని నాడి పరీక్షింప వానికేమితట్టెనో కాని, కొంతదనుక దీర్ఘాలోచనలోబడి శిరమువంచి యూరకుండెను. అంతలో పరిచారిక యొకతె గదిలో బ్రవేశించి, మేరి నుద్దేశించి, "అమ్మా, ఔషధము పుచ్చుకొనుటకు వేళయైనది" అని పలికెను.

"ఔషధము నెవ రొసగిరి?" అని రోలో దాసినడిగెను.

"ఎవరో, ఆ డాక్టరును నే నెరుగను. ఆసుపత్రికి కబురంప నాయన వచ్చి మందిచ్చెను. తండ్రి మృతకళేబరము జూచి నా యజమానురాలు స్మృతి తప్పి మూర్ఛిల్లెను. భయపడి నేనే యాసుపత్రికి టెలిఫోను నిస్తిని. బాగుగ దెలివి వచ్చినపిమ్మట నీ యౌషధము నీయవలసినదని, డాక్టరు నా చేతికి రెండు పొట్లముల నిచ్చెను" అని పలికి యాపరిచారిక మందు

పొట్లములు దెచ్చి, రోలో కిచ్చెను.

అందుకొని రోలో, యందుండు గుండలను పరీక్షించి వాసన చూచెను. కొంచెము గుండను చేతి వ్రేలితో నద్ది, నాలుకపై నుంచి, చవిజూచెను. తోడనే మరల నుమ్మి వైచి, ఆ పొట్లములను భద్రముగ గట్టి తన జేబులో నుంచుకొనెను.

“రోలో, ఒక పొట్లము నిప్పు డిమ్ము. సాయంకాలము రెండవది పుచ్చుకొందును” అని మేరీ యనెను. “వలదు—. ఆ మందు తీసికొనవలదు. ఇంతవర కేమైనా మందు సేవించితివా?” అని రోలో యడిగెను. “నాకు తెలివివచ్చిన దాదిగ నేమియు సేవించలేదు. మూర్ఛావస్థలో నేమి యొసగిరో నాకు తెలియదు.”

తన కెదురుగ గూర్చొనియున్న రాస్ వైపు దిరిగి రోలో యంత, “ఆ డాక్టరెవరై యుండునో తెలియునా?” అని ప్రశ్నించెను.

“తెలియదు. డాక్టరు వచ్చునప్పటికి నే నింక నిచ్చటికి వచ్చి యుండలేదు” అని సెక్రెటరి పల్కెను.

“సరియే. అయిన టెలిఫోనులో ఆసుపత్రి యధికారులను కనుగొనుము. ఇచ్చటికి వారెవరిని పంపిరో, వానినే మరల నొక్కసారి రమ్మను మని ప్రార్థింపుము” అని రోలో యన, రా[illegible] లేచి తన ఆఫీసులోనికి జని టెలిఫోను యంత్రమువద్ద ని[illegible]చెను.

అంత కొంచెము తలనొప్పిగా నున్నదని సుమూహణ జెప్ప[illegible]కొని, మేరీ మరల పరుపుపై నొరిగెను. అప్పు డామె పడుకనకు ప్రక్కగ దట్టబడియున్న గులాబీ వృక్షము నీడ క్రిం[illegible]

రాలేను. వెంటనే రోలో కొంచెము వంగి యాపువ్వు నందు కొని వాసనచూచెను. అంత వాని కేదో యనుమానము బొడ కట్టుటచే గాబోలు, పువ్వును మరల ముక్కుదరి నుంచుకొనెను. మేరియా యది కనిపెట్టి, "మిత్రమా, పుష్పము నేల పదేపదే శోధించి వాసన చూచుచున్నావు?" అని యడిగెను.

"తెల్పవ నుండును. దీనిలో గొప్ప విశేష మున్న ట్లున్నది" అని బదులుపలికి, రోలో గులాబీపై దృష్టి నిగిడ్చి, నిదానించుచుండెను.

అప్పుడు రాస్ బీబీర గదిలోనికి వచ్చి, తొందరగా నిట్లు పలికెను: "అంతయు నాశ్చర్యముగా నున్నదే! దాసీ 'మిల్లీ' ఆసుపత్రికి కబురంపుట మాత్రము వాస్తవము. అవిమ్మటి కథ యంతయును కల్ల!"

"రాస్. నీయుద్దేశము నా కేమియు బోధ పడుటలేదు. అంతయు విస్తరించి చెప్పుము," అని రోలో యనెను.

"అమ్మా, అటులైన వినుము. ఆసుపత్రి యధికారులు నిపుణుడగు డాక్టరు నొకరి బంప నియమించియుంటిరట. కాని వైద్యు నంపుటలో నొక యరగంట యాలస్య మవసరమైయుం డెను. ఆసుపత్రినుండి డాక్టరు బయలుదేర సిద్ధముగ నుండుతరి, 'లారీ మందిరము'నుండి మరల టెలిఫోనులో నిట్లు వినవచ్చె నట! 'వైద్యు నెవరిని బంపనక్కరలేదు. మాయింటి డాక్టరు వచ్చియున్నాడు.'

"ఏమి, కెన్నెడునియా?" అని రోలో యడిగెను.

"కెన్నీ రాలేదు—అవచ్చినవానిని నే నెరుగనన్నకారణము" అని [illegible] చెప్పెను.

"నిజమే, ఇందులో చాల మోసమున్నది. కానిమ్ము. మంచిదేమియులేదు" అని యని, రోలో యినస్పెక్టరువైపు దిరిగి, "నీతో వచ్చిన జవాను నొకని నిటకు పిలువుము," అని పల్కెను.

పోలీసువా డొకడు వచ్చి తన యెదుట నిలిచియుండ, రోలో యొక కాగితముపై నేమో వ్రాసి వాని చేతి కిచ్చి, "ఈ యుత్తరమును గొని నా లేబొరేటరికి కరుగుము. అట నా జూనియరు వేచియుండును. వాడు నీ కొక సంచి నిచ్చును. పట్టుకొని త్వరలో రమ్ము. వాకిట నా మోటారుండును. అందుపై నెక్కి చనుము—త్వరపడుము" అని చెప్పి వాని నంపెను.

*    *    *    *    *

నాటి యుదయము తెలతెలవేగు నత్తరి యొకానొక పురుషుడు రాత్రి యంతయు నెటనో కాలము గడపి, కొంచె మింక గ్రుడ్డిచీకటి యుండగనే నిజమందిరము జేరి తలుపు దట్టెను. లోనుండి సుమా రిరువది యైదేండ్ల వయసు గల స్త్రీ యొకతె వచ్చి, కవాటము దెరచి, యా పురుషుని జూచినంత కడునాతురముతో "ఏమైనది?" అని ప్రశ్నించెను. ఆపురుషు డంత మందహాసముతో నామెను చూచుచు, కార్యసిద్ధి యైనట్లు వ్యక్తమగు రీతిని తల పంకించి, లోఁ బ్రవేశించెను.

"రోజా, రమ్ము. గదిలో గూర్చొనిన పిదప సంగతి యంతయు విస్తరముగ జెప్పెదను." అనుచు వాడు లోనుండి తలుపు గడియవేసి, సుందరి చేయి బట్టుకొని గదిలోనికి దోడ్కొని పోయెను.

ఆలుమగ లిరువు రంత, సేవకు లెవ్వరును సమీపమున లే కుంట జూచుకొని, రహస్యపరిశీలనమున నున్న యా గదిలో నొక పరుపుపై గూర్చుని, మాటలాడుకొన జొచ్చిరి.

"నాథా, ఆ పుష్పమునే యామె ధరించునని నిర్ధారణ యేమి?" అని యా యువతి తన భర్తయగు యా పురుషుని భుజముపై జేయి నుంచి మోహమొక్క దీపము వెలుగుచుండ వానిని నిదానించుచు, నడిగెను.

స్త్రీ యగుటచే నిట్టి తెలివితక్కువ ప్రశ్న నడుగుచున్న దని యూహించెనో, లేక నిజముగ సూక్ష్మబుద్ధితో నన్న ప్రశ్నించుచున్నదని తనలో దా ముదమందియో, ఖాకీ పకపక నవ్వి, సుందరిని పట్టి తనవైపు లాగి, కడు మోహముతో నామె చెక్కిలి ముద్దాడి, "రోజా, నీ కింత యనుమానమేల పుట్టినది?" అని పరిహాసించుచు, "అప్పూవునే యామె ధరించు నటుల జేసితిని," అని సమాధానము చెప్పెను.

అట్టి జవాబుతో రోజా సంతుష్టి నొందక "నా కేమియు దెలియలేదు" అని పల్కెను.

"ఏమి? ఆ పుష్పము దప్ప తోటలో నింకొకటి మేరీ కొ సను? పెద్ద మొగ్గల నెల్ల దుంచివైచితిని. నేనుంచిన గులాబి యే యుదయమునకు వికసించు పూవులలో నెల్ల పెద్దదిగా నుండును. సహజముగ నామె చిన్నచిన్న పూవుల దీయక, తొం లుత పెద్దవిగ నున్న సుమముల నెంచును. కావున తప్పక నే నుంచిన పూవునే యామె ధరించునని నాకు నమ్మకమున్నది." అని ఖాకీ పల్కెను.

"పోనిమ్ము, నీ వనినట్లే యగు ననుకొందము. కాని,

మ్మట నాతడు మేరీ కేసో యథావిధము నొసగ, నామె మును గొ వెంటనే యిదుం గా, శయనించెను.

దున్న?, లాలీమరణముంగూర్చి రాస్, మేయో, రోలోలు ము

డను కొంతదనుక చర్చించుకొని, మృతకళేబరము పడియు కొన్ని గదిని చూడబోయిరి.

“మేయో, ఎక్కడివస్తువు లక్కడనే యుంచితి వనుకొం అదిను?” అని రోలో యనెను.

అందుకు మేయో ‘ఔ’ నని తలనూప ‘మంచి’ దని రోలో తన చేతి ‘కెమేరా’ తో గదిలో రెండుమూడు ఛాయా పటముల దీసికొని, గది నాలుగు వైపుల శోధించి చూచుచుం డెను.

సుమా రొక గంటదనుక నాగది చూచిన వెనుక, ముగ్గురును వెలుపలకు వచ్చిరి. రోలో యేదో యోచించుచున్నవాని వలె నిలచెను. రాస్ నిరూపకుని వైపు నిదానించి చూచు చుండెను అంతట యినస్పెక్టరు పత్తేదారు నుద్దేశించి. “రోలో, నీ యుద్దేశ మేమి? లాలీ మరణ మెట్లు సమకూరె నందువు?” అని మెల్లగ ప్రశ్నించెను.

మొగమెత్తి మేయోవైపు జూచి, మెల్లగ నవ్వి. “మిత్రమా, ఇప్పుడే నే నేమి చెప్పగలను? నీకన్న నే నల్పముగ వచ్చితిని. గృహములోని వారి నందరిని నీవు ప్రశ్నించి, వారి సమాధానముల వ్రాసికొంటివి. నీకన్న నధికము నా కెట్లు తెలి యగలదు? ఐనను అనేకాంశముల కాధారమున తెల్పెదను. లాలీ మరణము హత్యయట్లగుపడుచున్నది! అది స్ఫురింపజేయుటకు కారణము లెవ్వియని యిప్పుడే యడుగకుము. ఏలయనగ నా మస్తరము

గలసి యాలోచించుకొందము.” అని రోలో బదులు చెప్పి, యూరకుండెను.

“అమ్మా, ఈ కేసులో మిమ్ములనే ముఖ్యముగ నియమింపవలయునని నా యజమానురాలి యుదేశము. ఆమె తరఫున నేనే మిమ్ము ప్రార్థించుచున్నాను. ఏమందురు?” అని రాస్ రోలోతో ననెను.

“రాస్, నీ పలుకుల కెంతయు ముదమందు చున్నాను. మేరీ కూడ నాతో ఈ కేసువిషయమై ముచ్చటించినది. నా యావచ్ఛక్తిని వినియోగించి, మేయో సహాయమువలన మేరీ యాజ్ఞ చెల్లించెదనని నమ్ముచున్నాను” అని రోలో సెక్రెటరీ నుద్దేశించి యనుచు, మేయో వైపు చూచి చిరునవ్వు నవ్వె.

* * * * *

సాయంత్రము మేరీ తనగదిలో సోఫాకుర్చీపై నొత్తిగిలి కూర్చొని, యప్పుడే వచ్చిన “టపా” జూచుకొనుచుండెను. పత్రికలు, పుస్తకములు, కేటలాగులు, మొదలు గాగల నన్నిటి నొక ప్రక్కకు నుంచివేసి, తనపేర నున్న యుత్తరముల నన్నిటిని పట్టుకొని, ఒకదానివెనుక నింకొకటి విప్పి చదువుకొనుచుండెను.

నాటి యుదయము రోలో యొసగిన యౌషధప్రభావమున గాఢముగ నిద్రించి, నవీనశక్తితో యామె సెజ్జనుండి లేచెను. శరీరమున నున్న చికాకు నశించుటయేగాక, యెప్పటివలె మేరీ సంపూర్ణ యారోగ్యమున నున్న బాలికవలె నగుపడుచుండెను. జనకుని మరణమువలన గలిగిన శోకాగ్ని హృదయము

వేషించుచుంటచే, నా కన్యాలలామ నెమ్మో మించుక నాడి యుండెను. మంచి యౌషధము నొసగి, తన కెంతేని ధైర్యము నిచ్చుచు, లాలీ మరణపు కేసులో తన యావచ్ఛక్తిని వినియోగించి పనిచేసెదనని వాగ్దానము జేసి, యేగిన నిరూపకుని తలుచుకొను నప్పుడెల్ల మేరీ హృదయపూర్వకముగ లోలోన వాని కెన్నియో కృతజ్ఞతావందనము లాచరించుచుండెను.

తనపేర వచ్చిన లేఖలలో నొక పెద్ద 'కవ' రామె కంట బడ, నదాసిందీసి, విప్పిచూచెను. పైపులో వ్రాయబడియున్న యా యుత్తరమును చదువ, నామె ముఖ కళలు మారజొచ్చెను. సహజముగ విశాలములగు నేత్రములు మరింత పెద్దవికాజొచ్చెను. పెదవు లదరదొడగెను. శరీర మంతట నొక విధమగు కంప ముదయించెను. అనుమానము, క్రోధము, భయము—అన్నియు గూడి యామె యూహల గలవర పెట్టదొడగెను. ఆమె చేత బట్టుకొని యున్న యుత్తరములో నిట్లు వ్రాయబడియుండెను :—

"మేరీ,

నే నిట్లు వ్రాసినందుకు అన్యథా తలచవల దని ప్రార్థించుచున్నాను. ఈదయము నే జేసిన వాగ్దానముల మరచి పొమ్ము. నీకు ధైర్యము చెప్పుటకై నే నట్లు నుడివి యుంటిని. సుఖదుఃఖములలో నెల్ల నీకు నే దోడ్పడువాడనే; కాని, యీ సారిమాత్రము నా సహాయము నిష్ప్రయోజన మని యెంచుము. నిరూపకవృత్తిలో నున్నందుకు నీకు నే దోడ్పడవలసిన ధర్మము నే నెరుగుదును. కాని వేరు కేసులో మాట నిచ్చియున్నాను ; జయమును బడయుదు నను యాశయు నున్నది.

లాలీ మరణపుకేసు చాల యపాయకరమైనది. కలత్రోకలంచని చిత్రమైనకేసు. లాలీగారిని వధింపనెంచిన హంతకు డెవడో చాల ఘటికునివలె నున్నాడు. నా కిప్పుడే వానివద్దనుండి యొక జాబు వచ్చినది. సంగతులన్నియు విచారించిచూడ, నే నీకేసులో పని చేయరా దని తోచుచున్నది. లేచేని చాల ముప్పులు వచ్చును. మన యుభయులకును కీడు మూడును. నీ కిప్పుడు సహాయముచేయ సిద్ధపడినచో, నాచావు నిశ్చయము.

ఇట్లు,

నీ కృతపరిచయుడు,

రోలో."

# క్రోటీశు తనయ

## రెండవ ప్రకరణము

---

### మేరీహరణము

"భావనాకల్పిత భావిసౌఖ్యము వర్తమానసౌఖ్యముకంటె నత్యంత హృద్యమము కదా!"

—మనోహరి.

"ఇది నిజమగునా? ఈలేఖ నిక్కముగ రోలోగ్సు వ్రాసెనా? లేక—" అని పరిపరి విధముల దనలో నేమేమో యాలోచించుచు, మేరి నాటిరేయి సుమా రెనిమిది గంటల సమయమున తన మేజావద్ద నున్న సోఫాకుర్చీపై గూర్చొని యుండెను. గదిలో నున్న మెరుపుదీప మత్యంత ప్రకాశముగ వెలుగుచుండ, నాకాంతిని నల్లని దుస్తుల ధరించి, సోఫాపై నొకప్రక్కకు వ్రాలి యరచేయి శిరస్సున నానుకొన్న యాలోచనాపరవశయై, కదలక మెదలక గూర్చునియున్న యా మ[illegible] [illegible] నిరుపమాన సొగసుందనము గల శిలా విగ్రహము వలె నగుపడుచుండెను. నిజజనకుని యాకస్మికమర ణవార్తచే దుఃఖాంబునిధి మునింగి, చేతనున్న యుత్తరమామె హృదయతాపమును ద్విగుణింపజేసెను. వెలిదమ్మి నెమ్మోముతో, తన సహజకాంతుల బాసిన చెక్కిళ్లతో, కళావిహీనమై బాష్పపూరితములగు నేత్రములు, నాతో కన్యాలలామ హృద

యము తత్తరబడ, భావనలు చలింప, గుండియలు దడదడ గొట్టుకొన, నేమియు దోచనిదాని వలె యూరక కొంతతడ వట్లే కూర్చుని, యదివర కప్పుడే పలుమార్లు పఠించిన యా కమ్మను మరల జదువదొడగెను.

“ఏమి? వేరుపను లున్నవా? అందుచే నా తండ్రి కేసులో పని చేయ జాలడా? తా నందుకు బూనుకొనినచో దన చావు నిశ్చయమా?......ఔను, తప్పించుకొనుట కిట్టే గదా వ్రాయువలయు? ఐన, తొలుదొల్త నాతో నట్టి బింకము లేల పలుకవలెను? సప్తసముద్రముల దాటి యేగినను, హంతకు బట్టి శిక్షించెదనని యనెనే! “ఇప్పుడు కా కింకెప్పుడు నా సహాయము వలయు?”నని, తానే బల్కెనే!......లేక, రోలోగాక అన్యులెవ్వరైన నీజాబు వ్రాసితిరా? అట్లు వ్రాయుటకు పైవారి కగత్యమేమి?......” అని మేరి యనేకవిధముల తనలో దానప్పించుకొనుచు, కలతజెందిన హృదయముతో నాందోళనలో గొట్టాడుచుండెను.

సంతకము రోలోదే నా యని యామె యనుమానింప నక్కరలేదు. వాని దస్తూరి మేరికి బాగుగ దెలియును. అయినను, సుందరి తన మేజాసొరగునుండి తన కదివరకు రోలో వ్రాసియుండిన పూర్వపుజాబుల గొన్నింటిని తీసి, సంతకములను శోధించెను. వాటిలో నాబాలిక కెట్టి భేదమును గానరాకుండెను. తుదకు, రోలోయే తన కా లేఖను వ్రాసెననుటకు సందియము లేదని నిశ్చయించుకొని, యా కమ్మ నటు బడవేసి, మేరి దీర్ఘ మగు వేడినిట్టూర్పు విడచి, కొంచె మాలోచించి, యెందునకైన మంచిదని తలచి కాబోలు, టెలిఫోను యంత్ర

ము దరి కేగి, నిరూపకుని పిలచెను. తిరుగ వానినుండి గంట వినవచ్చెను. అంత నామె వానితో నిట్లు ప్రసంగించెను:

"హలో:...ఆc... అవును...నేనే—మేరీని. ఈ యుత్తరమును నీవే వ్రాసితివా?...ఏమి?...ఆc...రోలో..." ఆ పిమ్మట మరి జబాబు లేకుండెను. మేరీ మరలమరల పిలచెను. ఎవ్వరును పలుకలేదు. పదేపదే గంటకొట్టి చూచెను. కాని మారుగంట రాలేదు.

*　　　*　　　*　　　*　　　*

రోలో తన లేబొరేటరిలో గూర్చుండి, మేయోతో సంభాషించుచుండెను. టేబిలుపై ననేక ద్రావకములతో నింపిన సీసాలును, వివిధరంగుల చూర్ణములును, కొన్ని పనిముట్లును, వింత యంత్రములును, ఒక చిన్న తోలుసంచియు, గులాబిపువ్వొకటియు, కాగితపుపొట్లములు రెండును—ఇంక నెన్నియో వస్తువులును, ఉండెను. నాటి సాయంత్రము రోలో పోలీసుఠాణాకు వర్తమానము నంప, మేయో వెంటనే పని ముగించుకొని, లేబొరేటరికి వచ్చెను. పిమ్మట వారిరువురును చాలసేపటి దనుక, లాలీగారి విచిత్రపుమరణకేసు గూర్చియే మాట్లాడుకొనిరి.

"మేయో, ఆపువ్వుజూచితివా? గులాబిపువ్వుమని టామీ యొసగ, మేరీ యనుమానించక తన వక్షస్థలమున దానిని తగిలించుకొనెను. కావుననే యామె కా శిరోవేదన వచ్చెను!" అని రోలో తన సహచరునితో ననెను.

"మిత్రమా, నీ భావము నా కేమియు తెలియకున్నది.

పువ్వు పుచ్చుకొనుటకు మేరీ యనుమానించవలెనేల? టామీ కదా యామె కొసుమము గోసి తెచ్చెను?" అని యినస్పెక్టరు మారు పలికెను.

"నిజమేకాని, యిందులో టామీకూడా గొంతవఱకు దోషిగా నున్నాడనియే నా యనుమానము. కాని నీవు వానిని ప్రశ్నించినప్పుడు, తా నేపాపము నెరుగనని ప్రమాణము చేసి చెప్పినాడు. పువ్వు చెట్టునకే పూచియున్నట్లుండెనట! స్వయముగ దానే కోసి తెచ్చినట్లును పలుకుచున్నాడు. నిజమేమై యుండవచ్చును. వాని కేమియు దెలియకపోయియుండవచ్చును కూడను. కాని యదిచూడ కాగితపు పుష్పము!" అనుచు నిఘంపకు డాపూవును తీసి, యందుండి యొక రేకును త్రుంచి, మేయోకు చూపెను.

"అయిన నా పూవులోని యోషధియే యట్టి విషవాయువుల వెలిబుచ్చెనందువా?"

అందు కభ్యంతరమేమి? ఆగాలి బీల్చుచుండుట వలననే యామె కావ్యాధి వచ్చెను. మరియు, పూవు గుండెపై గ్రుచ్చబడియుంటచే, ముక్కునకు తిన్నగ నుండుటయే కాక, చాల సమీపముందు కూడ నుండెను. విషవాయువులవ వచ్చు వ్యాధి కాకుండినచో నే నునగిన యౌషధము నిష్ప్రయోజనము కావలసినది. కాని విరుగుడు మందు పనిచేసినది."

"టామీ చెప్పినదే వాస్తవమైనచో, పువ్వు చెట్టుననే కదా యుండవలయు? ఇట్టి సుమము చెట్టున బుట్టు టెట్లు?" అని మేయో యడిగెను.

"శత్రువు లెవరో చెట్టున కాపూవునుతగిలించి యుండవ

చ్చును. అది తెలియక తోటమాలి పూవు లన్నిటితో బాటు దానిని గూడ గోసియుండవచ్చును. నే నందువిషయమై చింతించుటలేదు. కాని శత్రువు తోటలో నెట్లు ప్రవేశించెనో యని యాలోచించుచున్నాను. అడుగుల జాడ లగుపడునేమో యని వెదకి చూచితిని. పచ్చగడ్డి కురుచగ నంతటను మొలచియుంటచే, నట్టిజాడలు విశదముగ గానరాలేదు. 'మాగ్నిఫైయింగ్ గ్లాస్'తో జూడగలిగిన, జాడలు అన్యుల పాదముల జాడలవలె లేవు. కొలతలో నవి మన టామీ జోడు జాడల వలెనే యున్నవి. వాని బూట్సు శోధించి చూడ, కొలతలు సరిపడినవి."

"[illegible]ైన టామీయే యిట్టిపని జేసియుండునా? నే నది [illegible]దలేను. టామీ చేయజాలడనియే నే ననుకొందును. [illegible] శత్రు వెవడో టామీకి తెలిసియుండవచ్చును. టా[illegible] వశపఱచుకొని వాడు పూదోటకు వచ్చియుండును. అ[illegible]కు నిదర్శనము లున్నవి" అనుచు కోలో జేబిలో [illegible]నున్న పొట్లములలో నొక దాని నందుకొని విప్పెను. "మేసనో, యీగుండ జూచితివా? డాక్టరుగా వచ్చి మందు నొసగిన వాడు నిజముగా అనుభవి వైద్యుడుకాడు. వా డెవడో శత్రువే యై యుండవలెను. ఏలనన, యీ గుండపరీక్షించి చూచితిని. ఇది రోగము కుదుర్చుటకు మందుకాదు. ఘనమైన విషము. లోనికి బుచ్చుకొనినచో మరణము కలుగును. ఆర్సెనిక్ ఆక్సైడ్."

[illegible]కుని పలుకుల యిన్స్పెక్టరున కత్యంతాశ్చర్యము గాంచెను. ఇంతే [illegible] యని మేసనో

మిక్కిలి యాతురముతో వినుచుండెను. మందుపొట్లపు వింత దెల్పి, రోలో యూరకొని తన మిత్రునివైపు చూచెను.

"రోలో—పుష్పము, పొట్లములును, ఒక్కని మహిమ యనియే నీ యుద్దేశమా?" అని మేరీ ప్రశ్నించెను.

"నా కటులనే తోచుచున్నది. కాని రాస్ గూర్చి నీ వేమైన నాలోచించితివా?" అని రోలో కనుబొమలు పైకెత్తి మెల్లగా బలికెను.

"తక్కిన వారిని ప్రశ్నించి నటులే వానిని గూడ ప్రశ్నల నడిగితిని. వాని ప్రత్యుత్తరమంతయు సమముగనే యున్నది. కాని యొక్క యంశమున మాత్రము నాకేమియు బోధపడలేదు. నీకై వర్తమాన మంపవలెనని మేరీ వానికి జెప్పినపుడు గదిలో నింకెవ్వరును లేకుండిరి. నిన్నే రప్పింపనున్నదని వెంటనే శత్రువు కెట్లు తెలిసెను? పోనీ, సెక్రెటరీయే ఋట్రిలో జేరి యున్నాడేమో యని యనుకొనుటకు గూడ వీలులేదు. ఏలనిన, నిజముగా రాస్ దోషితరుడునే యున్నచో, మేరీ యా [illegible] ప్రకారము వెంటనే నీకేల కబురంపును? నీకు తంతి [illegible] పట్టుట నా రెండవ టెలిగ్రాము వచ్చినది. అదియు [illegible] రాస్ పేరనే యది వచ్చెను. బహుశః సెక్రెటరీ నీకు వర్తమాన మంపుట యెటులో దెలిసికొని, శత్రువు రాస్ నే నివారింప నాతంతి నంపెనేమో?—"

"సరియే, వానిగూర్చి వెనుకనుండి యాలోచింపవచ్చును. రాస్ దోషియని నే నెంచలేను" అని రోలో పలికెను.

"రాస్ చాల యోగ్యుడనియు, దయాపరుడనియు, కష్టములలో నాగినవాడనియు కూడ నా యుద్దేశము" అని

మేయో యనుచు, జేబునుండి యొక చుట్ట దీసి, ముట్టించి, యగ్గిపుల్ల నార్పక యే పరధ్యానముతో దాని నట బడవేసెను. టేబిలుమీద నున్న మందుపొట్లముపై నావ్రేల్ల పడ, విప్పియుం డుటచే నాపొట్లము విప్పంటుకొనెను. అదిచూచి, రోలో యార్ప జేయి చాచెనే కాని, మరల నేలకో యట్లుచేయక, మం డుచున్న యా కాగితముపైపు దృష్టి నిగిడ్చి చూడసాగెను. అది తగులబడుట పూర్తియైన పిదప, రోలో, మేయోవైపు దిరిగి "చూచితివా?" అని యడిగెను.

"ఏమిటి? గుండ తగులబడదే?" అనుచు మేయో చుట్ట దీసి, చేతబట్టుకొని, కనుబొమలు పైకెత్తి, నిరూపకునివైపు జూచెను.

రోలో చిరునవ్వు నవ్వి, "అదికాదు నే ననినది—చూడుము" అనుచు, యటనున్న రెండవ పొట్లము దీసి, యందులోని గుండ నింకొక పొట్లము గట్టి, యా కాగితమును బాగుగ నలిపి, తుడిచి, దానినొక చిన్న దీపము దరి వెచ్చజేసెను. కొంతసేపటి కా కాగితముపై నీలిపచ్చని రంగులో స్ఫుటముగ నీ క్రింది యక్షరము లగుపడెను.

"రోలో, యీ కేసు వదలుము—లేకున్న, చచ్చెదవు."

ఇనస్పెక్టరు నిర్ఘాంతపడి చూచుచుండెను. దీపము కోడి నుండి కాగితము దీసివేసి, రోలో తన నోటిగాలిని దానిపై బ్రసరింపజేయ, కాగితముపై నున్న యక్షరము లన్నియు నదృశ్యాక్షరము లయ్యెను.

"కోబాల్ట్ సాల్ట్ కదూ?" అని మేయో యనెను.

"అవును. ముఖ్యాంశము కోబాల్ట్ క్లోరైడ్" అనుచు

మంచిది—సీటిలోగలిపి సిరావలె నుపయోగించుచుందురు. మన ద్రోహి యెవఁడో సామాన్యునివలె నగుపడఁడు" అని రోలో బకులు పల్కెను.

పిమ్మట మిత్రు లిరువురును క్షణముదనుక నేమియు మాటాడక యూరకుండిరి. అంత నిరూపకుఁడు మరల నిట్లు చెప్పసాగెను: "ఈ పనులన్నియు గూడ నెవఁడో యొకఁడే చేయుచున్నాడు. లాలీని చంపినవాడు కూడ వాఁడే యని తోచుచున్నది. కాని యావ్యక్తి నీకూ్రరు డెట్టి మాయోపాయమున మడియించెనో తెలియకున్నది. లాలీ హత్య జేయబడెననియే నా నమ్మకము. ఆత్మహత్య యని నే ననుకొనను. మృతకళేబరమును పరిశీలించి చూడ, నాకు లాలీ తన 'రివాల్వరు'తో దానేకొట్టుకొని మరణించిన ట్లగుపడదు. శరీరమున గాయము లెవ్వియు గానరావు. తన్నుదా గొట్టుకొనినను, ఇంకొకరిచే గొట్టబడినను, శరీరమున గుండుదెబ్బ కనబడక పోదు. పిస్తోలుతో నింకెవరినైన లాలీ గొట్టియుండవలెను. గదిలో నొక తోటా ఖజానా పెట్టెకు సమీపమున బడియున్నది. లాలీ కొట్టిన దెబ్బ తప్పియుండవలెను. లేకున్న నట్టి తోటా నేలపై బడియుండ నేల? ఒక శరీరమునకు తగిలి, దూసికొని వచ్చినట్లగుపడదు... కాని, గది నల్దిక్కులను పరీక్షించి చూడ, లోని కెవ్వరును వచ్చియుండుట యసాధ్యముగా దోచుచున్నది. లోన గడియ యుండెను. అన్యులు లోనికి జన నలవిలేదు. ఉదయమునరికి కూడ గదితలుపు బిగించియే యుండెనట!"

"విషము తిని లాలీ మరణించెనేమో? మృతకళేబరమున పోస్టు-మార్టము నైజరప, శాస్త్రజ్ఞు లనిరి. విషమ్రి మాగ

మునసనే చచ్చెను కాని, విషము భుజించ లేదనిరి. అది వీలగునా?" అని మేయో యడిగెను.

"కా కేమి? విషప్రయోగము, అనేక విధముల జేయవచ్చును—నోటిలోనుండి మ్రింగవచ్చును.—ముక్కుతో బీల్చవచ్చును—శరీరము పొడిచి రక్తములోనికి యెక్కించవచ్చును. కాని లాలీ మరణము విషప్రయోగము వలననే జరిగినను, ఆత్మహత్య యని చెప్పుట కవకాశము లేదు. లేకున్న నా మాయపూవున కర్థము లేదు; మాయవైద్యుని రాకకు నిమిత్తము లేదు. ఈమందు పొట్లపు కాగితములపై నిట్లు వ్రాసియుండుటయు బోధపడదు...అదికాక, గదిలో నింక మరికొన్ని నిదర్శనములగుపడుచున్నవి. ఇనుప పెట్టె కొంత భాగము కరగియున్నది. అది పిస్తోలువలనగాని, విషమువలన గాని జరిగియుండదు. ఒకవేళ—" అని యింక నేమో యనబోవుచున్న సమయమున, టేబిలుపై నొక ప్రక్క కమర్పబడియున్న టెలిఫూనుయంత్రము టంగుటంగున మ్రోగ నారంభించెను. వెంటనే రోలో లేచి, యంత్రము దరి కేగి, మారుగంట నిచ్చి, చెవియొగ్గి వినెను. తన్ను బిలచినది మేరీ యని తెలియగనే, రోలో యా బాలిక యేమి చెప్పునో యని యాతురతతో వినుచుండెను.

మేయో కుర్చీనుండి లేచి, యేమియు జేయ పని లేకుంటచే, టేబిలుపైనున్న వస్తువు లన్నిటిని చూచుచుండెను. అటనున్న పువ్వును, గుండలును, విషవస్తువు లని పోల్చికొనుటకు నిరూపకు డెట్టి పరీక్షల జేసియుండునో యని యాలోచించుచు, మేయో టేబిలుపై నున్న యొక విచిత్ర యంత్రమును శోధించుచుండెను. ఇంత, ప్రమాదవశమున మేయో చేయి

తగిలి, యొక పరీక్షనాళిక టేబిలుపై దిరుగబడెను. ఆ గొట్టము వెచ్చజేయబడిన 'ఆక్వారీజియా' తో నింపబడి, భద్రముగ నొకచో నుంచబడెను. తిరుగద్రోయబడి, గాజుబుడ్డి బ్రద్దలగుటచే, నందుండు ద్రావకము టేబిలుపై బడి, యచ్చటనే యున్న టెలిఫోను తీగెలపై దృళ్ల, నవి కరిగి వెంటనే తెగిపోయెను.

"హలో...ఆ...అవును, నేనే—మేరీని......నీవే యా యు—..." అను మాటలు రోలోకు వినవచ్చిన పిమ్మట తీగెలు తెగుటచే, మరి యామె యేమి పల్కినదియు వినరాకుండెను. రోలో వెనుదిరిగి చూచునంతో, మేయో చేసిన ప్రమాదము కన్నులకు ప్రత్యక్షము కాగా, వెంటనే యాతడు 'రిసీవరు' నటు బెట్టి, చిరునవ్వుతో మేయో నుద్దేశించి, "చేతులపై బోసికొంటివా యేమి?" అనుచు, వాని హస్తములు బరీక్షించెను. ఇన్స్పెక్టరు కేమియు హాని కలుగకుంటచే సంతసించి, "పాప మా యబల యేమి చెప్పనెంచెనో కదా? ఏదియు విపత్తు వాటిల్లి యుండదుకదా?" అని మెల్లగ రోలో తనలో ననుకొనుచు, మేయో నుద్దేశించి, "నే నిప్పు డామెను చూడబోవలెను. రేపు మరల గలసికొందము" అని పలికెను.

ఠాణాకు బోవ మేయోకు గూడ వేళ యైనది. అందుచే నిరువురును లేచి, బయలుదేర నాయత్తపడిరి. నిరూపకు డంత తొందరగా టేబిలుపై బడ్డ ద్రావకము నొక గుడ్డతో దుడిచి, టెలిఫోను తీగెల నతుకకయే, వడివడి యొక నల్లని సర్జికోటు దొడుగుకొని, "రమ్ము" అనుచు మేయోకు సాజ్ఞ చేసెను. పుస్తకము, పాట్లములను పదిలముగ నొక సంచిలో నుంచి,

చేత బట్టుకొని, తలుపులను మూసి, తాళము బిగించి, రోలో వాకిట నున్న నౌఖరు నుద్దేశించి "పెర్సీ, ఇటురమ్ము" అని కొంచెము బిగ్గరగ ననెను. తోడనే పెర్సీ, యజమానుని వద్దకు వచ్చి నిలచెను.

"ఓయీ, ఈ తాళముచెవి దీసికొని యుంచుము. ఇప్పటికే రాత్రి యైనది. ఒక గంట దనుక నాకొఱకిచ్చటనే వేచి యుండుము. ఈలోపున నేను రాకున్నచో, నీవు తాళము బట్టుకొని నీయింటికి బొమ్ము. ఉదయమున వేగము రావలెను" అని రోలో సేవకునితో జెప్పెను.

పిమ్మట రోలో, మోటారు సైకిలుపై నెక్కి, దీపము వెలిగించి, ఇన్‌స్పెక్టరును తనప్రక్క యాసనముపై గూర్చుండుమని, యతి త్వరగా వాహనమును పోనిచ్చుచు 'లాలీమందిర' ముఖుడై యరిగెను.

*　　*　　*　　*　　*

గంట మ్రోగించి, యెన్నిసార్లు పిలచినను, రోలో తన ప్రశ్నకు బదులు పలుక కుంటచే, 'రిసీవరు'ను వదలి, మేకి తన సోఫాకుర్చీ జేరి, "నిజముగ నీ లేఖను తానే లిఖించకున్నచో, రోలో నాతో ధైర్యముగ 'లే' దని యేల చెప్పకుండును? తా వ్రాసిన జాబుకు దానే సిగ్గుపడి, నాప్రశ్నకు జబాబు కూడ నీయలేకున్నాడు" అని మనమున ననుకొనుచు, నిరూపకుని చేతకు మిగుల వగచి, కలలో గూడ నాత డిట్లు చేయునని యూహించని యీ ముగ్ధ కిప్పుడు వానిపై బట్టరాని కోపము రా, నేమియు దోచక గూర్చుండియుండెను.

స్త్రీ యగుటచే నబలత్వమున వచ్చు దుఃఖము నాపుకొనజాలక, మేరీ తన ముఖచంద్రుని కరకమలముల నిడుకొని, పొంగి పొరలి వచ్చుచున్న శోకప్రవాహమున నీదులాడుచు, నయనముల బాష్పవర్షము గురియుచున్నట్లేడువ దొడగెను. తన కాబాలికయందుండు పూర్వపు యనురాగము నింతలో మరువగలిగిన రోలో నిప్పు డామె యే మనవలయును? తాను విద్యార్థిగ నున్న దినములలో లాలీ తన కొనర్చిన మేలున కిది యాతడు చూపవలసిన కృతజ్ఞత? మేరీ వెక్కి వెక్కి, హృదయము వ్రక్క లగునా యనునట్లు కొంతతడ వేడ్చియేడ్చి, తత్కారణమున వచ్చు బడలికను చమ్మటలు గ్రమ్మ, సొమ్మసిలి కన్నులు మూయ, నామెకు వెంటనే చైతన్యము దప్పి, నిద్ర వచ్చెను.

కొంతసేపైన పిదప, పరిచారిక యొకతె వచ్చి తలుపు దోసి, యజమానురాలు నిద్రించుచుంటం గని, మరల తలుపును మూయుచుండెను. ఇంతలో నొక పురుషుడు వచ్చి మేడ మెట్లపై నుండియే దాసిని చూచి, "జూలియా, మేరీ యెక్కడ?" అని ప్రశ్నించెను.

"గదిలో శయనించియున్నది. భోజనమునకు లెమ్మనుటకిప్పుడే యామె వద్ద కేగితిని. కాని, నిద్రించుచుంటచే లేపలేదు" అని జూలియా పల్కెను.

"నన్నేలకో టెలిఫూనులో పిలచియుండెను. అగత్యమగు పని యుండెనేమో? నే వచ్చితి నని, యామెకు దెల్పుదువా?" అని రోలో యనెను.

అంత నా స్త్రీ గది జొచ్చి, నిద్రించుచున్న సుందరిని

మెల్లగ మేల్కొలిపి రోలో పంపిన వర్తమానము దెలియజేసెను. వచ్చియురాని మెలకువను, తన దాసి యేమనుచున్నదియు వినకపూర్వమే, "రమ్మనుము" అని మేరీ నుడివెను.

తోడనే రోలోను తోడ్కొని జూలియా గదిలోనికి వచ్చి, సోఫాకు సమీపమున నొక కుర్చీ వేసి, గదినుండి వెలుపలకు వచ్చెను. మేరీ లేచి కూర్చొని, నిరూపకునివైపు మొగమెత్తి చూచెను.

"మేరీ, యేడ్చుచుంటివా? ధైర్యము వహించవలెనుకాని తక్కిన యాడువారి వలె నీవును జేల వగుట తగునా? తండ్రి మరణము కన్న దుఃఖకరమగు కష్టము వేఱ లేదని నే నెరుగుదును. కాని—" అని యేమో యోదార్పు మాట లాడుచు, రోలో కుర్చీపై గూర్చునెను.

మేరీ యేమియు బదులు పలుకలేదు. ఇరువురును కొంతదనుక నట్లే యేమియు మాటాడక యూరకుండిరి. ఒకరి మొగ మింకొకరు చూచుచుండుట దప్ప, వే రేమియు జేయకుండిరి. కడకు మేరి, నిరూపకునుండి ముఖము ద్రిప్పి, "నా తండ్రి కేసులో పని చేయలేనని యనినవాడవు మరల నిచటికి రాత్రి వేళ రా బనియేమి?" అని మెల్లగ ననెను. అప్పు డామె స్వరమున దీనశోకకోపతాపములు పెనగుకొనుచుండెను. సుందరి పలుకుల కేమియు నర్థము జేసికొనలేక, రోలో నిర్ఘాంతపడి ? చుచుండెను.

రోలో బదులు పలుకకుండనే, మేరీ యొత్తిగిలి, తన మేజాపై నున్న యుత్తరమును తీసి, రోలోపై బడవేసెను. దవ్వాని తనపై నంత నిర్లక్ష్యభావముతో విసరిన యా కమ్మ నం

దుకొని, రోలో యుత్తరమును తనలో జదువుకొనెను. లేఖ పఠించుచున్నంత సేపును కూడ, మేరీ వానిపై దృష్టి నిగిడ్చి నిదానించుచుండెను. జాబు చదివిన పిమ్మట, నిరూపకుడు తనలో మెల్లగ నవ్వుకొని, మేరీవైపు జూచి, "ఈ యుత్తర మెప్పుడు వచ్చినది?" అని ప్రశ్నించెను.

"నీకే తెలియవలెను" అని కొంచెము తీక్ష్ణముగ మేరీ బదులుచెప్పెను.

"మేరీ, నీ విట్టి బేల వని నే ననుకొనలేదు. నీ కెందుకీ యనుమానము? నే నీ లేఖను వ్రాయలేదు. నేనే వ్రాసితినని నమ్మి, నాపై గినుక వహించితివా? లేనిపోని మోసములకు బాల్పడకుము. ఈజాబు నమ్మి, కలవర పడితివా? ఒకనాడును నే నిట్టి లేఖను లిఖియింతు ననియే యెంచెదవా? కష్టసమయమున నీకు నే దోడ్పడనా? నీ యాజ్ఞ ననుసరించి నడచుట నాకు విధాయకము కాదా? మీ సహాయము నందకున్నచో నే నెన్నటికైన ప్రయోజకుడ యుందునా? నీ జనకుడు నాకొనర్చిన మేలునకు నే నేమి ప్రతిఫలము నీయగలను? ఇన్నినాళ్ళనుండియు మన మైకమత్యముతో మెసలుచున్నము, నా నైజము నెరుగలేక పోతివా? న న్నొక విశ్వాసఘాతకునిగా నెంచితివా?......పోనిమ్ము, ఇకనైన నా మాటల బాటింపుము," అనుచు రోలో యా బాలిక కొక యుపన్యాసము జెప్ప నారంభించెను.

"నీ వీ జాబును వ్రాయనే లేదందువా? ఐన నెవరు వ్రాసి రనెదవు? సంతకము కూడ నీది కా దందువా?"

"ఎవరు వ్రాసిరో ముందుముందు కనుగొనగలను. చేవ్రాలు

నా సంతకము వలనే యగుపడును, కాని నాది కాదు. వ్రాసిన వా డెవడో నేర్పరియే, కాని వాని నెటులైన బట్టి శిక్షించెదనని నమ్ముము. నామాట విశ్వసింపుము" అని నిరూపకుడు సమాధానము చెప్పెను.

"అటులైనచో టెలిఫోనులో నిన్నడిగినప్పు డేల నాతో స్పష్టముగ నట్లు చెప్పకుంటివి?" అని మేరీ మొగమెత్తి వానిని నిదానించుచు బ్రశ్నించెను.

రోలో యంతట సంగతి గ్రహించి, సుందరి కేంతుకు తన్నపై గోపము వచ్చెనో దెలిసికొని, లేబురేటరీలో జరిగిన దంతయు సమగ్రముగ విన్నవించెను.

"మేరీ, నీప్రశ్నకు జబాబీయకుండు నంతటి మూర్ఖుడనని యెంచితివా! జరిగిన దంతయు నిప్పుడు తెలిసినదా? మేమో యా ద్రావకమును తిరుగబోయుట యింత జేసినది" అనుచు నాతడు జరిగిన ప్రమాదమున కెంతయు వగచుచు, బల్కెను. పిమ్మట నాతడు, తా గనిపెట్టినవింత లన్నియు నామెతో జెప్పుచు, పుప్పొను, పొట్లములను, విప్పి చూపించుచుండెను.

ఇంతలో గదిలో నున్న టెలిఫోను యంత్రము టంగు టంగున మ్రోగుచు వినవచ్చెను. మేరీ లేచి, యంత్రమును సమీపించి, మారుగంట నిచ్చి, మాట్లాడ దొడగెను.

"నేను—మేరీనే...ఆ...ఎవరు?"

"మేరీ, నేను—రోలోని" అని యామెకు వినవచ్చెను. మేరీ యాశ్చర్యపడి, గదిలో నున్న నిరూపకునివైపు దృష్టి నిగిడ్చి చూచుచు, భయాశ్చర్యములతో గడగడ వణకుచుండిన శరీరమును స్వాధీనపరచుకొన నెత్నించుచుండెను.

* * * * *

రోలో మేయో లిరువురును కలిసి మోటారు సైకిలుపై నెక్కి యేగిన పిదప, ద్వారపాలకు డగు పెర్కీ, కునికిపాట్లతో లేబొరేటరీవద్ద గూర్చుని, యజమాను డెప్పుడువచ్చునా యని వేచియుండెను. వయసున నేబది యరువది యేండ్లకు మించిన వాడు, యజమాను ననుసరించి, విశ్వాసముతో సేవ జేయుచుండిన యొక వృద్ధుడు సదా మేహవాత నొప్పులచే బాధపడుచుండుటచే, బ్రతి దినమును వాడు రాత్రిపూట నొక పావు తులమునకు దక్కువకాని నల్లమందును తినుచుండును. ఆ కారణమున వానికి గునికిపాట్లధికము.

అట్లా వృద్ధుడు కునుకుచు గూర్చొనియుండ, నొక నల్లని కోటును ధరించి, మోటారు సైకిలుపై నెక్కి యొక పురుషుడు వచ్చి, పెర్కీని సమీపించి "తాళముచెవి నిమ్ము" అనుచు జేయి జాచెను. పెర్కీ కన్ను లెత్తి యా వచ్చిన వానిని చూచి, రోలో యని సంతసించి, యజమాను డంత త్వరలో మరలి వచ్చినందుల కాశ్చర్యపడి, తాళముచెవి నొసగెను. అందుకొని యాపురుషుడు తలుపుల దెఱచి, లోని కేగి, హాలులో నున్న సామగ్రిని శోధించి, టేబిలువద్ద కేగి, దాని సొరగుల బైకిలాగెను. అందులో వాని కొక మైదు బారుల 'రివాల్వరు' తుపాకి కానవచ్చెను. అందుపై 'రోలో' అను పేరు స్ఫుటముగ జెక్కబడి యుండెను. దాని సందుకొని యా పురుషుడు బాగుగ పరిశీలించి, యందైదు తోటాలు దట్టింపబడి యుండుట జూచి, పదిలముగ వాటి నన్నిటిని వెలుపలి కూడదీసి, తన జేబులో నుంచుకొనెను. పిమ్మట వాడా రివాల్వరును యథా

స్థానమున నుంచివేసి, సొరగు మూసెను. కాని యంతలో వాని కేదో యాలోచన దట్టుటచే గాబోలు, కొంచెము సేపేమో యాలోచించి, మరల టేబిలుసొరుగు దీసి, చే దుపాకి నందుకొని, నిదానించి దానిని చూచి, తల పంకించి. తనలో మెల్లగ నవ్వుకొనెను. ఆయుధమును మరల తోటాలతో దట్టించి, యప్పటికేతిని మరల సొరుగులో బెట్టెను.

పిమ్మట వాడు టేబిలు వద్దనే నిల్చుని, యన్నివైపుల జూచుచుండెను. అంత వాని దృష్టి టెలిఫోను యంత్రముపై బారెను. "ఏమిది? తీగెలు తెగియున్నవే?" అని తనలో మెల్లగ ననుకొని, జేబునుండి వాచీ దీసి చూచుకొని, మరల కొంత శ్రమతో క్రొత్త తీగెల నమర్చి, రిసీవరు నందుకొని, చెవియొద్ద నుంచుకొని యాలోచింపదొడగెను.

"వారిరువురును పోలీసు ఠాణావైపు కదా పోవుచుండిరి? రోలో తిరిగి వచ్చుట కింక కొంత వ్యవధి యున్నది. ఈ లోపున నాపని ముగియుట కవకాశ మున్నది" అని యేమో గొణిగికొనుచు, తనకు దెలిసిన యొక నంబరు బిలచి గంట వాయించెను. మూరుగంట వినవచ్చినపిదప, వాడు మాట్లాడ దొడగెను. మేకీయే వచ్చి తనతో మాట్లాడుచున్నదని తెలిసికొని, వాడంత తన సహజస్వరమును మార్చి, రోలో గొంతుకతో నంభాషింప దొడగెను.

"......ఆఁ...ఎవరు?" అని వినవచ్చిన ప్రశ్నకు వాడంత, "మేకీ, నేను—రోలోని" అని బదులు పల్కి, మాట్లాడసాగెను.

మేరీ, గదిలో నున్న నిరూపకునివైపు దీర్ఘముగ జూచు చుండ, నాతడు కారణము నెరుగక, "మేరీ, ఏమది? ఆ మాట్లాడుచున్న దెవరు? ఏల భయపడిన ట్లగుపడుచున్నావు? అటూ లేల నావైపు జూచెదవు?" అని యడిగెను.

"అయ్యా, నా కేమియు దోచకున్నది. నీవు నిజముగ రోలోవే నైన యడల, నీ టెలిఫోనులో 'నేను, రోలోని' అని యనుచున్న వీ డెవ్వడో తెలియకున్నది. వీని స్వరము కూడ నీ గొంతుకనే పోలియున్నది—" అని యింకను మేరీ యేమో చెప్పుచున్న సమయమున రోలో కుర్చీనుండి లేచి యూరుకొమ్మని మేరీకి సౌజ్ఞ జేసి, తన కోటు జేబులోనుండి యొక చిన్న కార్డు దీసి యామెకు గనపరచి, టెలిఫోను దరి కేగి, మేరీ నిటు రమ్మని చెప్పి, తానే యంత్రము నందుకొనెను ఊహాలు పరిపరి విధముల బారుచుండ, నా బాలిక నిశ్చేష్టయై కొయ్యబారి, యంత్రమును వదలి యొకింత యెడముగ నిల్చెను. రోలో తన కంఠస్వరమును మార్చి, మేరీ గొంతుకతో నిట్లు మాట్లాడెను :

"ఏమి?...ఆఁ...అవును....ఆఁ, నౌకరులా, ఎవరును లేరు, టామీ మాత్ర మింక నున్నాడు...అలాగే, యత్నించి చూచెదను...భద్రముగ నుంచెదను."

టెలిఫోను వదలి నిరూపకుడు మేరీని సమీపించి, "వా డేమనుచున్నాడో తెలియునా? 'నీ జనకుని గదిలోని కొన్ని కాగితములను భద్రపరచితివా?' అని యడుగుచున్నాడు. ఎవ రైన సేవకు లున్నచో, వానిచేతి కవి యొక కట్టగట్టి యిచ్చి, శీఘ్రమే లేబొరేటరికి కంపుమనుచున్నాడు. ఈరాత్రి యాతాగి

తమును నీవొద్ద నున్నయెడల, చాల హాని కలుగవచ్చునని యనుచున్నాడు” అని తెలుపుచు, చిరునవ్వు నవ్వె. “మేరీ, యీ క్షణమున నే నిక్కడ లేకుండినచో, యేమి యుపద్రవము వాటిల్లియుండునో గ్రహించితివా?...మంచిది, వీనిపని బట్టించెదను. మేయోతో గలసి నేను వెలుపలి కేతెంచగనే, వాడా ‘లేబూరేటరీ' ప్రవేశించెను. పెర్సీ యొక్క కునికిపాట్లు పెద్దమ్మ. అందుచే, వానిని చూచి, నేనే యనుకొని వాడు తాళముచెవి నొసగియుండును. ఆ దుర్మార్గు డెవడో నా కింకను దెలియకున్నది. కాని వాడు చాల యుక్తిపరుడని యనుకొనక తీరదు. తీగెలు తెగియుండియు, టెలిఫూను నుపయోగించక వదలలేదు. వాని తెలివితేటలు మెచ్చదగినవే కాని, యీసారి మాత్రము వాని తంత్రముతో వాడే యురి బోసికొనుచున్నాడు. ఇప్పుడు వాడెట్లు తప్పించుకొని పోవునో చూచెదను” అని పలుకుచు రోలో, మేరీతో నాలోచించి యామె జూపిన యొక గదిలోనికి జనెను.

కొన్ని నిముసములలో నాతడు తన దుస్తుల మార్చుకొని వచ్చి మేరీయెదుట నిల్చెను. తోటమాలి యగు టామీ వలె గూఢ వేషధారుడై వచ్చిన యాతని జూచి మేరీ నిర్ఘాంతపడెను.

“నీకు టామీ వేషము బాగుగ నమరినది. పోల్చుకొనుట కసాధ్యముగ నున్నది!” అని యామె నిరూపకుని వైపు తేరిపార జూచుచు బల్కెను.

“క్షణము క్రిందట నేను రోలో కానని నీ వనుమానించితివి కదా!......నీ పోలిక యెట్టిదైనను, నా వేషము బా

గున్నదని మెచ్చుకొనినందుకు, నా కెంతయు సంతోషముగ నున్నది” అని రోలో మందహాసముతో ననెను.

మేరీ మారుపలుకక, కన్ను లెత్తి రోలోను చూచుచు, చిరునవ్వు నవ్వి యూరకుండెను.

“నే బోయివచ్చెద—సెల విమ్ము. టెలిఫోనులో నిన్నెవరు పిలచినను మోసపోకుము. జాగ్రత్త! ఆ దుర్మార్గుడు చాల కానివాడు. ఎట్టి పాపమున కైన వెను దీయన ట్లున్నాడు! వీడే నీ తండ్రిని చంపిన హంతకు డని నా కేలకో పొడకట్టు చున్నది” అని యామెతో ననుచు, రోలో బిరబిర మేడ దిగి, మేరీ మోటారు దెప్పించి, యందుపై నెక్కి, తా నెక్కివచ్చిన సైకిలును వదలి, శీఘ్రమే యానందమందిరము వీడి పోయెను.

* * * * *

రోలో వేస మూని, యా యువకుని స్వరముతో టెలిఫోనులో మేరీతో సంభాషించు చున్నాడని, యనుకొనుచు, ‘బ్లాకీ’ వినవచ్చిన ప్రత్యుత్తరమున కమితానంద మందుచు, నిక నొక యిరువది నిముసములలో టామీ వచ్చి తా గోరిన కాగితముల నొసగునని యువ్విళ్లూరుచు, తనతో మాట్లాడినది నిరూపకుడని లేశమైన ననుమానించక, టెలిఫోన్‌ను వదలి, తోటమాలి యెప్పుడు వచ్చునా యని వేచియుండెను.

కొంతసేపటి కొక పెద్ద మోటారుబండి వచ్చి, లేబొరేటరీ వద్ద నిలచెను. అందుండి టామీ వేసమున నున్న రోలో దిగి, వాకిట నున్న పెక్కీని పలుకరించెను.

“పెక్కీ, నిమ్మళముగానున్నావా?...(గీతునికిపాట్లు నీతో

కాని పోవు!)...నీ యజమాను డెక్కడ? మేరీ అమ్మ వానికి తొందరగా నొక కబురు చెప్ప నన్ను బంపినది."

"ఆఁ, ఏమనుచున్నావు? నీ వెవ్వరు? ఏదీ, ఇటు రమ్ము" అనుచు నా వృద్ధుడు వానిని దీపపు వెలుగున చూచి, తన యజమానుడే యట్లు తోటమాలీ వేషమున నున్నాడని పోల్చలేక, "ఓహో, టామీ, నీవా? వెళ్లుము—వెళ్ళుము; లోనికి వెళ్ళుము; నా యజమానుడు లోపలనే యున్నాడు." అని లోని కేగుటకు వాని కనుజ్ఞ నిచ్చి, మరల తన యథాపీఠమున గూర్చుని, కునుక నారంభించెను.

రోలో ఏమారు మాటాడక, యా వృదుని యమాయికత్వమున కెంతయు మనమున చింతించి, తనలో దా మెల్లగ నవ్వుకొని, బహు జాగరూకతతో, లోబ్రవేశించెను. హాలులో నెట్టి మానవుని సవ్వడియు లే కుండెను. రోలో తన విశాల నేత్రములతో న ల్దిక్కులను శోధించి చూచెను. ఎవ్వరును కానరాకుండిరి. తనలో కొంచె మాలోచించుకొని, యా నిరూపకుడంత తన టేబిలువద్ద కేగి, సొరుగులోనుండి తన వైదు బారుల పిస్తోలును బయటకు దీసెను. ఆయుధమును పరిశోధించి, యందు తోటా లన్నియు నిమిడి యుంట గని సంతసించి, శత్రువు కంట నది పడలేదని లోలోన నుప్పొంగుచు, జేబులో నద్దానిని పదిలముగ జేర్చి, టేబిలువద్ద నిలచి, యందు పై నున్న గంటను గణగణ వాయించెను. గంట మోగిన యుత్తరక్షణముననే, లోనుండి రోలోవలె ముస్తాబయిన బ్లాకే హాలులోనికి వచ్చి, టామీవలె నగుపడుచున్న నిరూపకుని సమీపించుచుండెను. తోటమాలీవలె నున్న పురుషుని చూచి బ్లాకే బిత్తర గందపర

వచ్చెనా, నప్పుడు గుశల ప్రశ్నల నడిగి, 'కాగితము లన్నియు దెచ్చితివా?' అని ప్రశ్నించెను.

రోలో యెంతకును మారు పలుకక, బ్లాకే వైపు నిదానించి, చూచుచుండెను. అంత బ్లాకే తన మనమున కొంచె మనుమానించి నిశ్శబ్దముగ సమీపించి, వాని ముఖమువైపు ప్రతీక్ష్ణముగ నొక క్షణము చూచి, వెంటనే జేబులోనుండి యొక రుమాలు దీసి తన ముక్కు క్రిందుగా మొగముపై గప్పుకొని, వెనుకకు ముడివేసెను. రోలో యది చూచి తనలో నవ్వుకొని, తన వద్దనున్న చేదుపాకిని పైకి దీసి, యెక్కుబెట్టి బ్లాకే నుదుట నుంచెను.

“నీకు ప్రాణములపై నాశయున్నచో, చేతుల దించుము” అనుచు రోలో వానిపై గర్జించుచు బల్కెను. అత్తరుణమున రోలో ముఖచిహ్నము లిట్టివై యుండునని వ్రాయుట యసాధ్యము. కన్నుల నిప్పులు రాలుచుండెను. పెదవు లదరుచుండెను. నుదుట చిరు చమ్మట బట్టుచుండెను. ముఖమున నానందము—అసూయ—అనుమానము—వేగిరపాటు—అన్నియు గలసి తాండవ మాడుచుంటచే, వాని ముఖబింబము క్షణక్షణమున నొక నూతన నాకృతి దాల్చుచుండెను.

తుద కింతటి యుక్తిపరుడగు బాకీయును శత్రువు చేతిలో నింత సులభముగ జిక్కబడెనా? మరియేమున్నది! చేతుల జోడించి నిరూపకుని కాళ్ళపై బడకున్న, నిక నొక నిముసములో బ్లాకే యేమి కానున్నాడు?

“నీ బుద్ధి కసాధ్యము లే”దని నుడివిన రోజా పలుకు లొక్కసారి బ్లాకేకి జ్ఞప్తికి వచ్చెను. వ్యాఘ్రము నోటి నుండి వై

నను యుక్తితో దప్పించుకొని జీవములతో వచ్చుట యంత కష్టతరమైనది కాదు కాని, యసమాన పరాక్రమ ధీ విశారదుడగు రోలో బారినుండి తప్పించుకొనుట దుర్ఘటము!

నిహాపకుడు తనలో దా ముదమందుచు, తునకు శత్రువును తనచే జిక్కజేసిన పరమేశ్వరున కెన్నియో కృతజ్ఞతావందనముల జేసి, లాలీ కేసులో దా పడుచున్న శ్రమ 'బూడిదలో బోసిన పన్నీరు' వగిది వృథా కాలేదని సంతసించి, ఇక తప్పక త న్నెన్నుకొనునని యంతరంగమ్మున సంతసము నుప్పొంగి, తనకు శత్రువు స్వాధీనుడగుట కేమైన వెనుదీసెనా, తుపాకితో వాని కాల్చుటకే మనోనిశ్చయము జేసికొని, యొకచేత నాయుధమును పట్టుకొని, రెండవ హస్తమును తన జేబులో దూర జేసి, యందుండి సంకెళ్లను తీసి, నేరస్థుని చేతుల బంధింప నుద్యుక్తుడాయెను. కాని, బ్లాకీ మాత్రము తన మనోనిశ్చలత్వమును వీడక, తన యునుపుల దీయనున్న యా నిహాపకుని గాంచి, యణుమాత్రము జంకక, రోలో యనిన తాటింపుమాటల కేమియు లక్ష్యము సేయక, వాని మోము జూచుచు చిరునవ్వు నవ్వుకొనుచుండెను. ఆ నైఖరి గని పెట్టి, భరింప నలవిగాక వచ్చుచుండిన కోపము కొంతవర కణగ ద్రొక్కుకొని, మరి పట్టజాలక, "ఓకీ, కడసారి ప్రశ్న నడుగుచున్నాను. నీ ప్రాణములపై నీకు ప్రీతి యున్నయడల, నిప్పుడే హస్తముల నొసగుము. లేదేని చచ్చుటకు నిశ్చయించుకొమ్ము. తప్పించుకొన యత్నించుటకు నీ కిప్పుడు సాధ్యముకాదు. ఈ పాటికి కప్పుడే పోలీసువారు కూడ వచ్చుచుందురు. నే నిచ్చటికి రాకపూర్వమే వారికి వర్తమాన మంపితిని. తడవు జేయక

చేతుల నోసగుము. తెలిసినదా?" అనుచు బ్లాకీపై మండిపడు చు, ననెను.

మారువలుకక బ్లాకీ, రోలోవై పెగాదిగ జూచుచునే యుండెను.

"నీజన్మ మీ ఘడియతో సరి" అనుచు రోలో పిస్తోలుతో బ్లాకీ నుదుట గాల్చెను.

'ఢా'మ్మను పెద్ద శబ్దము వినవచ్చెనేకాని, బ్లాకీ చెక్కు చెదర కుండెను. ఆశ్చర్యపడి రోలో తుపాకిని మరల పేల్చెను—వరుసగ నాలుగు సార్లు పేల్చెను! బ్లాకీ శరీరముపై నొక్క గాయమైన పడలేదు. రోలో నిర్ఘాంతపడి చూచుచుండెను. "ఔరా! ఇంద్రజాలమువలె నున్నదే! పిస్తోలుతో గొట్టినను, వీనికి దెబ్బ తగులకున్నదే!" అనుచు నాతడు తనలో నాశ్చర్యపడుచుండెను. వైరి పకపక నవ్వుచుంట గన నా 'డిటెక్టివు'నకు కోపము ద్విగుణమై బాధింపదొడగెను.

బ్లాకీ విరసముగా నవ్వి, రోలోను గేలిసేయుచు, "ఆయుధ మద్దమగా దిరిగినది కదూ?" అని యని, తన జేబులో నుండి వేరొక రివాల్వరు దీసి, తల పంకించి, "కాలు కదిపితివా, చచ్చితి వనుకొనుము" అని పలికి, వాని చేతులోని సంకెళ్లను తా లాగికొని, నిరాయుధుడై యుండిన డిటెక్టివు హస్తములకు వానిని తగిలించెను. పిమ్మట వా డొక పెద్ద నలుచదరపు రుమాలును తీసి, బలవంతముగ నా గుడ్డను రోలో నోట గుక్కి, వాని నొక కుర్చీపై గూర్చుండబెట్టి, కాలు చేతుల గట్టి కుర్చీకి వానిని త్రాళ్లతో బంధించెను.

"రోలో, సన్నంత సునాయాసముగ స్వాధీనము జేసి

కొన నెంచితివా?" అను రీతిని తల పంకించి, బ్లాకీ, వెనుదిరిగి కుర్చీకి దూరముగ వచ్చుచుండెను.

ఇంతలో పోలీసువారు, లేబొరేటరీ సమీపించుచుండిరి. ఆ సవ్వడి గనిపెట్టి, బ్లాకీ వెంటనే టెలిఫోనుయంత్రము జేరి, తీగెల నన్నిటిని కత్తిరించి, రోలో వైపు చూచి చిరునవ్వు నవ్వెను. పిమ్మట వాడు హాలులోనుండి వెలుపలకు వచ్చి, తలుపులు మూసి, తాళము బిగించి, "పెర్కీ, తాళముచెవి యిదిగో—తీసికొనుము" అని వానిచేతి కిచ్చి, నీ విక బోవచ్చును —చాల రాత్రియైనది, పాపము" అని పల్కి, వాకిట మెట్లపై నిల్చెను.

*　　*　　*　　*　　*

తోటమాలివలె వేస మూనుటకు దుస్తుల నవరించుకొని, 'దొంగ నిప్పుడే పట్టి తెచ్చెద' ననుభావముతో జనిన రోలో యెప్పుడు వచ్చునా యని మేరీ వేచియుండెను. నిహూపకుడు మోటారు నెక్కి చనిన పిమ్మట, యామె భోజనమునకు గూర్చుండెనే కాని, మనమున గొట్లాడుచుండిన యాందోళన, యామగువ యాకలిని నశింపజేసెను. ఎంత మంచి పదార్థములు వడ్డించినను, ఆ సుందరి కవి రుచ్యములై యుండవయ్యెను. అట్లు మనమున నేమో యాలోచించుచు, మేరీ తినీ తినకుండునట్లు కొద్దిగ భుజించి, మేడ నెక్కి తన గదిలో గూర్చుండెను. చీమ చిటుక్కు మనినను, ఆమె త్రుళ్లిపడిలేచి, నల్దిక్కుల బరికించుచుండెను.

రోలోపై నామెకు విశ్వాసము మెండు. ఆ నిహూపకు

ఙట్టి కేసులో నైన జయమును వడయునని యామె నమ్మక ము. వాని బుద్ధి కేదియు నసాధ్యము లేదని యామె యెంచు చుండెను. దొంగను పట్టితెచ్చి, త న్నుప్పొంగ జేయునని మేరీ మనమున నూహించుకొని, త దు ద్దీపనమువలన గలుగు హర్షాబ్ధి నోలలాడుచుండెను.

మానవుని "యజ్ఞానచక్షువు" నదు దివ్యమగు దృష్టికల దు! మనమున నెన్నియో భావనలు సమకూడి, మనోవికార నిర్మితమగు భావిసౌఖ్యమునొక నిరుపమాన తేజోవంతమగు దివ్యసుందర విగ్రహముగ జేసి, మానవుని మనోఫలకమున దానిం బ్రతిఫలింపజేయుచుండెను. ఆకారణమున నల్పజ్ఞానియగు మానవుడొకప్పుడు, లోకములోనున్న సౌఖ్యములనెల్ల తనజన్మ ము నందే యారోపించుకొని, యట్టి భావనా కల్పిత సౌఖ్యాం బుధిన్మునిగి తేలుచు, భావిసౌఖ్యమున కుప్పొంగుచుండును. కాని "విధిపత్రిక పైనుజ్వలించుచున్న స్ఫురితాక్షరము" లేమిసూచిం చునో మానవదృష్టి కగోచరముగాన, మిన్నుగూలి యొకప్పుడు తన నెత్తిపై బడనున్న యంతటి ఘోరవిపత్తు వాటిల్లనున్నను, కనుగొన నేరక వా డానందమున పరవశుడగును. అట్లే మేరీకూడ నేమేమో యాలోచించు కొనుచు, హృదయరంగమున నుద్భ వించుచుండిన యానందమ్మున మైమరచి, రానున్న యాపదను దెలిసికొన జాలక, రోలో యెప్పుడు వచ్చునా యని వేచియుండెను.

కొంతసేపటికి మోటారుచప్పుడు సమీపమున వినవచ్చె ను. పోలికబట్టి, మేరీ తన వాహనమే యదియని తెలిసికొ నటూలున లేచి నిలబడెను. 'లాలీమందిరము' వాకిట నామో,

రు బండి వచ్చియుండగా, నందుండి కోలోవలె గూఢ వేషధారు డై యున్న బ్లాకీ దిగి, తొందరగా మేడమీదకువచ్చి, గది ద్వారము వద్దనిలచియున్న ముగ్ధ నుద్దేశించి, "వేగము—ఆల స్యముచేయక రమ్ము." అని పలికెను.

కారణ మరయ నుద్దేశించెనే కాని, మేరీ మరల నేలాగో యట్లు చేయక, తనలోదానే సమాధానము గుదుర్చుకొని, గది లోనుండి యొక శాలువ దెచ్చుకొని, మారేమియు బలుకక, బ్లాకీవెంట నేగెను.

———

# కోటీశు తనయ

## మూడవ ప్రకరణము

---

### "బిల్లీ" హోటేలు.

By the Lord, thou sayest true, lad. And is not my hostess of the tavern a most sweet wench?"

" As the honey of Hybla,—"

*Shakespeare.*

ఇన్స్పెక్టరు కొందరు జవానులను వెంటబెట్టుకొని, వడి వడి లేబొరేటరీ జేరునప్పటికి, వానికి వాకిటనే నిరూపకుని వలె నగుపడుచుండిన బ్లాకీ యెదు రయ్యెను. అంత మేయో వాని నుద్దేశించి,

"ఏ మైనది? పట్టువడెనా? లేక—"

అని యింక యేమో యడుగబోవుచుండ, బ్లాకీ చేతితో వాని 'నూరకొ'మ్మని సంజ్ఞ జేసి, రహస్యముగ నేమో కొన్ని సంగతుల జెవులో చెప్పెను. ఆశ్చర్యముతో విని మేయో,

"సరియే—అటులే చేయుదము. నీ యిష్టము" అనెను.

"తొందర వలదు—శత్రువు వెలుపలి కేతెంచకుండ జూచుచుండుడు. కొన్ని యేర్పాటుల జేసికొని, నే నందు నిముసములలో మిమ్ము గలిసికొందును. ఇచ్చోటు బాసి, చన వలదు."

అనుచు బ్లాకీ వాకిట నాగియున్న మేసీగారి మోటారు బండి నెక్కి, త్వరలో నా స్థలము వీడి యేగెను.

తమ మిత్రుని మోసబుచ్చి, చనిన బ్లాకెని నిజముగ నిరూపకుడే యని భావించి, వా డెప్పుడు మరలి వచ్చునా యని పోలీసువారు 'లేబొరేటరీ' వద్ద వేచియుండిరి.

"ఇంక నిచ్చట పని యున్నదా? నే నింక యింటికి బోవలదా?" అని పెర్సీ మేయో నడిగెను.

"నీకు పని లేకున్న పొమ్ము — కాని రోలో తిరిగి వచ్చువరకు నుండుట మంచిది. ఐన యాలస్య మయినది. ఇం కొక పది నిముసములే కద" అన మేయో యనెను.

సుమా రరగంటవఱకు నందరు నట్లు వేచియుండిరి. నిరూపకుడు మరలి రాలేదు. ఇప్పుడే వచ్చెద నని నుడివి యేగిన వాడింక రాకపోవుట కేమి కారణమో యని మేయో యోచింపఁదొడఁగెను. తన చెవులో వాడు భద్ర మని పలుమరు వారించి యేగెను కావున, తలుపు దీసిన నేమి యుపాయము కలుగునో యని యిన్స్పెక్టరు జంకుచుండెను. ఇక, పోలీసు జవానుల కోపమునకు మేర లేకుండెను. కాలము మించిపోవుచున్నది. చాల రాత్రి కూడ నైనది. బహుశః వారిలో కొందరికి మిక్కుటముగ నిద్ర వచ్చుచుండె నేమో! చేయు పని లేక వాకిట గాచియుండుట వారికి మనస్కరించ లేదు. దొంగను పట్టి వచ్చియు, వెలుపల నట్లూరక నిరీక్షించుచుండుట, వారికి బోనులో నున్న యెలుకను చూచుచు నేమియు జేయలేని మార్జాలములవలె, సంతాపకరమై యుండెను. వారిలో వారు గుసగుస లాడుచుండిరి. అంతె వారిలో నొకడు విసుకు

భరింపలేక, పెక్కని సమీపించి, "నీ యజమానుఁడు తాళము చెవిని నీ కొసఁగలేదా?" అని ప్రశ్నించెను.

కునుకుచు గూర్చుని యుండిన యా వృద్ధుఁడు త్రుళ్లిపడి లేచి. "ఏ మంటివి?—తాళముచెవియా? ఇదిగో చెవి" అనుచు నొక పొడవగు యినుప తాళముచెవి నా జవాను చేతి కందిచ్చెను.

అందుకొని యా భటుఁ డంత మేయో నుద్దేశించి, "అయ్యా, తాళముచెవి నుంచివేసి యాయన యేగెను. 'నియమిత కాలములో రాజాల'డని యాయన కూడ భయపడెనేమో! తా ననిన కాలములోఁగా రాలే కున్నయడ, తాళము దీయవలెనని యాతని యుద్దేశము కాఁబోలును" అని పల్కెను.

జవాను మాటలను విని, మేయో కొంతదనుక తనలో నాలోచించుకొని, "సరియే, తాళము దీయుము" అని యాజ్ఞాపించెను.

అట్టి జవాబు వచ్చునా లేదా యని నిరీక్షించుచుండిన యా పోలీసువారి కందఱకును, 'సరియే' అను మాట బ్రహ్మానందకరమై వినవచ్చెను. చెవిని పట్టుకొని యున్న భటుఁ డంత వడివడి తలుపువద్ద కేగి, తాళము దీయ నుంకించెను. త్రోలుత, నా తాళముచెవి రంధ్రమున నిమడకుండెను. అది చూచి జవాను, తన యాతురతయే యట్టి యాలస్యముల నెలకొల్పు నని బుద్ధి తెచ్చుకొని, "తొందర పడిన నే కార్యమును సాగదు గదా!" యని మనమున ననుకొని. జాగ్రత్తగా మరల తాళము దెరువ యత్నించెను. కాని యా చెవి, రంధ్రమున దూరకుండెను. వా డెంత నేర్పుతో ప్రయత్నించినను కార్యము లేక

పోయెను. విసుగుతో వా డంత నా చెవిని నేలపై బడవేసి, కోపముతో పెర్సీపై దిరుగబడెను.

"ఈచెవి కాదు, దీని చెవి నిమ్ము."

త న్నటు గదించి యడుగుచున్న పోలీసువానిని తెల్ల బోయి చూచుచు, పెర్సీ కొంతతడ వూరకుండెను.

"ఏమి? ఆ చెవి సరిపడదా?"

"ఇది వే రొక తాళముది. ఒక తాళముచెవి, యింకొక తాళమున కెట్లు సరిపడును?" అనుచు పోలీసువాడు కన్ను లెఱ్ఱజేసి, కోపము బట్టలేక, పండ్లు పట పట గొఱుకుచుండెను.

క్రింద బడియున్న తాళముచెవి నందుకొని లేచి, పెర్సీ మిక్కిలి చికాకుతో జవానువైపు పెగాదిగ జూచి, తల యూచి, "కుదిరినది—పాగా జుట్టనేరక బుర్ర వంకర యనిన వానివలె నున్నావు. ఈచెవి దానిదే! నావద్ద మరి వేరు తాళముచెవు లెక్కడివి?" అనుచు స్వయముగ దానే యా చెవితో తాళము దీయ సిద్ధపడెను. కాని, వాని ప్రయత్నము సహితము నిష్ఫల మయ్యెను. బిక్కజచ్చి, నోట మాట రాక, పెర్సీ తెల్లబోయి చూడసాగెను. అవమానము, భయము, అమాయకత్వము, ఆశ్చర్యము, అన్నియు పెనగుకొని, వాని మోమున తాండవ మాడుచుండెను.

అంతయు గనిపెట్టుచుండిన యిన్స్పెక్టరు సంగతి గ్రహించి, "పెర్సీ, ఇటు రమ్ము—ఏదీ, తాళముచెవి చూపుము" అని వాని చేతిలోని చెవి నందుకొని చూచి, కొంత దనుక నూరకుని, తల పంకించి, "సరియే—ఇంక నెట్టి తడవు చేసి

నను ప్రమాదము రావచ్చును. అన్నా, ఎంత మోసము!" అనుచు వడి వడి తలుపువద్దకు వచ్చెను.

కోటు జేబులోనుండి తన రివాల్వరు దీసి, మేయో, తాళపు రంధ్రములోన దానిని పేల్చి, బద్దలు చేసెను. తలుపు దోసుకొని యందరును లోన బ్రవేశించిరి. కొందరు వెంటనే హాలులోని కేగి చూచిరి. మేయో తనతో వచ్చుచుండిన భటులను వెనుకకు నుండు డని యాజ్ఞ చేసెను. తోడనే సగము మంది ద్వారముకడ సమీపమునందే యాగిరి.

ఒక కుర్చీపై కాలుసేతులం కదియ గట్టబడి, నోట గుడ్డ యుండిన, పురుషు డొకడు పోలీసువారికి గోచరించెను. వానిని చూచి, దొంగ దొరికె నని వా రందరును ముద మందుచుండిరి. ఇన్స్పెక్టరు మాత్రము వేఱుగ నూహించుచుండెను. వాని యాతురత యిట్టిదె యుండెనని చెప్ప సాధ్యము కాదు. బిర బిర నాత డా బంధితుడై యున్న పురుషుని వద్ద కేగి, వాని కట్లను తెంచి, నోట నున్న గుడ్డ నూడదీసి, కుర్చీనుండి వానిని లేవనెత్తెను.

"మిత్రమా, రోలో, నీ కిట్టి యవస్థ యెట్లు సమకూరెను?" అని యాశ్చర్యముతో మేయో ప్రశ్నించెను.

ఇన్స్పెక్టరుతో వచ్చిన పోలీసు పరివార మంతయు నొక్కసారి త్రుళ్లిపడిరి. వా రందరును క్షణముదనుక కలలో నున్నవారి వలె నేమియు నమ్మలే కుండిరి. నిజముగ నా పురుషుడు రోలో యేనా, అని వా రాశ్చర్యపడసాగిరి.

* * * * *

రాత్రి పదునొకండు గంటలు వినవచ్చెను. మనుష్యుల సంచారము తగ్గి, పట్టణమంతయు నిశ్శబ్దముగానుండెను. ఊరి బయట నున్న యొకానొక గృహము మాత్రము మెలకువతో నుండెను. క్రొత్తవారి కా యింటి సంగతి తెలియకున్నను, ఆ పట్టణములో నున్నవా రందరికిని కూడ, నది యొక భయంకరమగు స్థల మని యెఱుక. రాత్రిపూట నా మార్గమున చననెవ్వరైన భయపడక మానరు. పోలీసువారు సహిత మా ప్రదేశమునకు బో వెఱతురు.

గృహము చుట్టు నున్నతము లగు వృక్షములు, యిరకటముగా బెరగి, పట్టపగలే చీకటి గలుగ జేయునంత దట్టమగు 'జీబు' కలిగి యుండెను. ఆ చెట్లపై చిలుక గోరువంకలవంటి యుత్తమజాతి పిట్టలు వసించు ననిన నమ్మలేము. గ్రద్దలు, రాబందులు, మాలకాకులు, మొదలుగా గల పక్షులే, యా వృక్షములపై గూళ్లు కట్టుకొని యుండును. అట సదా గూబల కూతలే వినవచ్చుచుండును. గృహములోని గొల్లునకు తోడు, చీ రెండపిట్టల చింతకీలు రాత్రిపూట నెడతెరపి లేక చెవ్వుల బడుచుండును. అట్టి భయంకర ప్రదేశమున నున్న యా గృహము మిక్కిలి పెద్దది యయ్యు, క్రిక్కిరిసి యిరకటముగా నుండును.

నాటి రాత్రి యొక పురుషుడు, తన శిరస్సుమీదుగా నొక యున్ని శాలువ గప్పుకొని, వడి వడి నడచుచు, మాటిమాటికి నిటు నటు నొకసారి పరికించుచు, రోడ్డు ప్రక్క నుండి వచ్చుచుండెను. సుమారు పదునొకండు గంటల సమయమునకు వాడు, ఊరిబయట నున్న యా చెట్ల యావరణలో

నున్న గృహమునకు వచ్చి లో బ్రవేశించెను. ఆ యింటి చావడిలో వ్రేలగట్టబడిన దీప మంత కాంతి గలదిగా నగుపడ కున్నను, వెలుగు రోడ్డుపై బడుచుండెను. చావడిలోనికి వచ్చి, యా పురుషుడు తన తలపై నున్న యున్ని వలువను తీసివేసి, యచ్చట నున్నవారిలో కొందరిని పలుకరించి, యొక కుర్చీపై గూర్చుని, యచ్చటనే యున్న యగ్నిహోత్రమువైపు తిరిగి, మంట గాచుకొన జొచ్చెను.

అప్పు డొక స్థూలకాయు డగు పురుషుడు వచ్చి, క్రొత్తగా వచ్చి, నిప్పు గాచుకొనుచున్నవానిని పలకరించి, చిరునవ్వు నవ్వెను. అంత నా నూతన పురుషుడు స్థూలకాయు డగువాని నుద్దేశించి,

“బిల్లీ—నేను చలి లా నైనది. మంచులో తడిసి వచ్చితిని. వెచ్చపుట్టుట కేమి తెచ్చెదవో, నీయిష్టము. ఆకలికన్న దాహము మిక్కుటముగా నున్నది” అని యనుచు, మరల మంట గాచుకొనుచుగూర్చుండెను.

వాని యుద్దేశము కనుగొనగలిగి కాబోలు, బిల్లీ పక్కున నవ్వెను. పిమ్మట వాడు “సరియే” యని వెనుదిరిగెను. స్థూలకాయు డైనను, బిల్లీ పొడవరి యగుటచే నాలు గడుగులలో చావడి దాటి లోని కేగెను. కొంత సేపటికి వాడు తిరిగి వచ్చి, కొన్ని తినుబడి వస్తువులను స్వయముగ దెచ్చి టేబిలుపై నుంచెను. వాని వెనుకనే యొక స్త్రీ వచ్చి, యొక పెద్ద గాజు గళాసుతో మత్తు కలిగించు కృత్రిమపానీయము దెచ్చి యుంచెను. ఆ యువతిని చూచి, నూతన పురుషుడు చిరునవ్వు నవ్వుచు, గళాసు నందుకొని “వట్టి” జేసెను. పిదప వాడు భో

సము ప్రారంభించి, పళ్లెరమున నున్న పదార్థముల నన్నిటిని తినివేసిన పిమ్మట, మూ రడిగి, మరల నిం కొక గళాసును తె మ్మని, విస్కీతో నింపి, వట్టి జేసి, తల పై కెత్తక భోజనము జేయుచుండెను.

అడిగిన వస్నియు దెచ్చి యొసగుచు, బిల్లీ యచ్చటనే నిల్చుని యుండి, యప్పు డప్పు డా నూతన పురుషుని ప్రశ్నించు చుండెను.

"టామీ—నే డింత యాలస్య మేల చేసితివి?"

ఆ క్రొత్తగా వచ్చిన పురుషుడు మితిమీర సారా దని వించుటచే నొంటిపై స్మారకము లేకనో, లేక, యూ స్థగ వల యుని ప్రశ్న తన చెవుల బడునప్పుడు వాడు నములు లభించు దుముక్రల రుచివలననో, లేక మరి యే కారణముననో టామీ యెట్టి జబాబు నీయకుండెను. బిల్లీ మరల ప్రశ్నించెను. విం డొక్కసారి తల పై కెత్తి, మరలదించి, "ఊం" అని గుఱ్ఱుగూడ యూరకుండెను. అంతకన్న సబ బగు ప్రత్యుత్తర వినాయము వాని నాలుక స్వాధీనములో నుండెనో లేదో చెప్పలేము, కాని, శరీరము మాత్రము వాని యధీనమున లే కుండె నని తెలియవచ్చుచుండెను. తప్పతాగి యుంటచే, యొడ లంత యు చెమ్మటలు గ్రమ్మి, మనిషిని 'జూగించు' చుండెను. వా నికి వడ్డన సేయుచుండిన బిల్లీ యణుమాత్రమును వెనుదీయక, యడిగినంత సారాయి నిచ్చుచుండెను. వాని కది క్రొత్తకాదు. అచ్చటికి వచ్చినవా రందరును కూడ నట్లే మైమరచి, మధు పాన మొనరించుచుందురు. నాడు టామీ యాలస్యముగ వ చ్చెను కాని, లేకున్నచో సితరుల పంక్తినే కూర్చునియుండును

వచ్చినవా రందరును తమ యిచ్చకు వచ్చినంత, తిని, త్రాగి, యేదో యొక విధమున కాలయాపనము చేయుచుండిరి. కొందరు త్రాగుబోతులు స్మారకము దప్పి సోఫాలపై నిటు నటు దొర్లుచుండిరి. కొందరు మాత్రి మింకను కొంచెము తెలివితో నున్నందున, నొకచో గూడి జూద మాడుచుండిరి. మరికొందరు కారణము లేకనే వారిలోవారు గొల్లు పెట్టి తగవు లాడుకొనుచుండిరి. ఒకచోట గొందరు పోగై, కెవ్వున యరచుచు, నసందర్భ చర్చలలో దిగి, బూతుపాటల బాడుచు, పకపక నవ్వగా తిట్టుకొనుచు, దయ్యములవలె వికృత కేళీవినోదముల సల్పుచుండిరి. ఇంద్రిచంద్రి లక్ష్యము సేయక, నోటి కగువాక్కులెల్ల వదరుచుండిన యా రాక్షసావతారములతో సరస మాడుచు, లజ్జా జ్ఞానములు లేని పలువురు యువతిని. కూడ నా మందిరమున, మగవారితో గలసిమెలసి, దాపకరము లగు నింద్యవినోదముల నోలలాడుచుండిరి. అందమయిక్కలి ఘాటగు చుట్టలను కాల్చుచుండుటచే నింటియందు పొగ క్రమ్మి దీపపు కాంతిని క్షీణింప జేయుచుండెను. భూలోక నరక మని వేరుగ నెచ్చట నైన నింతకన్న నసహ్యకరమగు ప్రదేశము కలదని యెంచువారి కీస్థల మొక్కసారి మాత్రము చూపినచో, నట్టి యభిప్రాయమును వెంటనే మార్చుకొందురు. ఘోర పాతకముల కెల్ల పుట్టినిల్లై; "పాపి" యను రెండక్షరములు స్ఫుటముగ నుదుట బ్రహ్మచే వ్రాయబడిన యవతార పురుషులయాత్రాస్థలమై; లోకములో నుండు చెడ్డవ్యసనము లన్నియును సమకూడి, యెడతెరపి లేక సదా పాలింపబడుచుండు భయంకర ప్రదేశమై, మర్యాద మప్పిదము

లను సవతిపో రట్లు నూహించు మానాభిమాన లజ్జావిహీనులగు యవ్వన స్త్రీల పాపకృత్యముల బ్రోత్సహించి, మరుగు పఱచు వ్యభిచారవ్యసన రక్షణస్థానమై; రేయింబవళ్లను తల క్రిందు సేయు జూదగాండ్రతోను, "మద్యపాయీ"లతోను, దోపిడి దొంగలతోను, వ్యభిచారిణులతోను, క్రిక్కిరిసి, యా గృహ మెప్పుడును కోలాహల మొనరించుచుండును.

బిల్లీ పరిపాలనము క్రింద నున్న యా గృహ మొక ధనికునిచే స్థాపింపబడిన హోటే లగుటచే, నచ్చట తరుచుగ వలయు భోజనపదార్థములును, పరదేశీయ సారాలును, లభించును. మర్యాదస్థు లెవరును బిల్లీ హోటేలునకు బోరు. టామీ మాత్రము సమయము చిక్కినపు డెల్ల, నచ్చటికే వచ్చి విందొనరించుకొనుచుండును. అలవాటు ననుసరించియే నాడుకూడ వచ్చి, టామీ యెడ తెగక త్రాగుచు,విఘ్నేశ్వరోపాసనము గలవాని పగిది, మితిమీరి భుజించుచుండెను.

మత్స్యమాంసాదులతో వండిన పదార్థములు నా డెన్ని యుండినను, టామీ కన్నిటి కన్న రుచ్యమై యుండిన దొక చిక్కని పులుసు! వాడు పులుసు పదేపదే మా రడుగుచు, జుర్రుచుండెను. అట్లు వంటకము గుడుచుచుంటలో, ప్రమాదవశమున గొంతుకలో నేమి యడ్డుకొనెనో కాని,టామీ పొలబారి దగ్గ నారంభించెను. దాని నాపుకొనుటకై, యేదేని త్రాగుటయే మంచి సాధన మని యెంచి కాబోలు, వా డంత నొక గ్లాసును బ్రాందీ సోడాతో నింపి, యెత్తి త్రాగెను. పొలబారుట తగ్గుటకు మా రది యధికముకాగ, దగ్గు హెచ్చయ్యెను. అందుచే వానికి కడుపులో నేదో యొక వికారము

జనించెను. ఆ త్రిప్పువలన, వాడు తిని తాగిన దంతయు వమనము కాజొచ్చెను.

ఆ తరుణమున వెలుపల నేదో మోటారుబండి వచ్చుచున్నట్లు శబ్దము వినవచ్చెను. చప్పుడు తన వీనుల సోకగనే టామీ నిదానించి యాలింపజొచ్చెను.

వాంతులతోఁగూడ, వాడు లోనికి బుచ్చుకొనిన దంతయు బయటకు రాగా, టామీ కొంచెము నెద దేరి, తెలివి దెచ్చుకొనెను. వమనములు కట్టినవి! పిదప వాడు బిల్లీ తనకొరకు లోనికి జని కొని తెచ్చిన యొక గ్లాసు నందుకొని, వాంతుల నాపుట కది మంచి మందని గ్రహించి, యా ద్రావకము రుచ్యమై యుండకపోయినను, యెటులో కష్టపడి, లోనికి బుచ్చుకొనెను.

మోటారుబండి వచ్చి, యా హోటేలు వాకిటనే యాగినట్లు టామీకి పొడకట్టెను. అంత వా డదరిపడి లేచి నిలిచెను.

“ఏ మిది?—ఇంత రాత్రివేళ నామె యెచ్చటి కేగ బయలుదేరినది?...లేక, బహుశః రోలో వైయుండునా? అతడే వై యుండవలెను. వానికి రే బవళ్లను విచక్షణ లేదు.—కాని బండి చప్పుడు మాత్రము నా యజమానురాలి మోటారుదివలె నున్నదే!......అన్నా! నే నిక్కడి కేల వచ్చితిని? వా రిరువురిలో నెవరు నన్ను చూచినను, యే మనుకొని యెదరు? లోపలికి జని 'దాగుందు'నా? అదియును ప్రమాదమే. మఱింత యనుమానమునకు కారణము!... లేక నా నీడ జూచి, నేనే బెదరుచున్నానా? వా రిచ్చటికి రా నిమిత్తమేమి? నేనే పొరబడుచున్నాను.”

ఇట్లు పరిపరి విధముల నేమో తనలో జర్చించుకొనుచు, టామీ భయ మందిన వాని వలె బిక్క జచ్చి, రెప్ప వాల్పక, ద్వారమువైపు చూచుచుండెను.

అంత, నోట నొక సువాసన గల సిగరెట్టు నుంచుకొని, యొక పురుషుడు మెల్లగ లోనికి వచ్చుచుండెను. వానిం జూచు నంత, టామీ గడగడ వణకసాగెను. వాని మోము రక్తవిహీ నమ్మె, కన్నులు దృష్టిమాంద్యము లయ్యెను.

వా డంత, గద్గదస్వరముతో యావచ్చిన పురుషుని చూచి, "అయ్యా, క్షమింపుడు" అని దీనముగ వేడుకొనుచు, బలికెను.

ఆ పురుషుడు తనలో మెల్లగ నవ్వుకొని, టామీని నిదా నించి చూచుచు, "నోరు మూయుము—నాతో నిటు రమ్ము" అనుచు వానిని దోడ్కొని, యా చావడి వీడి, చీకటిగా నుండు నొక నిర్జన స్థలమున కేగి, యిటు నటు నొకసారి పరికించి, సమీపమున నెవ్వరును లేరని నిశ్చయించుకొని, మెల్లగ వాడు టామీ చెవులో,

"టామీ, నన్ను రోలోగా భావించి భయపడితివా? నీ యజమానురాలి వలన కూడ నీ వేమియు భయ మందనక్కర లేదు. మేరీ నా చే జిక్కినది."

అనుచు వాని చెవిలో నేవో కొన్ని రహస్యముల జెప్పి, "గ్రహించితివా?" అని యడిగెను.

టామీ తల యూచ, నా పురుషు డంత తన జేబులో నుండి యొక చిన్న కార్డును తీసి, టామీని మరునాడు రమ్మని చెప్పుచు, ఆ కార్డుపై నొక యింటి విలాసమును వ్రాసి

గొనుపగెను. కార్డు దీసికొని, టామీ భద్రముగ తన జేబులో దాచెను. రోలో వలె గానవచ్చుచుండిన యా పురుషుడు టామీ చేతిలో నైదు బంగారు నాణెముల నుంచి, "జాగ్రత్త సుమీ—నీ యిష్టము" అని యనెను. పిమ్మట వాడు శీఘ్రమే యాస్థలము వీడి, వాకిట నిలచియుండిన మోటారుపై నెక్కెను.

* * * * *

దొంగ తుదకు తమ్ముగూడ మోసపుచ్చ గలిగినందుకు రోలో మేయో లిరువురును లోలోన నెంతయు నొచ్చుకొని, యా హంతకు నెట్లైన బట్టి శిక్షింపవలయు నని మనోనిశ్చయము జేసికొనిరి. రోలో సహజముగ చాల యుక్తిపరుడు—యోచన గలవాడు—తొందర పడి యే పనియును చేయడు. మేయో కొంచెము తొందరపాటు మనిషి. ఎప్పటి కేది తట్టిన, నది చేయును—గాని యాయన కూడ నిపుణుడే! ఇన్స్పెక్టరు నకు అనుభవము మెండు. రోలో మాత్ర మింక చిన్నవాడు. ఐనను, వానికి లోకానుభవము లేకపోలేదు. అల్ప వయస్కుడయ్యు, రోలో బుద్ధివిశేషములలో నెంతయు వృద్ధుడే! నిరూపకుడుగా వచ్చినది మొదలాయన, యెన్నియో కఠిన కేసుల లో తన వాకచక్యము జూపె, జయ మందుచుండెను. దొంగల ను పట్టెను; హంతకుల శిక్షించెను; విచిత్రముల గనుగొన గలి గెను; నిరపరాధుల రక్షించెను. కాని బ్లాకీ వంటి శత్రువు నెన్న డును రోలో యెదుర్కొని యుండలేదు.

జవానులను పంపివేసి, పెక్కి నింటికిబోవుటకు సెల వొసగె

మిత్రు లిరువురును లేబొరేటరీలో గూర్చుండియుండిరి. మేయో యెన్నియో యుపాయముల బన్నుచు, దోషిని పట్టుకొనుటకు బన్నవలసిన యన్నివిధము లగు యుక్తులను నిరూపకునితో జెప్పుచు, వాని యభిప్రాయము నడుగుచుండెను. పది ప్రశ్నల కొక జవాబు నిచ్చుచు, రోలో శిరము వాల్చి, గూర్చుండెను. వాని యూహాప్రవాహ మపారమై, యాందోళనాతరంగములచే గలవర మంది పొరలుచు, విస్తృ తాంధకారసాగరమ్మున సంతరించుచుండెను.

"రోలో— చే దుపాకి బట్టుకొని యుంటి వేమో? ఏల గొట్టుకుంటివి?" అని మేయో నిరూపకు డడుగ, నాయన తల పై కెత్తి, ఇన్‌స్పెక్టరు వైపు తేరిజూచి, నిస్సార్థ్యపు నవ్వొ యూరకుండెను. అర్థము జేసికొనలేక, మేయో వానిని నిదానించుచు, చూచుచుండెను.

"మేయో, నా చేతిలో రివాల్వ రుండె నన్న మాట నిజమే కాని, అది పట్టి ఆలంకారార్థము పట్టుకొనుట గాదు— దానికి బదులు చేత నొక కఱ్ఱ యుండినచో గొంత లాభించి యుండు నేమో!" అని రోలో నింపాదిగ బల్కెను.

"ఏమి?— తుపాకి దట్టించి యుండ లేదా?"

"లే కేమి? ఐదు బారులతో దట్టించి యుండెను."

"నా కేమియు బోధపడ కున్నది. నీ చేతిలోని యాయుధమును వాడు లాగుకొనెనా యేమి?" అని మేయో యాశ్చర్యముతో నడిగెను.

"లేదు."

"ఐన నెందుకు పేల్చకుంటివి?"

"ప్రేల్చ కేమి? ఒకసారి గాదు—నాలుగు సార్లు ప్రేల్చితిని" అని రోలాం బదులు పలికెను.

"గురితప్పినా యేమి? లేక, దెబ్బతగిలినను, వాడు లక్ష్యము చేయకుండెనా?" అని యిన్స్పెక్టరు కొట్టింపు యాతురతతో బ్రశ్నించెను.

"గురి తప్పుట యెట్లు? వాని నుదుట నెక్కి బెట్టి పిస్తోలు గాల్చితిని. గాయము తగులకుండెను. గుండు ప్రేలిన శబ్దమును మాత్రము లోటు లేకుండెను."

"అదెట్లు వీలగును?"

"ఏమి?—మాయ తోటాల నెరుగవా? మీ పోలీసువారవి వాడరా? ఊరిలో నేదయిన దొమ్మి జరిగినప్పుడు మీరేమి చేయుదురు? అల్లరి సణప, దుపాకులు గొట్టరా? నిజముగ గుళ్లు దట్టించి ప్రేల్చినచో, నిష్కారణముగ నెందరో చచ్చెదరుగదా! అందుచే నటుల నుత్త తోటాలను గొట్టెదరు. శబ్దము మాత్ర ముండును. హాని కలుగదు—ఏమందువు?" అని రోలాం సమాధానము జెప్పసాగెను.

"అవు నవును. మాక్‌టార్జెట్సు కదూ?" అని మేయో తల నూపుచు ననెను.

"అవియే!—నా రివాల్వరు మాయ తోటాలతో దట్టింపబడెను."

"వాటితో నేల దట్టించి యుంచితివి?"

"లేదు, లేదు—నేను దట్టించుట కాదు. మంచి క్రొత్త తోటాలతోనే నా యాయుధమును దట్టించి, సిద్ధముచేసి, మామూలు కితిని నా టేబిలు సొరుగులో నుంచితిని. బహుశః శత్రువు

ముందు హాలులో ప్రవేశించి, అన్నియు బరీక్షించి యుందును. టేబిలు సొరుగులో వాని కాపిస్తోలు కనుపించెను. తోడనే వాడు దానిని తీసి, చూచెను. అందు దట్టింప బడియున్న తోటాల నూడదీసి వాడు మాయ తోటాలతో మరల దట్టించి, యథాస్థానమున నుంచివేసెను. రివాల్వరు దీసి, తోటాలన్నియు సందమిడి యుండుట జూచి, యవి మాయ వని నే ననుమానించనైతిఁ;" అని రోలో సవిస్తరముగ నంతయు దెల్పుచుండిన సమయమున, వాని టెలిఫోను మ్రోగజొచ్చెను. లేచి యా నిరూపకు డంత రిసీవరు నందుకొని, చెవియొద్ద నుంచుకొని సంభాషింప దొడగెను.

"...ఎవరు?...జూలియా, ఆఁ, ఏమి?...ఆఁ... మేక్యా? నాతో వచ్చెనా? గంట గంటన్నర క్రిందటనా?... మోటారుపైనా?...ఆఁబలనా? లేదు. నే నామెకొఱకు వచ్చియుండలేదే!...నేనే పిల్చితినా? లేదు. ఏదో మోసము జరిగినది...సరియే, భయపడవద్దు. ఇప్పుడే కనుగొనియెదను."

అంతయు నాలించుచుండిన మేయో, సంగతి గ్రహించి, క్షణముదనుక మాత్రము జూలియా పలుకులను నమ్మలేక, మరల నట్టి తలంపు వదలుకొని, ఆమె యట్టి యనృతవాది కాదని యనుకొని, అంతయును విశ్వసించి, నిరూపకుని వైపు దిరిగి యేమియు ననలేక, యూరక చూచుచుండెను.

"మేయో,—యింక నెట్టి తడవును, చేయరాదు. ఘోరము జరిగినది! స్టేషను కేగి, జవానుల రప్పించి, నల్దిక్కులకు బంపుము. నీవే స్వయముగ జూలియా వద్దకేగి యన్నియు సవిస్తరముగ గనుగొనుము. నే నీలోపల సిద్ధమై

యుండును. త్వర పడుము. మేరీ యా దుర్మార్గుని వాత బడి నది."

అని తొందరతో ననుచు, రోలో దుస్తుల ధరించుకొని, మేరీ యన్వేషణార్థమై తనకు తోడుజేయ మేయోను శీఘ్రముగ రాణాకు బంపి, తానును త్వరపడు చుండెను.

మేయో యేగిన కొన్ని నిముసములకు "టాక్సీ కాబ్" పై వడిగావచ్చి, యొక పురుషుడు లేబొరేటరీ ప్రవేశించెను. వానిని చూచి రోలో తృళ్లిపడి, మరల తనలో నేమో సమాధానము జేసికొని, మెల్లగ నవ్వుచు,

"ఓ ప్రిన్సీ నీవా? ఎవరో యనుకొంటిని. ఏమైన గనిపెట్టితివా? అటులైనచో, ఉదయము వరకు నాతో నేమియు జెప్పకుము. ఇప్పుడు చాలా తొందరపనిలో నున్నాను. మేరీ హరింపబడినది!" అని తీవ్రాలోచనతో బలికెను.

"ఆ సంగతి తెలియవచ్చెను. కావుననే, నే నిప్పు రాత్రివేళ నిచటికి వచ్చితిని."

"ఏమేమి? నీ కీసంగతి తెలియవచ్చిన దనుచున్నావు?" అని రోలో యాతురతతో నడిగెను.

"మేరీ శత్రువు వాతబడుట!"

ఆశ్చర్యముతో రోలో తన 'జూనియరు' ను నిదానించుచు, నొక యాసనమున గూర్చుని, "అయిన, నంతయు సవిస్తరముగ జెప్పుము. మేయో వచ్చులోపున నీ కథ ముగించవలెను" అని యనెను.

"పదిగంటలకు నే నచ్చటికి పోయియుంటిని."

"ఓల్డీ హాోటేలు కేనా?" అని రోలో ప్రశ్నించెను.

"అవును. కాని నే నెవరికో అక్కై పోయి యుంటినో, ఆ మనిషి నాకు కానరాలేదు. చాలసేపు దనుక వెదకితిని. నిరాశ జేసుకొని, తుద కొక చోట నొంటరిగ కూర్చుంటిని" అని ట్రిసీ పూసగుచ్చినట్లు చెప్ప ప్రారంభించెను.

రోలో యంతయు వినుచుండెనే కాని, వాని ధ్యానము వేరుగ నుండెను. మాటి మాటికి నామన తన జేబు వాచీ చూచుచుండెను.

"న న్నెవరు పలుకరించినను, మాటు చెప్పకుంటిని. తాగినవాని వలె జూచుచు నొంటిపై తెలివి లేనట్లు నటించితిని. సుమారు పదునొకండు గంటలకు టామీ వచ్చియుండెను."

"ఎవ రంటివి? — టామీయా?"

"అవును — లాలీగారి తోటమాలీ యగు టామీయే!"

"వా డేల వచ్చియుండెను — మేకి జాడ వానికి తెలిసి యుండెనా యేమి?" అని మరల రోలో యడిగెను.

"కాదు, వాడు వచ్చుట యేమో కూర్చుటయే కాదు. తొలుత వానిని నే నేమియు ననుమానించలేదు. మధుపాన వ్యసనమే వాని నచ్చటికి దెచ్చుకొని వచ్చెనని యనుకొంటిని — కాని క్రమ క్రమముగ గొన్ని సంగతులు వెల్లడియైనవి."

రోలో, చెవుల రిక్క బొడుచుకొని యాలించుచుండెను. ట్రిసీ చెప్పుచుండిన దంతయు వానికి మిక్కిలి యాశ్చర్య ప్రదమై వినవచ్చెను.

"సుమా రర్ధరాత్రి యగుసప్పటికి, మేక్రీగారి మోటారు బండి వచ్చి. వాకిట నిలచెను."

"బిల్లీ హాోటేలు కేనా?" అని రోలో తృళ్ళిపడి యడిగెను.

"అవును. అందుండి యొకడు దిగి లోనికివచ్చెను. వానిని పరీక్షించి చూచితిని. సుమారయిదడుగుల మనిషి. గురుతు లేమైన గనుగొనగలనేమో యని శోధించితిని. కాని నాకేమి యు నగుపడకుండెను. టోపీ వాని నుదురును కప్పివేసెను. వాడొక సిగరెట్టును కాల్చుచుండెను. వెళ్లిపోవుచున్నప్పుడు వాడద్దానిని రోడ్డుపై బారవేయ నే నది సంపాదించితిని. వాడు లోనికి జని ఠాకురాని సమీపించెను. ఆ సమయము జూచి, పయికి వచ్చి నేను మోటారువద్ద కేగితిని."

"ఏల?—వా రేమి సంభాషించుకొనిరో వినుట మాని మోటారువద్ద కేల పోతివి?" అని రోలో యడిగెను.

"ఆ మోటారుచప్పుడు, నాకు తెలిసిన బండియొక్క ధ్వని వలెనే తొలుత వినవచ్చినది. కాని యెవరి వాహనమై యుండునో స్ఫురింపకుండెను. ఎందుకైనను మంచి దని బండివద్ద కేగితిని. చూడగనే యీ మోటారు మేకీగారి దని విశదమయ్యెను. అంత బండిలో నెవ రున్నారో యని చూడ గోరిక పుట్టినది. తోడనే నా జేబు లాంతరుతో బండిలో చూచితిని. మొగముపై గుడ్డ కప్పబడి, యొక స్త్రీ యగుపడెను. మొదట, పోలిక బట్టలేక పోతిని. ఆమె గాఢముగ నిద్రించుచున్నటుల గానవచ్చెను. మొగముపై నున్న గుడ్డను తీయ ధైర్యముజేసి, చేయి జాచితిని. ఇంతలో సమీపమున నడుగుల చప్పుడు వినవచ్చెను. నా చేతిలోని విద్యుద్దీపము నార్పివేసితిని."

"అయిన, మరి యా స్త్రీ యెవ్వరో చూడనేలేదా?" అని రోలో యాతురతతో ననెను.

"లేదు—తోడనే నే నా స్థలము వీడి, సమీపముననే

యున్న చెట్ల చాటునకు బోయి, దాగితిని. మోటారులో వచ్చిన పురుషుడును, టామీయును కలసి వచ్చుచుండిరి. వారిద్దరును, చీకటిగానున్న యొక యేకాంత స్థలమున కేగిరి. వారి వెనువెంటనే నేనును సవ్వడి జేయక యరిగితిని. మరుగున నిలచి, వారి సంభాషణ నంతయు నాలకించితిని. కొన్ని మాటలు మాత్రము నాకు స్పష్టముగ వినరాకుండెను. వారి మాటల బట్టి, మోటారులో నున్న యాపాప లాలీగారి ప్రియ తనూజయగు మేరీ యని గ్రహించితిని.”

“అయ్యో పాప మాయబల యెట్టి చిక్కులలో జిక్కి యున్నది? కష్టము లెప్పుడును ఒంటరిగా రావు కదా?” అని రోలో తనలో మెల్లగా ననుకొనెను. వాని ముఖచిహ్నములప్పుడీ తీరున నగుపడుచున్న వని వ్రాయుటకు సమయోచిత పదములు తోచకున్నవి.

“ఏదో ఘోరము జరుగనున్నదని నాకు వెంటనే తట్టెను. ఆలోచించి, మేరీ నెట్లైన గాపాడవలెనని నిశ్చయించితిని. ఇంకనేమి జరుగునో చూచుటకు, పొంచియుండిన స్థలమున నాకాళ్లు నిలువకుండెను. ధ్యాస మన్యథా పోవుచుండుటచే, వారి మాటలుకూడ నటుపైని స్పష్టముగ వినరాకుండెను. ఆ పురుషుడు టామీ కొరకొక చిన్న కాగితముపై నేమో వ్రాయుచుండెను. పిమ్మట నేమిజరిగినదో కనిపెట్టకయే, నే నచ్చోటు వదలి, మోటారువద్ద కేగితిని. బండిలో మేరీ యొక్కతెయే యున్నదని తెలుసును. అందుచే, వెంటనే మోటారును నే నెక్కి స్వగృహాభిముఖముగ బండి వదల నిశ్చయించితిని. లాలీ మందిరమునకు మరల మోటారును త్వరలో దోలగల నని యనుకొంటిని.

బండిపై నెక్కి చక్రము దరి గూర్చుంటిని. బండి నడుపుటకు సిద్ధపడితిని. కాని వాహనము కదలకుండెను. కారణమరయ, బండిదిగి ముందుకువచ్చి చూచితిని. చక్రములకు బ్రేకు తాళము వేయబడియుండెను. ఆకారణమువలననే, బండి కదులకుండెనని తెలిసికొంటిని. అంత నేమిచేయుటకును తోచకుండెను. మేరీని బండినుండితీసి, యెత్తి మోసుకొని, పరుగిడి, చెట్లచాటున కేగ నిశ్చయించితిని. అంతకు దప్ప, వేరొక రక్షణోపాయము నా కేమియు దట్టలేదు.

"ఇంతలో నా పొట్టిమనిషి రోడ్డు మీదకు వచ్చుచుండెను. శీఘ్రమే చెట్లమరుగునకు పరుగున బోయితిని. ఆ పురుషుడంత, బండి చక్రములకు వేయబడియున్న బ్రేకు తాళము దీసి, మోటారు వదలెను......ఎట్లైన నేమి, మేరీని వాని బారినుండి రక్షింపలేకపోతిని. మోటారే దిక్కునకు బోయినదో చూచితిని. దాని గమ్యస్థాన మేదైయుండునో యని యాలోచించితిని. అంత టామీవద్ద కేగినచో తెలిసికొన వచ్చునని నా కొక యూహ తట్టెను.

"తోడనే మరల హోటేలు లోనికి బోయితిని. టామీ యప్పుడే జేబులోనుండి కొన్ని కాసులనుతీసి బిల్లీ కిచ్చుచుండెను. అందుకొనుటకు బిల్లీ చేయి జాపెనే కాని, వెనుదిరిగి చూచునంత వానికి నెల్లీ, తన వైపు వచ్చుచున్నట్లగుపడగ, చాపిన చేయి దీసివేసి, టామీ యొసగనున్న నాణెములను వలదని తల నూపుచు, చిరునవ్వు నవ్వి లోని కేగెను. ఆ వెంటనే టామీని సమీపించి, నేను వాని ప్రక్కనే గూర్చుంటిని. కొంత సేపటికి వానితో కత్తు కలపగలిగితిని. వాడు నన్నేమియు ననుమానించ లేదు.

"వానికి విందు జేయ, నాకు చాల యభిలాష యున్నదని యంటిని. అప్పటికి టామీ నన్ను తన మిత్రవర్గములో చేర్చు కొనెను. తొలుత 'వల' దనెను కాని, మరల నా బలవంతము పైని నాతో నొక గళాసు త్రాగుటకు సమ్మతించెను. త్రా గుట ప్రారంభించిన వెనుక, వానిచే మితిమీర త్రాగించుట యంత కష్టతరమైన పనికాదు.

"టామీ ఒళ్లు దెలియక విస్కీ సేవింప మొదలు పెట్టెను. నన్ను కూడ నధికముగ త్రాగు మని నిర్బంధించెను. అడ్డు చెప్పక, నేనుకూడ గళాసు నందుకొని త్రాగిన ట్లు జేయుచున్నట్లు నటించితిని. వాడు మాత్రము పరవశ ముగుద నుక త్రాగుచునే యుండెను. అట్టి యవస్థలో వా డేమైన రహ స్యములను వెలిబుచ్చునేమో యని కదపి చూచితిని. కాని ప్రయోజనము లేకపోయెను. కొంత సేపటికి టామీ తెలివి దప్పి నేల కొరిగెను. వాని నాపుచున్న వానివలె నటించి, టామీని పట్టుకొంటిని. అప్పుడు పదిలముగ వాని జేబుల తనిఖీ చూచితిని. ఒక చిన్న కార్డు లభించెను. అందుపై నేదో విలాసము వ్రాసియుంట చూచితిని. మోటారుపై వచ్చిన పురుషుడు టామీ కదివరకు యేదో వ్రాసి యొక కార్డు నిచ్చియుండెను. నా చేత జిక్కిన దదియే యయి యుండ నోపు నని తలచితిని. బహుశః మేరిని చేర్చవలసిన గమ్యస్థాన విలాస మదియై యుండు నని నా కేలో తో స్ఫురించినది. అంత నిక నచ్చట కాలయాపన మొనర్చుట శ్రేయస్కరము కా దని, వెంటనే మీ వదకు పరుగిడుచు వచ్చి, త్రోవలో నీ 'టాక్సీ' నతి కష్టముపై నందుకొని, బండివానికి బాగుగ నద్దె

యిచ్చెదనని యాసపెట్టి, యొప్పించి, సాధ్యమగునంత త్వరలోర మీసన్నిధికి వచ్చితిని.”

టేసీ పల్కుల నతి జాగ్రత్తతో నాలించి, రోలో కొంతదనుక నేమియుననక, జూనియరు వైపే జూచుచు, నూరకుని, పిమ్మట

“సరియే—మంచిది. నేనూరక యనుమానించుటలేదని రూఢియైనది. ఇంక వానిపని బట్టించెదను. బిల్లీ హోటేలుకు పిన్నంపుట మేలే యైనది. నీ వచ్చుటి కేపనిపై బోయియుంటివో, యాకార్యము నెరవేరకున్నను, కొన్ని యగత్యమగు సంగతులను కనుగొంటివి. నాకందుకు చాల యానందముగానున్నది. నీవు దెల్పిన యంశముల నాధారముగా గొన్ని, మేరి నిప్పుడు రక్షింపగలము. టామీవద్ద నీవు సంపాదించిన కార్డును నాచేతికిమ్ము. నీ విప్పుడు వెంటనే పోలీసు ఠాణాకు జని, మేయోను కలసికొనుము. కొంతమంది భటులను కూడ తోడ్కొని త్వరలో రండు. ఈ కార్డుమీది విలాసమును' చూచితివి కదా, జ్ఞాపక ముంచుకొనుము...నే నిప్పుడె బయలుదేరుచున్నాను. ఇక వెళ్లుము” అని పల్కెను.

# కోటీశుతనయ

## నాలుగవ ప్రకరణము

### సాహసము!

"దురదృష్టాదికం నాత్రప్రతిబన్ధం ప్రకల్ప్యతాం,
ప్రియస్యవస్తుప్రా లాభే దురదృష్టం నసిధ్యతి."

మోటారులో నెక్కిన కొంత సేపటిదనుక తనతో బండిలో నున్నవాడు నిరూపకుడే యని భావించుచు, మేరీ యేమియు ప్రశ్నల నడుగలేదు. కొన్ని నిముసములు పదంపడి, యా బాలిక వాని నేమో యడిగెను. బ్లాకీ ప్రత్యుత్తర మొసగలేదు. బండి నతి త్వరగా బోనిచ్చుచుండెను. మేరీ మరల ప్రశ్నించెను. వా డొక్కసారి యామె వైపు జూచి యూరకుండెను. తన మాటలు వానికి స్పష్టముగ వినవచ్చుట లేదేమో యనుకొని మేరీ గట్టిగ నేమో బల్కెను. బ్లాకీ యెప్పటికిని బదులు పలుకకుండెను.

అంతకంతకును, బ్లాకీ నడవడిక యనుమానాస్పద మయ్యెను. సహజముగ మేరీ భయపడదొడగెను. మేరీ యెట్లో ధైర్యము దెచ్చుకొని, రూఢిగ గనుగొనుటకై బ్లాకీని సమీపించి; వాని ముఖమువైపు నిదానించి చూడసాగెను. అంత నామె దిగులు స్థిరపడెను!

పెదనవ్వు మోము నలంకరింప, నా పాపి యంతట దన టోపీ నూడదీసి, యామె వైపు దిరిగెను. కెవ్వున యఱచి,

మేరీ తటాలున వెనుక కొత్తిగిలి, బిక్కచచ్చి చూచుచుండె ను. శరీరమున నామె కొక విధమగు కంప ముదయించి, ము చ్చెమ్మటలు గ్రమ్మెను. వీథులలో నింకను జన సంచారము తగ్గ నందున, నొక వేళ నాబాలిక కేకలిడి యఱచినచో, నలుగురును పోగై, బండి నాపుదు రేమో యని భీతిల్లి, యట్టి తరుణమున పోలీసువారి చేతులలో బడిన హాని సంభవించు నని యెంచి, బ్లాకీ వెంటనే యామె నోటి మీదుగా నొక గుడ్డ యదిమి కట్టెను. భయాశ్చర్యములచే గలవరమందిన డెందముగల యా సుందరి, దుర్మార్గుడగు బ్లాకీ తనపై దిరుగబడి యామెను బం ధింప నున్నాడని యెఱిగి, వాడు తన్ను సమీపించగనే, పాప మొక్కసారి త్రుళ్లిపడి, కెవ్వున యరచి, స్మృతి దప్పి ప్రక్క కొరిగెను.

మోటారును త్వరగా పోనిచ్చుచు, బ్లాకీ యమితకాలము లోనే పట్టణము దాటి, యూరి బయట నున్న 'బిల్లీ' హో టేలు దరి గొంత సే పా వాహనము నాపి, మరల బోనిచ్చెను. 'కీడెంచి మే లెంచు' దీర్ఘాలోచనా పరుడగు బ్లాకీ, మోటా రు పోవుచున్నంత సేపును, పరి పరి విధముల నాలోచించుకొ నుచు, లోలోను తలచుకున్నపుడెల్ల కొంచెము భయపడుచు, 'మేరీ హరణము' వానికి వెంటనే కాకున్న కొంత సేపటి కైన దెలియవచ్చునని మనో నిశ్చయము జేసుకొని, మోసము జరి గినదని తెలిసికొనిన యుత్తరక్షణముననే యాయన తన్ను వెంట దరుమునని యనుకొని, యట్టి యవసరమున వానికి మోటారు చక్రముల జాడలే గురుతు లని భావించి, మోటారే దిక్కుకు బోయినదో లోలో కెఱుక లేకుండ జేయవలెనని తలంచి

యే మేమో పన్నాగముల బన్నుచుండెను. రోలో తప్ప, నింకే నిరూపకుడు తన్నెదుర్కొనినను, బ్లాకీ యణుమాత్రము లక్ష్యము చేయకుండును!

'సందుగొందుల' బడి మోటా రతి త్వరగా పోవుచుండెను. అప్పు డప్పుడు బండి కొంత దూరము ముందుకు నడచి, మరల నా దారినే వెనుకకు వచ్చుచుండెను. చంద్రాస్తమాన మగు నప్పటికి బండి పోయి పోయి, యొకా నొక పాడు గృహమును సమీపించుచుండెను. అప్పటి కెంకను వేగుఁజుక్క పొడమకుండుటచే, నంధకారము గ్రమ్మియుండెను. మోటా రొక వారధిమీదుగా పోవుచుండెను. వంతెనపై కొన్ని గజముల దూరమైన నింక బండి పోవకమునుపే, మోటా రాగి మఱి కదలకుండెను. కారణ మరయు నుద్దేశముతో బ్లాకీ బండి దిగెను. వా డట్లు వాహనము బరీక్షించుచుండ, దూరమున నేదో శబ్దము వినవచ్చుచుండెను. చెవులు రిక్క బెట్టి, బ్లాకీ విన జొచ్చెను. ఆ మార్గముననే యేదో మోటారుసైకిలు వచ్చుచున్నట్లు వానికి పొడగట్టెను. సైకిలు చప్పుడు వినవచ్చుచున్న వైపు బ్లాకీ నిదానించి చూచుచుండెను. చీకటిగా నున్నందున వానికేమియు గోచరింపకుండెను; కాని, కొన్ని నిముసముల తరువాత నా దిక్కున బ్లాకీ కేదో వెలుగు కానవచ్చెను. అది సైకిలు దీప మని వెంటనే వాడు గ్రహించెను.

* * * * *

ట్రేసీ సెలవు దీసికొని యేగిన పిమ్మట, దనలో చాలసే పేమో యాలోచించుకొని, రోలో లేచి దుస్తుల సవరించుకొని, చేత నొక సంచి బట్టుకొని, లేబొరేటరీనుండి వెలుపలికి వచ్చె

వాకిట నిలచెను. అప్పుడు వాని హృదయమున నిట్టి భావనలు పెనగుకొనుచుండెనని తెలిసికొనుట దుస్సాధ్యము. దురాత్ముడగు బ్లాకీ సుందరి నెందుకై బలాత్కారముగ గొంపోయెనో, వా డామెనెట్టి యిడుములగుడుపునో, ముందిక నేమికానున్నదో, వానికి లేశమును బోడకట్టకుండెను. నిరపరాధి యగు మేరీపై నింత ద్వేష మాక్రూరున కేల కలుగవలెనో రోలో గ్రహింపలేకున్నను, వాడేదో విపరీతకార్యముల దలపెట్టెనే మున్ముందు లాలీగారిని కడతేర్చి, యట్టుపై నీదుండగముల జేయుచున్నాడని, రోలో యనుకొనెను. ట్రేసీని "బిల్లీ హోటేలు"న కంపుట చాల పనికివచ్చెను. మొదటినుండియు తానెవరిపై యనుమానము నెలకొల్పెనో, యా టామీ నేటికి నిర్దోషి కాడని స్పష్టమయ్యెను. కావున, దొలుత వానిని పట్టుకొనిన కొంత లాభ ముండునని రోలో యెంచెను. ఇంకను టామీకి మాత్రము నిరూపకుడు తన్న వెన్నాడు చున్నాడను సందియమైనను కలుగలేదు. రోలోయది గ్రహించి, తనలో మెల్లగ నవ్వుకొని, తలపంకించి, 'రేపు వీనిపని బట్టించెదను.' అనుకొని మరునాడు 'వారంటు' దీసికొనివచ్చి, టామీని పట్టుకొన నిశ్చయించి, ప్రస్తుతము మేరీకి వాటిల్లిన యాపద దల్చుకొన గుండె ఝల్లుమన, 'తక్కిన వాటికేమిగాని, ముందీమెను రక్షించుట యావశ్యక'మని తలచి, పోలీసువారింకను రాకమునుపే బయలుదేరి, తనమోటారు సైకిలు మేరీ యింట విడచివచ్చి నందున, శత్రు వెక్కి వచ్చి లేబొరేటరీ వాకిట వదలివేసిన మోటారుసైకిలుపై నెక్కి, ట్రేసీ యొసగిన కార్డు నొకసారి జేబులోనుండి తీసి చూచి, తడవుసేయుక బండివదలెను.

* * * * * *

వాహనమే కారణమున నాగెనో యని బ్లాకీ మోటారు దిగి 'ఎంజన్' శోధించి చూడ, పెట్రోలు సరిపోయెనని తెలియవచ్చెను. చేయునదిలేక, బ్లాకీ యూరక నిల్చుండెను. దూరమున నగుపడుచున్న సైకిలుదీపము గాంచునంత, వాడదరిపడెను! ఆ వచ్చుచున్న దెవ్వడై యుండనోపు నని వా డొకింత సేపాలోచించి, యొకవేళ నా వచ్చువవాడు తనకు శత్రువైనచో నేమిచేయవచ్చునని తలపోయుచుండెను. ఎట్టియాలోచనయు దోచకుండుటచే, జేబులోనుండి వా డొక సిగరెట్టునుతీసి, ముట్టించి, నోటనుంచుకొని, సైకిలుదీపమువైపే దృష్టినుంచి, మోటారు తలుపుపై తనకుడిచేయి నానుకొని, నిలబడెను. మోటారుసైకి లతి త్వరగావచ్చుచు, బ్లాకీయున్న స్థలమును సమీపించుచుండెను. కొన్నినిముసములలో నది దగ్గరకు వచ్చి, వంతెనపై, బ్లాకీనుండి సుమారు నలువది, యేబది గజముల దూరమున, నాగెను.

అందుండి యొక పురుషుడు దిగి, మెల్లగా బ్లాకీ వైపు వచ్చుచుండెను. వాని సైకిలులాంతరు కాంతిని చూచి, బ్లాకీ యాపురుషుని నిరూపకుడని పోల్చికొనెను. క్షణముదనుక బ్లాకీ కేమియు బాలుపోకుండెను. పిమ్మట వాని కేదో దివ్యమగు ఆలోచన తట్టుటచే గాబోలు, తనలో మెల్లగ నవ్వుకొని, మోటారులోనున్న స్త్రీరత్నమువైపొకసారిచూచి, యామెమొగము పైనున్న గుడ్డను తీసివేసి, యటనే నిల్చునియుండెను. నిముస నిముసమునకును రోలో తనకు దగ్గర దగ్గరగా వచ్చుచుంటచే, బ్లాకీ యింక దడవుచేసిన నేమి యుపద్రవము వచ్చునో యని,

నిద్రావస్థనున్న బాలికను వెంటనే బండినుండి తన రెండుచేతు లపై నెత్తుకొని, వంతెనపై నిలచియుండెను.

ఇంకను చీకటియుంటచే, నిరూపకుని కేమియును, స్పష్ట ముగ గానరాకుండెను. మోటారునిలచియుండుటయు, సమీప మున నడుగులచప్పుడు వినవచ్చుటయు జూడ, నిరూపకుని యను మానము ద్విగుణమయ్యెను. అంత నతడు జేబులోనుండి తన లాంతరుదీసి, ప్రకాశమానమైన యా విద్యుద్దీపమును బ్లాకీయు న్నవైపు దిప్పెను. ఆకాంతిని, బ్లాకీహస్తములలో నొక దివ్య సుందర విగ్రహముబోలు స్త్రీరత్నముమూర్ఛనంది, పడియుంట వానికి గోచరించెను. తోడనే రోలోహృదయపీఠమున నేదో దిగులుజనించెను. ఆక్రూరుని కరములలో స్మృతిలేక జిక్కియు న్న జవ్వనిని వా డేమి చేయనున్నాడో రోలో యూహించ లేకుండెను. బ్లాకీముఖచిహ్నముల బరీక్షింప, నా నిరూపకుని ధైర్యము సన్నగిల్లెను.

అట్టి తరుణమున, రోలో యవస్థలోనున్న యెట్టి ధీరచి త్తునికైనను, మనోనిశ్చలత్వము తగ్గుననికాని, వీడుననికాని, నుడివినచో నాశ్చర్యములేదు. మెరుపుదీపము వెలుగున గాన వచ్చిన యానారీమణిని, తన మనోహారిణిగ గ్రోల్చికొని, యా రామామణికి వాటిల్లిన ముప్పు దప్పింప నేదియు నుపాయము దోపక, ధైర్యవిహీనుడై నిలచిన రోలో కష్టము మనస్థితితము చాలకుండెననిన, వింతలేదు!

క్షణముదనుక నిశ్చేష్టుడైనిల్చుని, చలించియున్న భా వలు మరల శీఘ్రముగ గుమిగూడి యేదేని యాలోచనను స్ఫురింపజేయకుంటచే, రోలో దైవముపై భారము నునిచి.

'కానున్నది కాకమానదనుకొని తలచి, పరుగున వచ్చి బ్లాకీ పై బడ నుద్దేశించెను.

బ్లాకీ యంతట, నిరూపకుడు సాహసించనున్న కార్యమును గ్రహించి, పండ్లు పటపట గొఱకుచు, రోలో నుద్దేశించి,

"తొందరపడకుము—ముందు కొక యడుగైనను వచ్చితివేని, మేరీ చచ్చినదని నమ్ముము" అనిపలికెను.

శత్రువు పలుకుల నలక్ష్యము చేయుచు, రోలో పిస్తోలు దీసి, చేత బట్టుకొని, నవీన క్రోధావేశుడై, యున్మాదుని వలె గ్రిందుమీదు గమనించక, బ్లాకీపై బడ వచ్చుచుండెను. బ్లాకీ వెంటనే, యబలయగు మేరీని వంతెనమీదుగా, క్రింద నున్న నీట బదిలముగ జారవిడచెను.

* * * * * *

"అయ్యా! నేనుగూడ మీతో వచ్చెదను."

"జూలియా! నీ కేమి పిచ్చియా యేమి? త్రోవలో నెన్ని యిడుమలో బాధలు వలసియుండునో తెలియదు. నీవు వచ్చినయెడల చాల బాధపడవలసి యుండును."

లాలీ మందిరము వాకిట నొక పెద్ద మోటారు నిలచి యుండెను. ఇరువురు పోలీసుజవానులును, మేనమామయును, అందు గూర్చుండియుండిరి. ప్రిన్సీకూడ మోటారు నెక్కుచు, 'ఇక పోనిమ్ము' అని బండి నడుపువానితో ననెను. మోటారు బయలుదేర సిద్ధముగనుండెను. అంత పరుగున లోనుండి జూలియా వచ్చి, తాగూడ వచ్చెదనని యనెను. ఆమెకూడ తమతో వచ్చుట మేలు కాదనియు, చాల యిబ్బందులకు లోబడవలసి వ

చ్చుననియు, యామెకు మేయో జ్ఞాపకము వచ్చెను. ఇన్స్పెక్టరు తన్నాటంక పెట్టుచున్నాడని జూలియా, జెస్సీవైపు దిరిగి దీనముగ ప్రార్థించుచున్నట్టుల వానిని చూచుచు నూరకుండెను.

'అయిన నీ యిష్టము—రమ్ము' అనుచు జెస్సీచేయి జాచెను. జూలియా యానందముతో నాసహాయము బుచ్చుకొని, బండినెక్కె, జెస్సీయుక్కనే కూర్చుండెను. అంత బండి బయలుదేరెను.

పోలీసువారు కూర్చుని వచ్చుచున్న మోటారు మిక్కిలి వేగముగా పరుగెత్తుచుండెను. మేయో, కడు యాతురతతో, 'త్వరగా పోనిమ్ము' అనుచు బండి నడుపు వానితో నప్పుడప్పుడనుచుండెను.

జూలియా జెస్సీ లిరువురును నొకరి ప్రక్క నొకరు కూర్చుని యుండుటచే, జూలియా మాటలాడ కొంత వీలాయెను. ఆమె యెక్కువగ మాటాడక ప్రక్కనున్నతని మిక్కిలి దయతో వినుచు, ప్రత్యుత్తరములు నొసగుచు, జెస్సీ యామెను క్షేమము జెప్పుచుండెను.

కాలిలో నెక్కి చనిన సైకిలు కన్న, నెంతయో యాలస్యముగ బయలుదేరని కారణమున, పోలీసు వారి మోటారు శీఘ్రముగ వంతెనను సమీపించుచుండెను.

“జెస్సీ—యిటు చూడుము—ఆ దూరమున నగుపడుచున్న దేమైయుండును?” అనుచు జూలియా వాని భుజముపై దట్టుచు, రెండవచేతి వ్రేలితో ముందుకు జూపుచు నడిగెను. బండిలోనివా రందరును గూడ, నామె మాటల నాలించి, యాతురతతో దృష్టి నిగిడ్చి యామె చూపిన దిక్కు వీక్ష

సాగిరి. కొంత సేపటికి వారి కది యొక మోటారుబాడి యని తెలియ వచ్చెను. కాని, యది యొక వారధిపై నేల నాగి యున్నదో యని, పోలీసువారు శంకించ సాగిరి. పోలీసు వారి వాహనము కూడ నావంతెన వద్దకు వచ్చునప్పటికి, మెయో కెప్టెయో సంకోచము గలిగి, బండి నడుపువానిని, 'మోటారు నాపు' మని యాజ్ఞాపించెను.

అందరును బండినుండి దిగిరి. పిస్తోలులు దీసి, చేత బట్టుకొని, మెయో ట్రేసీ లిరువురును ముందుకు నడువ సాగిరి. పోలీసు జవానులు యిన్స్పెక్టరు యాజ్ఞ ననుసరించి, మోటారు వద్దనే యుండిరి. జూలియా రెండడుగులు ముందుకు నడచి వంతెన కొక ప్రక్కనున్న యినుప దడి నానుకొని నిల్చుండెను.

జాగరూకతతో పోయి, ముందున నున్న బండిని బట్టుకొనునప్పటికి ట్రేసీ మెయో లిరువురును తెల్లబోయిరి. వాహనము మోటారే, యని వారికి దెలిసెను. బండిలోని సర్వమును వెదుకుచు గాలించిరి, యిరువురు నిరాశ నిల్చిరి. అంత ట్రేసీ వంగి, క్రిందబడియున్న యొక సిగరెట్టు పీకను దీసి, 'మేయో! యీ సిగరెట్టును చూచితివా' అని మెయోతో ననెను. 'యిది మార్క్యుగల సిగరెట్టు పీకయో నాకు బిల్లీ హారిసను బెలువక్తి యా నెను. ఈ వంతెనపై నా దురాత్ముడు గంట క్రిందట ప్రాయుండియుండును. అయిన, వాడెట్లో యెటు కేగెను?'

జూలియా కేమియు దోచక, పది పది నిమిషము లగు వికారము లెన్నియో హృదయమున జనించి, రేగుచుండ, పిచ్చిదానివలె నా వంతెనపై నిల్చి, క్రింద బారుచున్న నీట దృష్టి నుంచి, చా... ెగు మేడతో గలసి, యూహాపోహల దినములవంటి

యు నామె తోడనే యుండి పెరిగిన జూలియా, తన చెలి నెంతో ప్రేమించుచుండెను. మేరీ కూడ, తన బాల్య చెలి యగు జూలియాను పరిచారికవలె జూడక, పూర్వపు యభిమానము జూపుచు, నెల్ల విషయములు నామెతో జెప్పుచుండెను. జూలియా కడుం విశ్వాసముతో నామెవద్ద గొలువు జేయుచు, యజమానురాలి చిత్తవృత్తి ననుసరించి, వినయ విధేయతలతో మెసలుచుండెను.

వేకువ జామున వీచు పిల్ల వాయువులు, సంతోషమున నున్న జనుల కత్యంత హ్లాదకరములై యుండు ననుట నిజమే కాని, శోకాంబుధిని మునిగి యనుమాన తరంగములచే దరుమబడుచున్న జూలియా వంటి వారికి మాత్రము, ఆనంద దాయకములై యుండుటకు మారు, సంతాపకరములై యుండుననిన కేవలము స్వభావమే. అప్పుడే పొడమి, పూర్వ దిగ్భాగంబున నపూర్వకాంతితో ప్రజ్వరిల్లుచుండిన వేగు జుక్కం గాంచిన జూలియా కేలనో హృదయ తాప మధికమయ్యెను. క్రిందనున్న జలకముల దృష్టి నిగిడ్చి నిల్చుండిన జూలియా కష్టము నీటనే మునుగవలెనో కాని, యామె తటాలున, వెనుకకు వచ్చి 'మేరీ!' యని కెవ్వున యరచి, మూర్ఛిల్లి నేల జతికిల బడెను. ఆ కేక నాలించిన క్రేసి పరుగిడి వచ్చి, యామె నెత్తుకొని పదిలముగ మోటారులో బంపుకొని పెట్టెను.

'గ్రేసీ,—ఏమిది? ఆమె కేమైనది?' అనుచు హేమో ప్రశ్నించెను.

'నా కేమియు దెలియదు. 'మేరీ' యని మాత్ర మొక కేక వేసినది.' అని గ్రేసీ బదులు చెప్పుచు 'ఆమె మూర్ఛిల్లు

టకు గారణమేమై యుండునో కదా?—అచ్చటనే నిల్చి యుండెను'—అనుచు ముందు జూలియా నిలచిన చోటుకు జని క్రిందకు జూచెను. అంత వాడాతురతతో 'మేయో! ఇటు చూడుము!!—ఘోరము!!' అని తన వ్రేలితో నీటివైపు జూపెను.

* * * * *

విద్యుద్దీపము వెలుగున నే కన్యాలలామ ముఖబింబము గమనించునంత, రోలో తన సహజ ధైర్యము బాసి మనోనిశ్చలత్వము లేని వాడయ్యెనో—ఏ రామామణిని తన చిన్ననాటనుండియు గాఢానురాగముతో జూచుచు, యామెను రక్షించుటకై తానెట్టి శ్రమలకు నైన లక్ష్యపెట్టక సమయము వచ్చిన మృత్యుముఖమునైన నెదుర్కొన వెనుదీయడో—ఆ సుందరి మేరీ, హృదయ హీనుడగు బ్లాకీచే నీటబడవేయబడుట కన్నులార జూచి, యంతరాళమున నుద్భవించిన క్రోధ మోహశోక తాపముల నణపజాలక, రోలో చేతనున్న పిస్తోలును వెఱ్ఱి వానివలె గురి చూడకయే కాల్చి, కోటు దీసి యట బడవైచి, తటాలున వంతెనపై నుండి నీటగెం

బ్లాకీ తడవు సేయక వెంటనే రోలో తీసివేసిన కోటు నొకసారి జేబులలో బరీక్షించి, తనకు లాభకరములగు వస్తువు లందేమియు లేకుంటచే గాబోలు, మొగము చిట్లించుకొని కోపముతో కోటును నీటబారవైచి, రోలో యెక్కివచ్చిన తన సైకిలుపై నెక్కి చనెను.

'ఈత గొట్ట నేర్చియుండు' అనిన లోకోక్తిని సమగ్రముగ గ్రహించి కాబోలు, రోలో చిన్నప్పటినుండియు నాపని

శ్రీమమునందాసక్తి గలవాఁడై యుండెను. ఆ పల్లెలో జరుపు
కొనుచున్న దినములందు నాటున పడవ-పందెములలో నెంతయో
ప్రవీణత జూపి, యెల్లరిచే గొనియాడఁబడుచుండెడు
వాఁడు. విలాసార్థమై చిన్నప్పుడు నేర్చుకొనిన యీఁత, రోలో
కిప్పుడెంతయో పనికి వచ్చెను. నీట దుమికి, కొంత దనుక
నన్ని వైపుల వెదకి చూడ మేరీ వానికి దగిలెను; అంత రోలో
మోదముతో నామెను పట్టుకొని, యదివరకే యలసి యుం
టచే, అతి కష్టముతో నామెను తీరము జేర్ప యత్నించుచుండె
ను. కాని, కొన్ని గజముల దూరము ప్రయాసపడి యీదుకొని
వచ్చిన పిదప, వాని బడలిక యధికమై బలము తగ్గెను. అతి
కష్టముతో రోలో యెంత, సమీపముననే యున్న వంతెన
కంబము నొక దానిని పట్టుకొనెను.

అట్టియవస్థలో నున్న సమయముననే ఓస్రిసీ వంతెనపైనుండి
రోలోను చూచి మెరమోతతో 'త్వరపడుము' అనుచు బల్కె
ను. పోలీసు వారందరును పరుగెత్తి వారధి దాటి క్రిందకు దిగి
యొడ్డున నిలచిరి. వారివద్ద నొక పెద్దమోటు త్రాడుండినను
వేరై యుండెను. అట్టి యాధారము లేదు కావున నేమి చేయ
వలెనో యని వా రాలోచించిరి. ఆలస్య మొనరించినచో ప్రా
ణాపాయము గలుగ నున్నది. ఒడ్డున చిన్న తెప్ప లెట్టివియు
లే కుండెను. ఆ రేవుగురు గడపవలసిన యొక పెద్ద పడవయు,
తెడ్లును, మాత్రముండెను. అందరు నేకీభవించి యా పడవను
నీటిలోని కీడ్చిరి. పడవలో గూర్చొని, వారంత దమ శక్తి కొల
ఁది, పడవ గడపిరి. కొన్ని నిముసములలో వారు మేరీ రోలోల
సమీపించి, వా రిరువురను పడవలోనికి దెచ్చిరి.

'బ్రతుకు చెప్పుడా' యని శిరము చేదిన నాగంవరిలో ముక్కి యొక్క తెయే తెలివి దప్పి యుండెను. రోలో మిక్కిలి యన లసి, బలహీనుడై యుండు గసి పెట్టి కోసి పసుగుప సేగి, మా చాపులోనున్న ఆ పంచిలోనుండి యొక బ్రాందీ బుడ్డిని తెచ్చి, బలవంతముగా నోటిలో కదిరొంచెము త్రాగించెను. ఈ లోపున పోలీసువారును మేసి మోసుకొని పాతెను దగ్గరకి వచ్చిరి. ఉగ్రసేన భుజములు గట్టిగా బట్టుకొని రోలో మెల్లగ నడచెను.

మూర్ఛపోయి నేలపైబడియున్న జూలియా లేచి, మతి చెడిన దానివలె భయభ్రాంతులై నల్దిక్కుల జూచుచుండెను. పోలీసు వారింక పంతెనపై మోటారుకు గొంత దూరమున నుండగనే, యామె లేచి, క్రిందకు దిగి, దడ దడ ముందుకు వచ్చి, మేకిని సమీపించెను. స్మారకము దప్పియున్న మేకిని చూచిన తోడనే జూలియా భయుంపడి, గజ గజ వణక నాగెను.

ధైర్యము దెచ్చుకొని, నీరు నిమ్ముచున్న కన్నులతో, జూలియా ఉగ్రసేన వైపు దిరిగి, 'శ్రీమతీ!— మేకి జీవించి యున్నదా?' యని యాతురముతో ప్రశ్నించెను.

* * * * * *

తెల్లవారెను. చీకటిని క్షీణింపజేసి, దీపములను వెల్లం బాఱజేయుచు బ్రాగ్భూమినుద్భవించిన సాంధ్యరాగ మాకాశ వీథిని సింధూర కాంతితో నలంకరించెను. 'నిశాసతి' తన మర్మ క్రీడల నిరాఘాటముగ నెరవేర్ప నిచ్చగించి, 'కాంతనాథుని' సిదాప్రపాశమున బంధింపనుంకించెనేకాని, ఉవాకరుడా దుట్రి

గనుగొని క్రోధావేశుడై మొగ మెఱ్ఱ జేసి యామెపై దిరుగబడెను. నిద్రాప్రపంచ కారాగార బంధిత ప్రాణ రక్షణార్థము మార్తాండుం డరుదెంచి జీవులకు పునర్జీవన మొసంగుచుండెను.

ఒకదాని వెనుక నొకటిగా రెండు మోటారులును వడిగా పోవుచుండెను. ‘ట్రేసీ, ఆమె జీవించునని నీకు ధైర్యమున్నదా?’ అని జూలియా మరల ప్రశ్నించెను. ముందుబండిలో, మేరీ రోలోలు మాత్రమే యుండిరి. రోలో యామె నాడింబరీక్షించి, మామూలు విధమున నామెకు తెలివి దెప్పించుటకు తనకు దెలిసిన సాధనముల నెల్ల యత్నించుచుండెను. రెండవ బండిలో పోలీసు వా రందరును గూర్చుండిరి. ట్రేసీ బండి నడుపుచుండెను. పోలీసు వారెక్కి వచ్చిన మోటారులో నున్న పెట్రోలు డబ్బా ఖాళీ విడచిన మేరీ బండికి పనికి వచ్చెను.

మోటారులు పట్టణములోనుండి పోవుచుండ రోలో యొక చోట బండి నడుపు వానితో మోటారు నాపు మని యాజ్ఞాపించెను. రెండు బండ్లును నిలచెను. రోలో దిగి యొక యింటి వాకిట నిలచి, గంట నొక్కి తలుపు బిలచెను. ఆ యింటి గోడకు దగుల్పబడి యున్న బల్లపై “డాక్టర్ కెన్నీ” అని వ్రాయబడి యుండెను. లోనుండి కెన్నీ వచ్చి, రోలోను చూచి, యాశ్చర్యముతో ‘ఏమి?’ యను ప్రశ్నార్థకముగా కనుబొమలు పైకెత్తెను. మేరీ గూర్చి వానితో రోలో కొంత జెప్పి, యౌషధముల గొని రావలసినదని వేడెను.

అందరును రోలో ‘లేబొరేటరీ’ చేరుకొనిరి. కెన్నీ తనకు దెలిసిన సాధనముల నెల్ల జేయుచుండెను. మేరీ కనులపైన

రువ కుండెను. డాక్టరు మొగము దించి, కార్యము లేదని తల నూచెను. జూలియా యేడ్చుచు నొకచో గూర్చుండెను. మిస్ట్రీ బిక్కజచ్చి యొక కంబమునకు జేరబడి రెప్ప వాల్చక మేరీ వైపు జూచుచుండెను. కెన్నీ ప్రక్కనే, రోలో ప్రీసీలు నిల్చుని యుండిరి.

"కెన్నీ—ఆమె జీవించుట యసాధ్య మందువా? ఏ విధమునైన బ్రతికింప జాలవా?"

బదులు పలుకక, కెన్నీ పెదవి విరచెను. వాని ముఖము నిదానించుచు రోలో నిల్చెను.

కొంతసే పాలోచించి, నిరూపకుడు కెన్నీ నుద్దేశించి, "ఎలక్ట్రికల్ రీసుసిటేషన్ వలన లాభ ముండునా?" అని బొమలు ముడివడ, నడిగెను.

"లాభ మున్న నుండవచ్చును. కాని, నే నెవ్వడును యత్నించలేము" అని కెన్నీ యనెను. "అయినను, మన శక్తి కొలది యత్నించి చూచుట విధి! దైవాధీన మెట్లున్న నట్లు జరుగక మానదు."

ఇట్లు వా రాలోచించుకొనుచున్న సమయమున, సెక్రెటరీ రాస్, బిరబిర లోనికి దోసుకొనివచ్చెను. మేరీ చుట్టును మూగి యున్నవారి నొకసారి చూచి, సంగతి గ్రహించి, యాతురతతో డాక్టరు నుద్దేశించి,

"అయ్యో, ఆమెకు తెలివివచ్చినదా?" అని ప్రశ్నించెను.

మొగము పై కెత్తి చూచి, "ఇంకను రాలేదు. బ్రతుకునని నమ్మకము తోచకున్నది" అని కెన్నీ, మెల్లగ ననెను.

ఆ పలుకులు చెవిని పడగనే, రాస్ మొగము వైవర్ణ్యత

నొందెను. కన్నుల నశ్రులు క్రమ్మ దొడగెను. హృదయమున చెప్పరాని శోక దశాసల ముద్భవించెను. వాడంత రోలో వైపు దిరిగి, "రోలో, నీవును యిట్టి యధైర్యమే వహించుచున్నదా? యెట్లైన నామెను బ్రతికించు మార్గము లేదా? అయ్యో, యీమె మృతి నొందవలసినదేనా? దైవమా, నీ కామెపై నింత కనికరము లేదా?" అనుచు నొక బాలిక వలె గద్గదస్వరముతో బలుకుచు, మేను దీర్ఘముగ జూచుచు, కంట నీటి బిందువుల దుడుచుకొనుచుండెను.

రోలో, కొంతదనుక దీర్ఘాలోచనాపరవశుడై, కెన్నెరాసుల నుద్దేశించి, "ఆఖరు యత్నము గూడ చేసి చూచెదను" అని యనెను.

వల్లె యని కెన్నీ తల నూపెను. రాస్ సంతోషమును కనబరచి, "ఐన నామె బ్రతుకు మార్గ మున్నది!" అని యని రోలోను భుజముపై దట్టుచు, యేమో యనవాయి పువల నట్లు చేయక, తత్సమాన భావమునే తన విశాలనయనముల మూలమున వెలిబుచ్చి, "నిన్నెరిగినవా రందరును నీకు కృతజ్ఞులై యుందురుగదా!" యను తాత్పర్య దృష్టితో వానిని చూచుచుండెను.

ధైర్యము చేసి రోలో, ట్రిసీతో, "ఆ సామగ్రి నంతయు గొని తెమ్ము యత్నించి చూచెదను. అదియే యాఖరు తెరవు! ఎలెక్ట్రిక్ రిససిటేషన్ వలన నామె బ్రతుక వచ్చునని నా కేలొకో తట్టుచున్నది" అని పల్కెను.

ట్రిసీ, లోనుండి "కేటరీ" దెచ్చి, తీగెలను, యంత్రమును సరిచూచి, సర్వమును సిద్ధముచేసెను.

పాన్పుపై మేరీ వెలకిల బరుండ పెట్టబడి యుండెను. కంఠశ్రోణులకు దీగెల దగిల్చి, యంత్రమును నడుపుచు, నా విద్యుచ్ఛక్తి ప్రభావ మెట్లు పరిణమించునో యని, గొప్ప యాతురతతో నిదానించు చుండెను. అచ్చట నున్నవా రందరును రెప్పవేయక చూచుచుండిరి. డాక్టరు కెన్నీ, పాన్పుదరి నిల్చుండి మేరీ హస్తము బట్టుకొని, నాడి పరీక్షించుచుండెను. ట్రేసీ "మోటరును" కాపాడుచు, నిరూపకునికి వలయు సహాయ్యమును నెల్ల జేయుచుండెను.

నూతనపునకు, విద్యుచ్ఛక్తి ప్రభావ మొకప్పు డేమాయు తెలియకున్నను. కాలక్రమమున నిప్పు డిప్పుడు చాల యద్భుత విషయము లెరుక యగుచున్నవి. ఇరువదియవ శతాబ్దమున, కొందరు శాస్త్రజ్ఞులు విశేష శ్రమవలన నీ యద్భుతశక్తిం గూర్చి యనేక సంగతుల గనిపెట్టగలిగి, విద్యుచ్ఛక్తియే జీవ మని బోధించుచున్నారు. మన శరీరములోని రక్తనాడులే తీగెల వలె నీ శక్తిని ప్రసరింపజేయు ననియు, యీశక్తి మన లో వ్యాపించియుండుట వలననే మనము జీవించియున్నార మనియు, నది నశించుటయే మరణ మనియు, నది సరిగ్గ చాలక పోవుటయే వ్యాధిగ్రస్థతకు గారణ మనియు,—వేయేల, మన శరీరమే యొకవిద్యుచ్ఛక్తిప్రసరణయంత్ర మనియు, రక్తమాంస యుతమగు "బాటరీ" యనియు జెప్పుచున్నారు! రాగివంటి రెండు వివిధ లోహములదెచ్చి, హెచ్చుగ నీళ్లతో గలుపబడిన 'ఆసిడ్' ద్రావకములో నుంచి, యా లోహములకు రెండు తీగెల దగిలించి, వాటి చివరలను దగ్గర జేర్చి కలిపినచో, విద్యుచ్ఛక్తి యుద్భవించును. ఇట్టి శక్తియే మన శరీరములో నున్న

దనియు, దానినే మనము నాడిశక్తి యని యనుచున్నామనియు పెద్దల యభిప్రాయము. ఆకారణమున నిప్పుడు, విద్యుచ్ఛక్తినే మూలాధారముగ గైకొని, వైద్యులు దానిని సర్వరోగ నివారణ సంజీవి వలె నుపయోగించుచున్నారు. మన శరీరములోనే మాంసకండ ద్వారానైనను విద్యుచ్ఛక్తిని ప్రసరింప జేసినచో, నా కండరము వెంటనే యుబ్బి, పెద్దది యగుట గాని, లేక తగ్గి, చిన్నది యగుట కాని తటస్థించును. ఇందు మూలముననే గూనివంపు కూడ గుదర్చగలుగుట సాధ్య మగుచున్నది. శరీరమునందే భాగమునందైనను, రక్తము గూడు కట్టియున్నయెడల, నచ్చట "పాజిటివ్ పోల్"ను తగిలించినచో, విద్యుచ్ఛక్తి యచ్చటి రక్తమును పలుచనజేసి, యా ప్రదేశమునుండి దానిని దీసివేసి, "నెగటివ్ పోల్" తగల్చబడి యున్నచోట జేర్చును. ఇట్లే యనేక రీతుల మనము విద్యుచ్ఛక్తి ప్రభావమును ప్రత్యక్షముగ జూడగలుగుచున్నాము. యంత్రమూలమున నిట్టి యపూర్వ ప్రతిభావిశేషములు గల నాడిశక్తి (విద్యుచ్ఛక్తి)ని శరీరములోనికి బంపగలిగిన మానవుడు ప్రకృతిలోని యెట్టి విచిత్రముల నైన నెప్పుడైన యొకప్పుడు కనుగొన గలుగుటకు సమర్థుడే గదా!

రోలో యా విద్యుచ్ఛక్తి యంత్రము నుపయోగించుటకిదియే తొలిసారి. మొదటి ప్రయోగము మేరీపైనే జేయవలసి వచ్చినందున, నాయనయాతురతకు మేరలేకుండెను. తన యత్నము జయమందునో లేదో యను శంక గూడ గొట్లాడుచుండెను. కడుసాహసముతో నాయనయంత్రమును నడిపించుచుండెను.

అంత లేబొరేటరీలో నున్నవారి కందరకును కూడ నా

శ్చర్యము గొలుపునట్లు విద్యుచ్ఛక్తి ప్రభావమున గొన్ని నిముసముల పిదప మేరీ కన్నులను విచ్చెను.

"కెన్నీ! చూడుము—ఆమె కనురెప్ప లదరుచున్నవి!" అని రోలో పలుకుచు రెట్టింపు ధైర్యముతో యంత్రమును నడపుచు, విద్యుచ్ఛక్తినామె శరీరములోనికి బ్రసరింప జేయుచుండెను. శరీరము వేడెక్కె యాబాలిక గుండెయు యథావిధి నాడ దొడగెను కెన్నీ యచ్చెరువంది, క్షణముదనుక నేమియు నమ్మలేకుండెను. అంతయు గారడీవలె దోచుచుండెను.

తీగెలను వదల్చి, రోలో చిరునవ్వునవ్వి, "కెన్నీ—ఎలెక్ట్రికల్ రీససిటేషణ' ప్రభావము జూచితివా?" యనుచు, "ఇక నీ వౌషధముల నెక్కించి చికిత్స జేయుము, ప్రమాదము దాటినది" యని పల్కెను.

పిమ్మట మేరీ హస్తము నందుకొని నాడి పరీక్షించి, రోలో యామెవైపు జూచుచుండెను. మేరి చిరునగవుతో నాతని హస్తము బట్టుకొని, బలహీనతతో నదుముచు రెప్ప వాల్చక నిరూపకుని జూచుచు, కన్నులనెన్నియో భావముల వెలిబుచ్చెను.

# కోటీశుతనయ

## ఐదవ ప్రకరణము

## స్త్రీ హృదయము!

---

గీ. "సహజముగ మగవాఁడు పాషాణ హృదయుఁ;
డబ్జలోచనా సాహచర్యమునఁ గాని
వాని హృదయము మృదులతఁ బడయ; దమృత
సేకసంస్పర్శరహితాబ్జ కాంతమ్ము."

—కోకిల.

"ఎచ్చటి కేఁగియుండునో చెప్పఁగలవా?"

"నాకెట్లు తెలియును?"

నిమ్నవృత్తి ప్రభావమును నించుమించుగ మేఘశ్యా పుట్టిన చోటిని పుస్తకిలి యగునాటి సుధ్యాహ్నము, మోహనా యిరువురు భటులను వెంట దీసికొని, విలీ హూగాలు కేఁగి, టామీని ఖచ్చితిగ జేయు నుద్దేశముతో బిల్లీని పిలిచి, "టామీ యెచ్చట?" యని యడిగెను.

బిల్లీ—టామీ యెవరు?

మేఘో—టామీ యనువా డెవ్వఁడో యెఱుఁగవా? ఆ పేరు గలవా డెవ్వఁడును హోటేలునకు నిన్నటి దినమున వచ్చి యుండలేదా?

బిల్లీ—నాకు జ్ఞాపకమున్నంతవరకు అట్టివా డెవ్వఁడును లేదు.

మే—నీవు నిజమే పలుకుచున్నావా? పోనిమ్ము, నిన్న నడు రాత్రిమున నెవరైన నిచ్చటికి వచ్చిరా?

బి—నలుగు రైదుగురు వచ్చి యుండిరి.

మే—వారిని నీ వెరుగుదువు గదా?

బి—ఎరుగను.

మే—నేను నీ మాటను నమ్మ లేకున్నాను. వా రెంతవరకు నిచ్చట నుండిరి?

బి—పండ్రెండు గంటలవరకు నుండిరి. ఒకడు రాత్రియంతయు నుండ, నేను నిద్ర నేగెను. మిగిలినవా రెప్పుడేగిరో తెలియదు.

మేయో కొంచెము కోపగించుకొని, జవానులను పిలిచి, హోటేలు నంతయు వెదకి రావలసినదని యాజ్ఞాపించి, మరల ప్రశ్నింపసాగెను.

మే—వారిలో నెవ్వరైన రాత్రి యధికముగ ద్రాగుచుండిరా?

బి—అందరును మోతాదుగనే పుచ్చుకొనిరని నా నమ్మకము.

మే—అమాంబ కేవల మసత్యము. ఒకడు నిన్న తప్పత్రాగి యుండెను. నా కాసంగతి తెలుసును. వాడే టామీ. నీవు వాని నెరిగియు మరుగు పలుకుచున్నావు. నిజము చెప్పుము—లేనిచో, నీకును ముప్పు వచ్చును.

బి—నా కేమియు తెలియదు. రాత్రి వచ్చినవారిలో టామీ యనువా డెవ్వడును లేడు.

మే—పోనీ, వారల పేరుల జెప్పుదువా?

బి—అందు కభ్యంతర మేమి? (అనుచు నేదో యొక పద్దు పుస్తకమును దీసుకవచ్చి, చూచుకొని) నోక్సు, బ్రిక్ టాప్సన్—నెడ్ మొదలగువారు.

మే—పోనిమ్ము, అం దెవరికైన చెవు డున్నదా?

బి—లేదనియే నే ననుకొనుచున్నాను. రూఢిగ నా కేమియు
తెలియదు.

మే—వీ రందరును తరుచుగ నిచటికి వచ్చుచుందురా?

బి—లేదు.

మే—ఇంతకు ముం దెప్పుడైన వచ్చిరా?

బి—ఒకటి రెండు సార్లు వచ్చియుండిరి.

మే—సరియే, ఈసారి వా రిచ్చటి కెప్పుడయిన వచ్చుట తట
స్థించుచో, నాకు వెంటనే వర్తమాన మంపుదువా?

బి—తప్పక కబు రంపెదను.

మే—మరచితిని, నేటి వేకువజామున నొక స్త్రీగ నని యంటివి.
వా రెచ్చటి కేగియుండునో, చెప్పగలవా?

బి—నా కెట్లు తెలియును?

ఇంతలో జవానులు తిరిగివచ్చి హోటలు నంతయు వెదకినను వారికి గావలసినవాడు కానరాలేదని మేయోత్రో విన్నవించిరి. తన శ్రమ వ్యర్థ మాయెనని యిన్‌స్పెక్టరు చిరాకు పడుచు, చేయునది లేక, జవానుల దోడ్కొని హోటలునుండి మరలెను.

పోలీసువా రేగిన పిదప బిల్లి తనలో నవ్వుకొని, లోని కేగి, "నెల్లీ—నెల్లీ—" అని బిగ్గరగ పిలిచెను. ఆ పిలుపు విని, లోనుండి స్త్రీ యొకతె వచ్చి ముందు నిలిచెను. నెల్లీ ముప్పది యేండ్లకు మించిన వయసుగలది యయ్యుంగూడ యిరువది యేండ్ల జవ్వని వలె నగుపడును. కడచిన రాత్రి టాబీ వచ్చి భోజనమునకు గూర్చున్నప్పుడు గళాసుతో ముందు

వానికి బ్రాంది నొసగిన దీమెయే. సామాన్య స్త్రీల కన్న కొంచెము కురుచదయ్యె, సంపూర్ణ యంగసౌష్టవము కలిగిన నెల్లీ యందకత్తెలలో నెన్నదగు యువతికాని, కురూపికాదు. గోధుమవన్నె కలిగి, తఱుచైన నిడుపుగ బెరిగిన జుత్తును సొగసుగ గత్తిరించి, మీదకు నెత్తిపెట్టి, పన్నెలతో నుంగరముల కొప్పువలె నగుపడునట్లు సరి జేసి, గులాబీలతో నలంకరించుకొని, నెల్లీ తెలుపు గౌను ధరించి. ఊలుతో నగ మల్లిన మేజోడును చేత బట్టుకొని, చిరునవ్వుతో వచ్చి బిల్లీ యెదుట నిలబడెను.

"నెల్లీ, నీ వనినది నిజమే!"

"ఎట్లు తెలిసెను?"

"ఇప్పుడే పోలీసువారు వచ్చి పోయినారు."

"ఇంకను వానిని గూర్చి నా కేదో భయమే!"

"ఏమి? ఈసరికి టామీ స్టీమరు నెక్కియుండడా?"

*  *  *  *  *

నాటి యుదయము సుమారు సూర్యోదయ సమయమున రోజాబ్లాకీలు వారి స్వగృహ మగు 'రావెన్ రెస్టు' మందిరమున నొక గదిలో గూర్చుని సంభాషించుకొనుచుండిరి.

రో—నాథా, అంతకు దప్పు, వేరు తెర వేదియు గానరాలేదా? ఒక వేళ నామె స్మృతి నొందినచో నే మగును?

బ్లా—నీవలెనే, నేనును, చాలాసేపాలోచించితిని. మేకి కెట్టి హానియు గూడ జేయుటకు నాకు మనసొప్పలేదు. కాని యూ తరుణమున నిం కెట్లు తప్పించుకొనుటయో నాకు దెలియలేదు. ఆయుధపాణియై రోలో నా మీద

కు వచ్చుచుండెను. వంతెనపై నుండి క్రిందకు జూడ, జలచలనము చాల మందగమనమై యగుపడెను. వంతెన యెత్తుగలది కూడ కాదు. బాగుచేసిట జారవిడిచిన యెడల, సహాయ ముండదని తోచినది. అదియునుగాక, రోజా యామెను కాపాడుటకై నీట దుముకు నని, నాకు తెలుసును. ఆమె క్షేమముగ నుండదియు నిప్పుడు 'ఆసను' కు జనిన దెలియవచ్చును.

రో—నీవే మనుకొనిన ననుకొనుము కాని, నా కేలాకో యా బాలికపై నొకవిధ మగు మక్కువ కలదు. ఆమెను తలచికొనినపు డెల్ల నా హృదయము చలించి కరుణారస భరిత మగును. పాప మా ముగ్ధ కిప్పు డేమైనదో!

బ్లా—(నవ్వుచు, దన యర్ధాంగి నోరకనూపుల జూచుచు) నీ హృదయము చాల మెత్తనిది. నీ వొకనిపై దప్ప నన్యులపై నీ దయారస ముప్పొంగుచుండును!

రో—(చిరునవ్వుతో) హాస్యముకాదు. నిజముగనే యనుచున్నాను. పాప మామెపై నాకు చాల జాలి కలుగుచున్నది.

ఇట్లాలుమగ లిరువురును వాదించుకొనుచుండిన సమయమున నొక పురుషుడు వడి వడి వచ్చి, వాకిట నుండిన సేవకునిచే లోనికి గబురంపెను. గదిలోనికి రావలసినదని యనుజ్ఞనీయ, నా వచ్చినవాడు వెంటనే లోనికి వచ్చి, బ్లాకీ కెదురుగ నిలచెను. రోజా వాని నొకింత సేపు నిదానించి,

"టామీ, ఏమ ట్లగుపడుచున్నావు? చాల తొందర పనిపై వచ్చినట్లున్నావు! నీ యజమానురాలి కేమైనది?" అని యడిగెను.

టామీ—(త్రుళ్లిపడి) ఏమి? ఆమె కేమివచ్చినది? మేరీ మీ వద్ద లేదా?

బ్లాంకి—లేదు: చేతిక్కిన పక్షి యెగిరిపోయెను.

టా—(ఆశ్చర్యముతో క్షణముదనుక దన యజమానురాలగు బ్లాంకిని చూచి) అయిన, నాకు చాల ముప్పు రానున్న ది? ఆమె గృహమున నుండునుకదా యని, నేను తోట కిదివరకును పోలేదు. నేటితో నా మొయొద్ద కోలు వుండుట యంత మెుందును.

రోజా—ఏమి? ఇప్పుడు పోయి, యాలస్య మయినందుకు క్షమాపణ జెప్పుకొనుము.

టా—పురీనలన నా కేమియు భయములేదు. ఆమె చాల యమాయికురాలు!

రో—(నవ్వుచు) అటులనా? ఇప్పటికిని యీ బాలిక నిన్న బసిరుని గనే భావించుచున్నాడా?

టా—నాకు బ్రహ్మచము డని చూపెద యూ హూ.

బ్లా—టామీ, ఆమెవలన హాని లేకున్న నీ కింక భయమేల?

టా—నెల్లీ నా కొక సంగతి చెప్పినది. పోలుల నే నేమియు లక్ష్యము చేయలేదు. కాని యిప్పుడది నిజమని విశద మగుటచే భయ మగుచున్నది. నిన్నరాత్రి యెవడో నావద్ద చాలసేపు గూర్చుండి ముచ్చటించెనట. నాకు నిద్రవచ్చినప్పుడు వాడు నా జేబులోనుండి యేమో సంగ్రహించినటుల నెల్లీ యనుమానించినది.

బ్లా—హైవిలాసమువ్రాసి నీ కొక కార్డు నొసగితిని. అది యేది?

టా—నావద్ద లేదు. అదియే వాని చేతిలో బడినది.

బ్లా—(కొంచెమునే పాలోచించి, యేదో తనలో సణుగుకొనుచు) సరియే; అటులైన, నిన్నా ట్రేసీ కనిపెట్టియుండెను. నిన్నటి రాత్రి హోటేలువద్ద నిన్ను గలసికొనినవ్వాడు, చీకటిలో చెట్లనీడను నా కెవడో యొక పురుషుడు తచ్చాడుచుండినటుల శంక పుట్టెను. వాడే ట్రేసీ యైయుండనోపును.

టా—అయిన నా కిప్పుడు తెరు వేది?

బ్లా—అన్నట్లు, నేడు యింకొక గంటన్నర లోపున నొక స్టీమరు ప్రయాణ మగుటకు సిద్ధముగ నున్నది. ఒక వారము దినములైన నీ వీ యూరినుండి వే రెచ్చటికైన నేగుము. ఈలోపున నీకు నే నన్ని విషయములను తెలియ జేతును. ఆపిమ్మట నీవు నా కొక ముఖ్యకార్యము జేయవలసియున్నది. నా సలహా యిదియే! లేకున్న నీకు శిక్ష తప్పదు. హొమ్ము; నీకు వలయు ద్రవ్యము రోజా యిచ్చును. తీసికొని వెంటనే చనుము. (అనుచు రోజా వైపు దిరిగి, యామె కేమో చెప్పి) ప్రియే, నాకు వేళ మించిపోవుచున్నది. మేక్ సంగతి యేమైనదో కూడ దెలిసికొనవలెను. ఆఫీసును యింకొక యరగంటలో జేరవలెను (అనుచు దుస్తుల మార్చుకొనుటకు వేరొక గదిలోని కేగెను.

* * * * *

నాటి సాయంత్రము రోలా, మేక్, జాలియాలు ముువ్వురును 'లాలీ మంది' రోద్యానమున నొక పూం పొద వ

వేయబడిన చలువరాతి కుర్చీలపై సుఖాసీనులై ముచ్చటలాడుకొనుచుండిరి. మేరీ కూర్చుని యుండిన పీఠమున మెత్తని దిండ్లు వేయబడియుండెను. ఆమెకు నీటిగండము దాటి, యింక నింకుగనొక దినమైన కాలేదు; కావున నా బాలిక యింకను తన యెప్పటి యారోగ్యస్థితికి రాలేదు. అందుచే నామె దిండ్లపై నొత్తిగిలి కూర్చుండెను: కాని, వ్యాధిగ్రస్తయై బలహీనను గా నున్నటుల గానరాలేదు. మురియించి వీచుచున్న పిల్లవాయువుల నవ్వడప్పును పొగడుచు, చేతి కందుకొనివచ్చిన పొదరింటి చిగురుటాకుల విలాసార్థము కోసి యాడుకొనుచు, సంభాషణలో నవ్వులాట మాట లేవేని వెలువడిన, నందరును యుప్పెనగా నవ్వుచు, వారా యారామమున చాలసేపు వరకు గాలసూపన మొనర్చిరి. మేరీకోర్కోల కన్న, జూలియా యుత్సాహ మెక్కుడుగ నుండెను. ముగ్గురును తరుణవయస్కులు—యవ్వనులు—లేబ్రాయులు—తలిదండ్రులు లేని యనాథలు—అవివాహితలు—మిత్రులు. కాలము మిక్కిలి యనుకూలముగ నుండెను. సంధ్యాసమయము. మబ్బు లేని యాకసము. మెల్లగ వీచు గాలి. శోభావంతమగు సుందరోద్యానము. కావున వారొక విషయమై కాని, యొక యుద్దేశముతోగాని మాట్లాడుకొనుచుండుట లేదు. వారి సంభాషణ క్షణమునకొక విధముగా మారుచుండెను. మంచుపై జారునట్లు పరుగిడుచుండెను; ఆటంకము లేదు—నిలకడ లేదు. స్వేచ్ఛగా, సంతోషముతో నా ముగ్గురును తమ యిచ్చ వచ్చిన రీతి విచ్చలవిడి ముచ్చటించుకొనుచుండిరి.

కొంతసేపటి కచ్చటికి సెక్రెటరి రాస్ వచ్చి, "ఆఫీసు

భాగట్టా"ల చేవ్రూ మేరీ నడిగి, కనుగొని, కొన్ని కాగితముల పై నా యుచిద సంతకములు దీసికొని, యాఫీసు ముగించి, స్వగృహమున కేగుటకు సెలవు దీసికొనెను.

"రాస్, నీ దేహములో నస్వస్థతగా నున్నదా యేమి? నిద్దుర లేనివాని వలె నీ కన్నులు లోతుకు బోయి కళకాంతులు లేక యున్నవి." అని సెక్రెటరీని చూచుచు రోలో మెల్లగ బలికెను.

"నా దేహారోగ్య మేలనోచెడు చున్నది. రాత్రి నిద్దుర పట్టకున్నది" అని రాస్ నవ్వుచు పల్కెను.

"ఆఫీసు పని యెక్కువగానున్నది కాబోలు; పగలెల్ల నిచ్చట నె యుండును. అందుకు తోడు నా స్వంత చిక్కులాయనను కలవర బెట్టుచున్నవి. పాపము! ఆఫీసులో నుండలేక, నాకు వాటిల్లిన యవాయమును విని లేబారేటరీకి పరిగెత్తి వచ్చెను!" అని మేరీ యనెను.

"ఉదయమున కదూ?—అవును. అప్పటి కింక విద్యుచ్ఛక్తి యంత్రమును యత్నించలేదు. నిజముగ రాస్ యాతురత చాల యధికముగ నుండెను. ఆడుదానివలె నిన్ను జూచి కన్నుల నీరు దెచ్చుకొనెను. ఉద్యోగికిని, అధికారికిని యట్టి సంబంధ మున్నకదా మెప్పు!" అని రోలో పల్కెను.

"రాస్, ఇంటికి బోవుటకు నీ కాలస్య మగుచున్నది కాబోలు? నీ విక వెళ్లవచ్చును—" అని మేరీ సెల వొసగెను.

జూలియా యెవరితోడను మాటలాడక, కొంతవనుక నస్తమించుచుండిన సూర్యుని జూచుచు, గూర్చుండెను. అంత మేరీ యామె నుద్దేశించి, "చెలీ జూలీయా, తదేక ధ్యానము

తోన క్లేము కనిపెట్టుచున్నావు?" అని యడిగెను. మేసీ వైపు దిరిగి యా చెలికత్తె పక్కున నవ్వి, "ఏమియును లే"దని తల నూచెను.

మేసీ యంతట రోలో వైపు దిరిగి, "నీ 'జూనియరు' నెటకు బంపితివి? ట్రిసీ కానరాకుండుట జూలియా కేమియు మనస్కరించకున్నది" అని చిరునవ్వుతో ననెను.

"చెలీ, ఏమంటివి? ఇట్టి పరియాచకము లేల యాడెదవు? నాకు ట్రిసీపై నేల—"

అని యింక యేమో యనబోవుచుండ, మేసీ నవ్వి "పో నిమ్ము; జూలియా, అయిన నీ కా కోప మేల?" అనెను.

ఒకరి నొకరు చూచుకొని యా బాలికలు పక్కున నవ్విరి. రోలో లేచి నిలువబడెను.

"నా కొక చిన్న పని యున్నది. నే బోవలెను. ట్రిసీ నా కొరకై యిచ్చటికి వచ్చినయెడల, నాయింటికి బంపుము. ఇంటి వద్ద కూడ నేను లేకున్నచో, నా లేబొరేటరిలో నుండునని చెప్పుము" అని మేసీతో నని, "క్షమింపుము, అవసర మగు పని యున్నది. లేకున్న, నా కిచ్చట గూర్చుండుట చేదు కాదు."

ఇటు పలుకుచు, మందస్మితవదనారవిందయై తన వైపు విదానించుచుండిన యా యరవిందలోచన నొక్కసారి తేరిపార జూచి, తనవైపు జాపబడిన యామె కరకమలము నందుకొని, మెల్లగ నదిమి, యొక్కసారి చిరునవ్వు నవ్వి, "సెలవు" అని పలికి వెనుదిరిగి రోలో యరుగుచుండెను.

* * * * *

విలువగల యుడుపుల దొడుగుకొని, యొక చక్కని యుంగరమును జేబులో నుంచుకొని, బంగరుపోచీ వాచీ చేతికి గట్టుకొని, సుగంధపరిమళ ద్రావకముల జే రుమాలుపై బోసికొని' పంట్లాము జేబులో గొన్ని 'బాంకునోటు' ల నిమిడ్చి, చేబెత్తము నిటు నటు నాడించుచు, యవ్వన సూచకముగా నంకురించుచుండిన నూనూగు మీసముపై జేయి వేసి తదేకధ్యానముతో దువ్వుకొనుచు, నొకానొక యువకుడు మెల్లగ నడచుచు, నాటి సంధ్యవేళ బిల్లీ హోటేలు వైపు జనుచుండెను. సుమా రిరువదియైదేండ్లకు పైబడని తరుణప్రాయుడగు యా పురుషుడు మిక్కిలి చక్కనివాడై, చపలచిత్తలగు జవ్వనుల కన్నుల కొక భూలోక మన్మథుని వలె గన్పట్టుచుండెను.

బిల్లీ హోటేలు జొచ్చి, యా యందకాడు తనకు వలయు నిమ్మరసపర్బత్తు నొక గ్లాసు ద్రాగి, యచ్చటివారితో నొకింత దనుక గుశల సంభాషణ జేసి, బిల్లీతో చాలసేపటివరకును మాట్లాడుచుండెను. అప్పుడు బిల్లీ నిజ సతి యగు నెల్లీ ప్రవేశించి, వానివైపే దృష్టి నిగిడ్చి చూచుచు నిలచెను. బిల్లీ, యా పురుషుని కంత, నెల్లి కెరుక జేయుచుండ, యింతలో నెవరో వచ్చి వానికొఱకై చావడిలో గూర్చుని యున్నారని తెలియరాగ, 'నిప్పుడే వచ్చెద' నని దెల్పి బిల్లీ గది వీడి వెలుపలికేగెను.

నెల్లీని చూచి నవ్వుచు నా పురుషుడు కూర్చొన వలసినదని వేడ, నామెయు వానితో ముచ్చటింప గుతూహల పడుచుంటచే, నొక యాసనముపై జతికిల బడి ముసిముసిగా నగజొచ్చెను.

బిల్లీ చాలసేపటి వరకును మరల నా గదిలోనికి రాలేదు. హోటలునకువచ్చిన పరిచితులతో గాలక్షేపము జేయుచు, వీరి మాటయే మరచెను.

అట్టిటు లోకింత దనుక మాటలాడుకొనిన పిదప, నెల్లీ యా నూతన పురుషునితో క్రొత్తదనము వదలి, చిరకాల పరిచయము గలవానితో పగిది, ముచ్చటింపదొడగెను.

"ఛార్లెస్, నీపరిచయము కలుగుట నాకు చాల యానందము నిచ్చుచున్నది" అని నెల్లీ యాయువకుని నుద్దేశించిపలికెను.

"సుందరీమణీ. నీవంటి యందకత్తెను చూచు భాగ్యము లభించినందువలన నే నెంత సంతసించుచున్నానో నీ వెరుగవు. నేడు నిజముగ నాకు సుదినము. నే నెప్పుడు నింత యాహ్లాదపరవశత నెరుగను" అని మోహాదృష్టుల నామెపై బరపుచు ఛార్లెస్ చేరబడి కూర్చునెను.

చపలచిత్త యగు నెల్లీ వేగిరపాటు తీవ్రమై యుండెను. తన యందము నొక సుందరపురుషుడు నేర్పుమై బొగడుచున్నాడని గ్రహించి, నెల్లీ లోలోన తన రూపురేఖావిలాసముల కెంతయు గర్వించుచు, మైమరచి, ఛార్లెస్ తో సరస సల్లాపము లాడ మొదలుపెట్టెను. వానికి మాత్రి మేలనో యామె కుండిన వేగిరపాటు లే కుండెను. సమయోచితపు మాటల నాడుచు, నామెతో గలసి నవ్వుచుండెనే కాని, వా డొకింతయు జలింపకుండెను. నేర్పుతో నెల్లీ చూపెట్టుచుండిన ప్రేమచిహ్నములను మాత్రము వా డేమియు దిరస్కరించ లేదు. హెచ్చరిక జేయుచునే, ముచ్చటించుచుండెను. వా డేమైన యవ్వనరాగము వెలిబుచ్చునేమో యని నెల్లీ నిరీక్షించుచుండెనే కాని,

ద్వేషమేమియు బయలుపడ కుండెను! ఒకరి నొకరెరిగి యింక గంటయైన కాలేదు. అంతలోనే, వారి పరిచయము పరిపక్వ మంది, స్నేహముగ పరిణమించెను. కాని, యింక నన్యోన్యాను బంధ ప్రేమముగా మారలేదు.

* * * * *

రో[illegible]నివాస గృహమున చాల రాత్రి వరకును, రక్షక భటాధ్యక్షు, నిరూపకు లిరువురును వివిధ విషయముల గూర్చి మాటలాడుకొని, లాలీ మందిరమున నిన్న యల్లరుల జేయుచుండిన హంతకు డెవడై యుండునో యని యాలోచించుకొనుచు, వానిని బట్టుకొను మార్గముల జర్చించుకొనుచుండిరి.

మే—టామీ నేడు పనికి రాకుంట కదియే కారణ మందువా?

రో—మరేమి? ఈ యూరిలోనే యుండడని నా యభిప్రాయము. వాని కెట్లో యాచోకీ తెలిసినది. తోడనే పలాయితుడైనట్లు తోచుచున్నది.

మే—అంతియ కావలెను. వేరుగా తలచుటకవకాశము లేకున్నది. ఈ చుట్టు ప్రక్కల నెక్కడను లేడనుట నిశ్చయము. అన్ని చోట్లను వెదకించితిని.

రో—బిల్లీ హారొటేలుపై నొక కన్ను వేసి యుండుట యెందులకైన మంచిది. బిల్లీకి కొంత తెలిసి యుండవచ్చును.

మే—అవును. బిల్లీ నడవడిక నాకును, అనుమానాస్పదముగనే యగుపడినది. రోలో, అట్లయిన టామీ నిజముగా దోషి యనియే నీ యభిప్రాయమా?

రో—అందు కభ్యంతరమేమి? స్వయముగ వాడేమియు జేయ లేకున్నను—చేయకున్నను—వాడీ కుట్రలో జేరి యున్నాడని మాత్రము రూఢిగ దెలియంగలను.

మే—(ఆలోచించుచు) ఓ స్వామీ యెంత యమాయకుని వలె ప్రవర్తించుచుండెను! తొలుత నీకు వానిపై గొంచెమైన ననుమాన ముండెను. కాని, నాకేమియు లేకుండెను. వాడు నిర్దోషియనియే వానింజూచి నే ననుకొనుచుంటిని.

రో—అటు లగుపడువారే, యెంత పనికైన వెనుదీయరు.

* * * * * *

లాలీ గారి యాకస్మిక మరణ వార్త వార్తా పత్రికలలో బ్రచురింప బడుటయే గాక, మేరీ సంతకముతో లేఖల మూలమున బంధు మిత్రుల కెల్లరకును తెలియ జేయబడ, నందరును "పరామరిక" యుత్తరముల వ్రాసి, మేరీ నోదార్చుచుండిరి. పట్టణమునకు సమీపమున నుండువారు స్వయముగ వచ్చి యా బాలికను చూచుచుండిరి.

రోలో సెలవు దీసికొని, యానంద మందిరా రామము వీడ్కొనిన పిదప, నొక యరగంట దనుక జాలిచూ మేరీ లా పూదోటనే కాలము బుచ్చి, పిమ్మట గృహము లోని కేగిరి. కెన్నీ యప్పుడే వచ్చి, మేరీని చూచి, రాగెను.

అప్పు డొక సేవకుడు మేడ మీదకు వచ్చి, యెవరో బందుగులు వచ్చియున్నారని మనవి చేసెను. తోడనే మేరీ లేచి, వారి నెదుర్కొనుటకు సిద్ధపడుచు, నా వచ్చిన వారిని మేడపైకి దీసికొని రావలసినదని సేవకుని కాజ్ఞాపించెను.

ఇంకొక యైదు నిముసములలో మేరీ తన మేనత్త యగు “పాలీన్” కౌగిట బడి యేడ్వదొడగెను. బాలిక నోదార్చుచు, పాలీన్, కంట నీరు దెచ్చుకొని, తా గూడ దుఃఖిత యయ్యెను. వీ రిద్దరిని చూచి “సోఫియా” బిక్క జచ్చి, కొంచెము దూరముగ నిలచెను. “పీటరు” సామానుల సరిచూచుచుండెను. సోఫియా పీటరు లిరువురును పాలీన్ బిడ్డలు. సోఫియా యొక పదునాల్గేండ్ల చక్కని బాలిక. పీటరు ముప్పది యేండ్ల యువకుడు—‘పార్లమెంటు మెంబరు’ వాని కింకను పెండ్లి కాలేదు !

రాత్రి భోజనములు ముగిసిన పిదప, మేరీ తన బంధువులతో గొంత సేపు లోకాభి రామాయణము ముచ్చటించి, వారివద్ద సెలవు దీసికొని, తన శయనా గారము జొచ్చెను. పాలీన్ సోఫియాలు కూడ రెయిలు ప్రయాణపు టలసటచే వేగముగనే నిద్రల జేరిరి. పీటరు మాత్రము చాల రాత్రిదనుక మేలుకొని యుండి, కొంత సే పేదో పత్రిక జదివి, యటుపై దన పడక గది జొచ్చి, యేమో యాలోచించుచు, నొక కుర్చీపై గూరుచుండెను.

పీటర్ చాల కాలము నుండియు మేరీపై [illegible]గాని వలపు గలిగి యుండెను. ఆ బాలిక గూడ వాని నభిమానముతో చిలకించుచుండెను. కాని ప్రేమించలేకుండెను. ఒకప్పుడు పీటరు ధైర్యముచేసి, బాలికతో [illegible]మై ప్రస్తావించెను. ఆ వృద్ధు డేలకో తన ముద్దు [illegible] ! [illegible]కీయ సమ్మతించలేదు. సాహసించి పీటరు [illegible] నెన్నడును కదపి చూడలేదు. ఆ ముగ్ధ రోలోపై దన మానసము నిల్పియున్నదని పీటరుకు

గూడ దెలియును. ఆ కారణమున పీటర్, రోలో నొక వైరిగా జూచుచుండెను. రోలో నామె యెరుగ కుండినచో, పీటరు నవశ్యము పెండ్లియాడి యుండును కదా యని వా డూహించుకొనుచుండును. ఒక నిరుపమాన సొగసుందనము గల గుణనిధి యగు కన్యకామణి రోలో మూలమున తనకు జిక్కకున్నది గదా యని, పీటరు నిరూపకునిపై గినుక వహించి యుండెను. పాప మా సంగతి రోలో కణుమాత్రమును దెలియకుండెను.

నాటి రాత్రి మేకీని చూచి, యామె లావణ్యమున కచ్చరువడి, యా ముద్దుగుమ్మ యెటులైన దనకు లభించునా యని పీటరు వే విధముల దనలో నాలోచించుకొన దొడగెను. మేకీ వంటి సుందరీమణి యెట్టి ధీర చిత్తునైన జలింప జేయుగల దనిన వింతకాదు. సామాన్యపురుషు డగు పీటరు, సుందరిపై గన్ను వేయుటలో యాశ్చర్యము లేదు. వరుసకు మేకీ వానికి మరదలు! దగ్గర చుట్టము. అందమైన పిల్ల. తలిదండ్రులు లేని యనాథ. పీటరు కూడ దరిద్రుడు కాడు. విశేష ధనవంతుడు, విజ్ఞానవంతుడు. కన్ను, ముక్కు తీరు గలవాడు. మేకీ తన్ను భర్తగా నేలుకొనిన, పీటర్ జన్మమున నింక నెరవేరని కోర్కెలుండబోవు! ఆ బాలికను చూచిన దాదిగా, పీటరు మన్మథ వికారుడై, యోర్వలేని తాపమున బడి, పడకగదిలో పిచ్చివాని వలె నేదో యాలోచించుచు గూరుచుండెను.

వల పొక తాపకారి యగు యానందము—ఆనందదాయక మగు తాపము. ఆరాగ మొక యుడుకు మిఠాయి వంటిది. నోట బెట్టుకొనినచో నాలుక కాలి, చురుకును—కాని రుచ్యమై మధురముగ నుండును. అది యానందమ్మున ముంచి,

హాఘాఘ్రి నోల లాడించును—లేదా, తాప దవానలమున గాల్చి, వేధించి తహతహ లాడించును.

పీటర్ కన్నులకు మేరీ మోహనాకారము దక్క వేరే దియు గానరాకుండెను. కొంతసేపైన పడక పరుపుపై నాతడు మేను వాల్చెనే కాని, మైమరచి నిద్రింపలేకుండెను. కలలలో గూడ నా ముగ్ధ రూపమే గానవచ్చుచుండెను. అడుగడుగు నకు వానికి నిద్రాభంగ మగుచుండెను. కలనుండి త్రుళ్ళిపడి లేచి, గదిలో దా నొక్కడే యున్నట్లు విశదముగా నున్న రని వేడి నిట్టూర్పు పుచ్చుచుండును. నిద్దురలో కూడ నామె నామమే స్మరించుచు, "మేరీ" యని పలవరించుచుండును.

# కోటీశుతనయ

## ఆఱవ ప్రకరణము

### " తుపాను "

---

"The sea is the largest of all cemeteries, & its slumberers sleep without monuments... .....The same waves roll over all, the same requiem by the minstrelsy of the ocean is sung to their honour..... there, unmarked, the weak & the powerful, the plumed & the unhonoured, will sleep on until awakened by the same trump, when the sea shall give up its dead." *Mantell.*

బ్లాకీ రోజా లిరువురును టేబిలు దరి ప్రాతఃకాల ఫలాహారమునకు గూర్చుండిరి. బ్లాకీప్రక్క నొక కుర్చీపై "కరాలీ" తోక ముడుచుకొని కూర్చుండి. యెవ్వియో వికార చేష్టల జేయుచుండెను. "కరాలీ", బ్లాకీ పెంచిన యొక పెద్ద జాతి కోతి. బ్లాకీ, నాటి యుదయమే వచ్చిన యొక వార్తా పత్రికను విప్పి, చదువుకొను చుండెను. భార్యాభర్తలకు వలయు పదార్థముల నన్నిటిని టేబిలుపై నుంచి వైచి, సేవకుడు వెనుకటి యింటిలోనికి బోయెను. రోజా యొక గ్లాసులో మగనికై వేడి కాఫీ బోసి చెమ్చాతో కొంచము చక్కెరనందు గలుపు చుండెను. పత్రిక చదువుచు, నందొక విషయమును జూచి, బ్లాకీ తుళ్ళి

క్షిపడి 'అన్నా' ఎంత ప్రమాదము వచ్చినది!' అని యాలోచించుచు ననెను. భర్త పల్కుల నాలించి, రోజా గిన్నె నందిచ్చుచు, ప్రశ్నార్థకముగ గన్నులనెత్తి 'ఏమి జరిగినది?' అని యడిగి, బ్లాక హస్తముల నుండి పత్రిక నందుకొనెను. నల్లని పెద్ద యక్షరములతో ముద్రితమై, యా పత్రికయం దొక విషయ మిట్లుండెను.

> **'తుఫాను నష్టము'**
>
> కెప్టెన్ జేమ్స్ హూకర్ గారి యాధిక్యతక్రింద 'తుఫాను' అను యోడ నడి సముద్రమున దగులబడి నశించినది. ప్రయాణీకు లందరును చనిపోయి రని తెలియవచ్చినందుకు చింతిల్లుచున్నారము.........

రోజా యీ వార్త జదివి, భర్తవైపు జూచెను. బ్లాక్ చింతాక్రాంతుడై శిరము దించి, యాలోచించుచుండెను. మగని విచారము గని, రోజా, "నాథా! వాడు మరణించె నను దూఢివార్త తెలియక నే, యేల చింతింపవలయును? తప్పించుకొని వాడు బ్రతుక కూడదా?" అని సమాధానము చెప్పెను.

"రోజా, నీ కేటి వెర్రి?... అందరును చచ్చిన వెనుక వా డొక్కడు జీవించు టెట్లు? అయ్యో! వానిపై నెంతయాశ నెలకొల్పి యుంటిని? నేటికి నా యత్నము లన్నియు వ్యర్థమాయె ననియే కదా యూహించవలయును? పాడుదైవ మామరు నేల ధ్వంసము చేయవలెను? నే దలపెట్టిన కార్యముల

కన్నిటికిని కూడ నేపో విఘ్నములు కలుగుచునే యున్నవి... ........కాని తుద కే మగునో చూచెదగాక!” అని తల పంకించి, పిడికిలితో టేబిలుపై దట్టుచు, బ్లాకీ తనలో నేమో నిశ్చయించుకొనెను.

అప్పుడు వాని ముఖ లక్షణముల గమనించుటకు, రోజా కూడ భయపడెను. తన నాథు డమిత క్రోధావేశుడై యుం టంగని యెదురాడిన నేమి కోపగించునో యని యేమియు మాటాడక యామె శిరము వంచి యూరకుండెను.

తన యాసనమునుండి క్రిందకు దుమికి, “కూలీ” దూర ముగ జని, భయముతో యజమానునివైపు జూచుచుండెను.

“ఇటుపై కరుణ వహించుట కూడదు. హృదయమా! ఇకగఠినత బూనుము. నాకార్యమునకింక నడ్డు వచ్చువా రెవ రుందురో చూచెదగాక!” అనుచు బ్లాకీ తనలో నేమేమో శపథముల జేసికొని, నిజపతి వైపు దిరిగి “రోజా! నీ వేమియు నాటంకముల జెప్పకుము. కొలదిదినములవరకును నేనొక రాక్ష సుడనే యనుకొనుము. నీ పెరిగిన బ్లాకీ ననుకొనకుము. నా యూహ లన్నియు రక్తసంయుక్తమై యున్నవి! ఎదురు జెప్పిన యెడల, నా మాటలిటుపై జురకత్తులవలె వాడిగా నుండవలసి వచ్చును. నొచ్చుకొనకుము.”

అని తీవ్రముగ ననుచు, నేమియు భుజింపక, కొంచె ము కాఫీ మాత్రము త్రాగి, బ్లాకీ దుస్తుల దొడుగుకొని, గృ హము వీడి చనెను.

బ్లాకీ వెడలిన పిమ్మట, రోజా వార్తా పత్రికలోని విష యము నింకొక సారి చదివి, కొలదిగ గుడిచి, ఛాకొలేట్ త్రా

గి, మెల్ల మెల్లగ నడచుచు, తన గదిలోనికి బోయి, యొక సోఫాపై జేరబడి, యేమో యాలోచించుచుండెను.

“ఏమిది? నిన్నటి యుదయము కదా వాడు 'తుపాను' నెక్కెను? అప్పుడే యాస్టీమరు తగుల బడినట్లు వార్త రావలెనా? నిన్న సాయంత్రమే నిప్పంటుకొనెనా? దైవకృతము లొక్కొక్కప్పు డెంత విపరీతములై యుండును! ఇక, తన పని పూర్తి యగువరకును శ్లాకీ నామాటలు బాటించువాడు కాదు. నేనేమి చేయగలను? కానున్నది కాకమానదు. విధివశ మెట్లున్న నట్లు జరుగును!”

* * * * *

మానవునకు వాటిల్లు కష్టము లన్నియును, వాని యజాగ్రత వలననో, జ్ఞాన విహీనతనో, అనుభవము చాలకనో, కలుగు చున్నవి. తోక బట్టి యీడ్వఁబూన్నచో, గుఱ్ఱము మూతిపై దన్నును; పట్టు రేపకున్నచో కందిరీగలు పైబడి కుట్టవు. తెలివిమాలినతనమునకు గూడ ప్రాయశ్చిత్త మవసరమై యున్నట్లున్నది! మన మొనర్చు యెట్టి పనికైనను, కార్యఫల మొకటియున్నది. అది పదార్థమునంటిన నీడవలె, వెన్వెంటనే వచ్చుచుండును. కొన్ని వేళలయం దది యదృశ్య భంగి నుండ వచ్చును. మరికొన్ని సమయములయం దది వికృతరూపము గూడ దాల్ప వచ్చును! ఒక డొక పామును కొట్టబోవు తరి దెబ్బ తప్పను—అప్పుడు సర్పము వానిపై దిరుగ బడ వచ్చును. ఒక డొక చిలుకపై ముచ్చట కొలదియు, దానిం దెచ్చి యొక పంజరమున నుంచును—ఆహారము బెట్ట దలువు

దీయు తరి నా పిట్ట పై కెగిరి పోవచ్చును. ఒక్కొక్కప్పుడు మానవు డొన ర్చు పనులతో వాని యుద్దేశమున కెట్టి సంబంధ మునుండదు. వాని తలపును బట్టి కార్యఫలము రాబోదు. అట్లు, సత్కార్యము లొకప్పు డపజయము నొందవచ్చును; దుష్కృత్యముల వలన లాభము కూడ కలుగ వచ్చును. కావుననే, 'తా నొకటి తలప దైవ మొకటి తలచు'నను లోకోక్తి పుట్టినది. కాని, నిప్పులేక పొగ పుట్టనట్లు, మానవు డేదో యొక యవక తవక పని చేయునిదే, యెట్టి యాపదయు రాకూడదని కొందరి యభిప్రాయము. ఒక డొక తప్పు జేయును— తత్కార్యఫ లము నొకానొకప్పుడు వా డనుభవించక, యింకొక డనుభవించవలసి వచ్చును. కావుననే, "తండ్రిపాపము పిల్లల జుట్టుకొను" నను సామెత వాడుకలో నున్నది. అది న్యాయమా, కాదా, యని విచారించుట కిప్పు డవసరము లేదు. తుంటరి యొక డొక కుక్కను కొట్టుటకు రాయి ఱువ్వ నప్పు డది, మార్గమున చనుచుండిన వేరొకనికి తగుల వచ్చును. "ఎంజిన్ డ్రైవరు" చేయు పొరపాటు వలన రెయిలు బండిలో నున్న ప్రయాణీకు లందరకును, అపాయము కలుగ వచ్చును. వేరు లేక వృక్షము నిలువనట్లుగా, ప్రపంచమున కావచ్చు దుస్థితులకును, దురవస్థలకును—అన్నిటికిని కూడ మూల కారణ మాత్రము, మనుష్యుని యజ్ఞాన ప్రతిభావిశేషమే! అ[illegible]కము లేల పుట్టవలెను? అగ్నిపర్వతము లుద్భవించు[illegible]కుము? వరదలు కొట్టుకొని రా నిమిత్త మేము [illegible] [illegible]ధుగ వచ్చును. ఇవన్ని

ది

ర

లక్షణము. ముసురులో దడియుట యన్ననో, అది మానవుని తెలివి హీనత. ఏలననిన, వర్షము మీఁద పడకుండు నట్లు నరుడు గృహముల నిర్మించుకొన గలడు. గొడుగు ధరించ గలడు. అటులనే యొకప్పుడు ప్రకృతి భీకరాకృతి దాల్చినను, తన మాత్ర లమున నిక్కట్లు గుడుచుట నరుని యల్ప జ్ఞానమే. మానవుడు తన ప్రజ్ఞా విశేషమున కష్టముల నొడ్డకట్ట గలడు. లేదా, జ్ఞాన విహీనతను, ముప్పుల మూట గట్టుకొన గలడు. తన జ్ఞాన ప్రతిభా విశేషమున నరు డొకప్పు డొక ముప్పు దప్పించుకొన గలిగినచో మెప్పులేదు—కాని యాపద పాలైనచో న[illegible] నిందితుడు!

నడి సముద్రము. ఆకసము స్వచ్ఛముగా నుండెను. ఇక సుమారు గంట గంటన్నరలో సూర్యాస్తమానము కానున్నది. మురిపించి వీచుచుండిన నీటిగాలి మిగుల యానందదాయక ముగ నుండెను. [illegible] తిసణమున "తుపాను" అను పొగ యొక్క ని స్ఫుటుకొని, దగ్ధమగుచుండెను. సృష్టి వైచిత్ర్యముల కెంతని యచ్చెరు వందవలయును? చూపు మేర దూరమున నేవైపు గాంచినను, ప్రకృతి శోభావంతమై, ముదము గూర్చుచుండ, "తుపాను" నడి సముద్రమున దగులబడుట, కేవలము స్వభావ విరుద్ధమై, వసుదేవ తనయు ద[illegible]మీయు సమయము దోసిట నిక్షేపణంబు బమునట్లు దుశ్శకున కారణమై, జీవనాశన సూచకమై, పొడకట్టుచుండెను. పడవ నిండ ప్ర... క్రిక్కిరిసి యుండిరి. అగ్నిమూలమున రేగిన పొ

మగుటచే, గ్రిందనుండి నీరు పడవలోనికి దోసికొని వచ్చుచుం డెను. అప్పుడు "తుపాను" లో జనించిన కోలాహల మిట్టి దని వచించుట యసాధ్యమే కాక, హృదయము వ్రక్కలు సేయును. పడవ నాయకుడగు హూకర్ మిగుల ధీమంతుడే యయ్యు, నాలోచనను పాలుపోయని కొందల చిత్తముతో, విచారగ్రస్తుడై, చేయునది లేక, తన సహాయులోపము లేకుం డుటకై యవసరమగు పనులనెల్ల జేయుచు, పనివారిచే జేయిం చు చుండెను. కాని బూడిదలో బోసిన పన్నీరు పగిది, వాని యత్నము లన్నియు నిష్ఫలము లగుచుండెను. రేగిన తేనె పట్టు వలె పడవలోనున్న వారందరును గొలుమనిరి. అంతటను, పడవ యింకొక యైదారు నిముసములలో నిర్మూల మగునని, విశద మయ్యెను. ఎల్లరును పరిపరి విధముల హూకరును ప్రశ్నిం చుచుండిరి.

"అయ్యో, మరెట్టి రక్షణోపాయమును లేదా?" అని యొక డడిగెను.

"లేదు" అని గద్గద స్వరముతో, శిరమువాల్చి, కన్నీరు నించుచు, హూకర్ బదులు చెప్పెను.

నిజమగు శోకమనునప్పుడు, హృదయాంతరాళమునుండి వెరలి వచ్చి, కన్నుల నశ్రులు జిమ్మిన హూకరుదే శోకము! అంత దుఃఖము భరించగలిగిన యాతడు నిజముగా వీర పురు షుడే! తన యాధిక్యత క్రింద నున్న యోడ దిక్కులేక నాశన మగుట గన్నులార జూడ వలసిన కష్టమే కాక, పాపము తనపై భారము నునిచి, ప్రయాణము జేయుచుండిన తన చుట్టును మూగిన జనులను చూడ, హూకరు మనమున నొక శోకాగ్ని

జనించి, రగిలి, లోలోన వానిని దహించు చుండెను. తన యుసువులపై నాశ వానికి లేశమును లేకుండెను. కాని తన్న ప్రియాణికు లందరు నొక్కసారి మృతినొందుట దానెట్లు చూచి సహించ గలడు? తనమూలముననే కదా యిట్టి ఘోరము వాటిల్ల నున్నది? ఇం కొకడు పడవ నాయకుడై యుండెనచో నెటు వచ్చియుండునో? ఓడ ని ప్పంటు కొన కుండునేమో! అంటుకొనినను, అపాయము రాకుండ నాతడు కాపాడ గలిగి యుండునేమో! ఎంజిన్‌ను శోధించకుండుట హూకరు లిప్పిదము కావచ్చును. అగ్ని తగిలిన కొంతసేపటి దనుక నపాయము గనిపెట్ట జాలకుండుట వాని యవివేకమును కావచ్చును. 'సిలెండరు'బ్రద్దలగుట వానియజాగ్రతవలననే సంభవించెనేమో? పడవ తగుల బడుచున్నప్పుడు "వైరెస్ టెలిగ్రాము" నిచ్చుటలో యాలస్యమగుట కూడ వాని తెలివి తక్కువ చేతనే యై యుండవచ్చును. ఏదెటు లైనను, పడవ వాని యధీనమున నుండెను. ఏముప్పును రాకుండ గాపాడు నాయకు డతడు! కావున హూకర్ తన్నుదా బరిపరి విధముల నిందించు కొనుచు, విచారించు చుండెను.

తన్ను బ్రశ్నింప వచ్చిన వారి నోదార్చుచు, సేవకుల కేవేవో పనుల జేయుమని యాజ్ఞాపించుచు, పడవ పై భన్నుడై చేతులను వెనుకకు మోడ్చి, హూకరు దీర్ఘాలోచనతో నిలచి యుండెను. అట్టి తరుణమున నొక పాడవరి యగు పురుషు డొకడు ముందుకు దోసుకొని వచ్చి, "కెప్టెను" నుద్దేశించి,

"అయ్యా, పడవ మునుగుట కింక నెంత వ్యవధి యున్నది?" అని యడిగెను.

"నాలుగైదు నిముసములు." అని హూకరు బదులు పలుకుచు తన కంట జిమ్మిన నశ్రుబిందువుల దుడుచు కొనెను.

అంతనా పొడుగు మనిషి, "అయ్యా, పాపము మీరేమి చేయగలరు? దుఃఖించవలదు. దైవాధీన మిట్లున్నది. ధైర్యముతో నుండుడు. శోకము కార్యకారి కాదు" అని హూకరుతో ననుచు, తానొక 'క్లెర్జిమన్' కావున, తోడి ప్రయాణికుల నందర నొకచో జేర బిలచి, వారి నుద్దేశించి, మరణము నెదుర్కొనుటకు ధైర్యము గొలుపుటకై, యిట్లుపన్యసించెను.

"మిత్రులారా, మనప్రాణములుశీఘ్రకాలము లో బోనున్నవి. 'పదిమందితోచావు, పండుగ వంటి' దని పెద్దలందురు. దుఃఖించుట కిది సమయము కాదు; వ్యవధి కూడ లేదు. దైవ ధ్యానమే చేయవలయును. దేవుని బ్రార్థించుచు, నందరము గలసి యా మహాత్ముని సన్నిధి కేగుదము."

ఈ లోపున, హూకర్ సేవకులచే రక్షణ నౌకల గొన్నిటిని నీట దింపించెను. వాటిలో గొన్ని సగము కాలియుంటచే నుపయోగము లేని వయ్యెను. మిగిలిన నాలుగైదు తెప్పలలో స్త్రీలును, పసి పిల్లలును కూర్చుండ బెట్ట బడిరి. స్వల్ప సంఖ్య మాత్రమే యా పడవలో నిమిడెను. హూకరు కూడ నొక నావలో గూర్చుండుటకు చోటు జేసి, యందరును వానిని ప్రాణముల గాపాడుకొన వలసినదని ప్రార్థించిరే కాని, యాత డందు కొడంబడక, "నా ప్రాణముకన్న నధిక విలువ గల యోడయు, మీ వంటి మిత్రులును నశించుచుండ, నే జీవించి యుండి ప్రయోజన మేమి?" అని బదులు పలికె, "తుంపాను"తో దా గూడ నగ్నిహోత్రుని వాత బడుటకు మనో నిశ్చయము

జేసికొనెను. అగ్ని, నాలుగు మూలలకువ్యాపించి, మిన్నునంటు పొడవున, జ్వాలల బరపుచుండెను. పొగ, క్రమ క్రమముగ దట్టమై, 'స్టీమరు' నంతట నాక్రమించి, యొకరి మొగ మింకొ కరికి గాన రాకుండ జేసెను. గాలి, యతుకులు విడుచున్న ప్పుడు, యినుప మేకులు బైకి దృళ్లుచుండెను; ధామ్మను భయం కర శబ్దములు తరుచుగ విన వచ్చుచుండెను. అగ్ని కణములు తుళ్లి, జనులపై బడునప్పుడు, వారి దుస్తు లంటుకొని మరింత యల్లకల్లోలము గలుగ జేయుచుండెను. అంత దనుక, నగ్ని నార్ప, హూకరు పనివారిని నియమించెనే కాని, మరి కార్య ము లేదని విశద మగునప్పుడు, వారి నాపని మాను మని చెప్పెను. పడవలోని జనుల యార్తనాదములు, యేడుపులు, మొరలు, కేకలు, సముద్ర ఘోషను మించి వినవచ్చుచుండె ను. పడవ మునుగ నున్నప్పు డందరును యేకమై, దేవుని ప్రార్థిం చుచు నిలువ బడిరి. కొందరెప్పుడైన నీటి చావే కదా యని, యోడపైనుండి నీట గెంతుచుండిరి. అందరును వారి వారి బం ధు మిత్రుల సమీపమున నుండి, యొకరి నొకరోదార్చు కొను చుండిరి. ఆలి మగ లేకీ భవించి, యేక దేహముతో మృతి నొందదల నిశ్చయించి, రెండోరుల బాహు వల్లికల బిగి కౌగిట నుండి మరణమునకు వేచి యుండిరి! వచ్చియు రాని జ్ఞానము గల పసి పిల్లలు తమ తల్లుల బట్టుకొని భోరున నేడ్చుచుండిరి. పాప మా ప్రాణ రక్షణ పడవలలో నైనన, స్టీమరులో నుండిన యందరు స్త్రీలును, పిల్లలును, యిమడ కుండిరి!

"తుపాను" పూర్ణముగ బరశు రామప్రీతి యయ్యెను. ఫిరంగి ప్రేల్చిన శబ్దముతో నోడ ధామ్మని ప్రేలి, శిథిలమై

ముక్క ముక్క లయ్యెను. బరువుగల భాగము లన్నియును జలగర్భము జొచ్చుచుండెను. ఆ నడి సముద్రమున నప్పుడంతయు శోకమయము; భయము; మరణము!

*    *    *    *    *    *

'హోలో లేబొరేటరీలో', రెండవ పూట మేయో వచ్చి, తన మిత్రునితో సంభాషించుటకై యొక వాలు కుర్చీపై గూర్చుని యుండెను. నిరూపకుడంత దా సరిజేయుచుండిన యొక 'కమేరా' యంత్రము నటు బడవేసి, యిన్స్పెక్టరును చూచి, చిరునగవుతో పలుకరించి, యొక సిగరెట్టును ముట్టించి, మేయో కొకటొసగి, తానును వాని కెదురుగ గూర్చుండెను. పిమ్మట వారిరువురును కొంత దనుక పని తొందర లేక మాట్లాడుకొనిరి.

రో—మేయో, నిన్న రాత్రి యిటనుండి యేగిన పిమ్మట టావిరా గూర్చి, మరేమైన నాలోచించితివా?

మే—లేదు ఏమి? అధిక మేమైన బయలు పడెనా యేమి?

రో—నేటి పత్రికలో 'తుపాను' కాలిపదను యంశము జదివితివా?

మే—లేదు. పని తొందరలో నుదయము పత్రిక విప్పనేలేదు. 'తుపాను' కాలిపోయెనా? అపాయ మేమైన జరిగెనా?

రో—పడవ దగుల బడునప్పుడు హాని తప్పునా? ప్రయాణీకు లందరును చనిపోయిరని తెలియ వచ్చినది. తోడి వారితో గూడ టావిరా మరణించి యుండునా, లేక విధి వశమున దప్పించుకో గలిగెనా, యని, నే నాలోచించు చున్నాను.

మే—(ఆశ్చర్యముతో నోటనున్న సిగరెట్టుదీసి చేతబట్టుకొని) రోలో! 'తుఫాను' నశించిన, మాత్రాన టామీ జచ్చె నెట్లు? ఆ పడవపై నెక్కి చనె నని నాతో నీ వెప్పుడును చెప్పనే లేదే?

రో—అవును. నాకును, టామీ వార్త నేడే తెలిసెను. 'తుఫాను' పై నెక్కి చనె నని ప్రేసీ కనుగొనగలిగెను. ఆ పిమ్మట నీ పత్రిక వచ్చెను.

మే—ప్రేసీ కెట్లు తెలిసెను?

రో—(నవ్వుచు) ప్రేసీ యిప్పుడు తరుచుగ బిల్లీ హొటేలు కేగుచుండునని తెలియునా?

మే—ఏల?

రో—(మేయోయొక్క యాత్రము గని పెట్టి మరింత నవ్వుచు) ఆ హొటేలులో నున్న నెల్లీ నెరుగుదువా?

మే—ఎప్పుడో చూచి యుందును. ఏమి, ప్రేసీ నెల్లిని ప్రేమించుచున్నాడా?

రో—(నవ్వు నాపుకొనజాలక) మేయో! అంతవేగముగ నీ యభిప్రాయముల దృఢపఱచుకొనుటేల? ప్రేసీ చేసికొని వచ్చిన కార్యముల నెల్ల దెల్పెదను వినుము. నీవు టామీని పట్టుకొనుటకై బిల్లీ హొటేలున కేగి యుంటివి! జ్ఞాపక మున్నదా?

మే—ఉన్నది.

రో—అప్పుడు బిల్లీని నీవు కొన్ని ప్రశ్నల నడిగి యుంటినని చెప్పితివి. మీ యిరువురి సంభాషణను నేను డైరీలో వ్రాసి కొంటిని. నా కేలొకో బిల్లీపై యనుమానము కలిగి

నది. టామీ యీ చోకీ వానికి దెలిసి యుండునని యూహించితిని. కావున ట్రేసీతో కలిసి యోచించితిని. నాటి నుండియు దఱుచుగ ట్రేసీ నచ్చటికి బంపుచున్నాను. ట్రేసీ తొలుత బిల్లీని మచ్చిక చేసి చూచెను. కాని అంత సులభముగ బిల్లీ ట్రేసీ వలలో జిక్కడాయెను. అందుచే ట్రేసీ నెల్లీ చెలిమి జేయ దొడగెను. సాహజముగ నామె చపల చిత్తురాలు కాదు. కాని ట్రేసీ యామెను వశ పరచుకొన గలిగెను. ఆమె మూలమున ట్రేసీకి టామీ సంగతి తెలిసెను.

మే—టామీని గూర్చి నెల్లీ కేల తెలియ వలెను?

రో—అట్టి తలపు నాకును కలిగెను. నెల్లీ టామీల కెట్టి సంబంధ మున్నదని యోచించితిని. రూఢిగ నాకును యిప్పటి కెట్టి సమాధానమును తోచుచున్నది. కాని కొలది కాలములో నంతయు బయలుపడవచ్చును. టామీ మృతి నొందుటయే వాస్తవమయినచో మనకు గొంత చిక్కు. వానిని పట్టుకొనినచో చాల విషయములు బయలుపడును. టామీని గూర్చి నా కింకొక యనుమానము తట్టుచున్నది. టామీ వాని నిజమైన పేరు కాదు. టామీ గూడ వేషధారుడై నాటక మాడుచున్నాడు.

మే—మిత్రమా, నీ పలుకులు నా కాశ్చర్యము గొలుపుచున్నవి. టామీ వేషధారియని చెప్పుటకు నిదర్శనము లెవ్వి?

రో—కాలక్రమమున నన్ని నిదర్శనములును వెలువడును. టామీ మారువేషమున నుండకున్నచో వాడు చేయు దు లేనిదే, యట్లేల నటించవలెను?

మే—చెముడు లేదని నీ కెట్లు తెలియును?

రో—చెముడు లేదని తొలుత నా కనుమాన ముండెను. ప్రెసీ నా సందియము దీర్చెను.

మే—నెల్లీ మూలమున నేనా?

రో—అవును.

*  *  *  *  *

మోహావస్థలో నున్న వారి చైతన్యప్రవాహ మపారమై, యంధ కారబంధురమై, యస్థిరమై యుండును. వారి చేష్టలు వికృతభావనాకల్పితములు; ఊహలు బుద్ధి జాడ్యజనితములు. మోహ మొక భూతమువంటిది. తాబట్టినవారి నున్మాదులుగ జేసి, వారి జ్ఞానమును హరించును. మోహపాశబంధు లంధులు. ముందు వెనుక లరయక, హృదయోద్దీపన ప్రేరితులై వర్తింతురు.

హారొ ప్లేలుకు తరచుగ వచ్చుచు బోవుచున్న ప్రెసీని చూచి, నెల్లీ వాని రూపురేఖల కచ్చెరువడి మారు వేషమున నున్న నిరూపకుడని యెరుగక వాని చెలిమికై యత్నింపసాగెను. ప్రెసీ కూడ యామెను ప్రేమించుచున్నటుల నటించుచు వచ్చెను. కాలక్రమమున వారి చెలిమి పరిపక్వ మంది, నెల్లీకి కళ్లు గప్పెను. తరుణవయస్కుడగు సుందరాకార పురుషు డొకడు తన వలలో జిక్కి పరవశు డాయెనని యామె యెంచెను; గాని ప్రెసీ యుద్దేశ మొకింతయు నామె పోల్చుకొనలే కుండెను. ఏమియు మరుగుపరచక, నెల్లీ తన రహస్యముల నెల్ల వానితో జెప్పుచుండెను. ప్రెసీ, తన పై వేషమునే గాక, నిజ

మగు పేరు గూడ మార్చి, ఛార్లెస్ డిక్ అను నామముతో నామెవద్ద మెలగుచుండెను.

నాటి సాయంత్రము, నెల్లీ ప్రియుని రాకకై చక్కని దుస్తుల ముస్తాబై, శిరోరుహముల జక్కజేసికొని, యింపగు పరిమళ ద్రవ్యముల జల్లికొని, యూలుతో నేనో యల్లుచు, తన గదిలో సోఫాపై గూర్చుని యుండెను. మాటి మాటికి ద్వారము వైపు జూచుచు యామె టెన్నీ యెప్పుడు వచ్చునా యని నిరీక్షించుచు, మిక్కిలి యాతురతతో నిముసములు గడపుచుండెను. అప్పు డామె మనమున నుద్భవించుచుండిన భావన లివి యని కాని, యిట్టి వని కాని నిర్ణయించి చెప్పుటకు మానవమానస తత్వవేత్తలకు గూడ నసాధ్యము. ఆతురత, ఆనందము, అనుమానము—అన్నియు నొక్క సారి జనించు చుండెను.

“......అట్లేల యూహింప వలయు? నన్ను నిరాకరింప నుద్దేశ మున్నచో ననుదినమును నాదరి కేల వచ్చును? 'నెల్లీ, రేపుకూడ నీవేళకే వచ్చెద'నని దెల్పి, నిన్న నన్ను వదలి చను నప్పుడు, నా వైపు జూచి చిరునవ్వు నవ్వ నేల?......లేదు. ఛార్లెస్ నన్ను నిజముగా ప్రేమించుచున్నాడు. లేనిచో దన విహాస్యముల నెల్ల నాతో నేల జెప్పును? తినబోవుచు రుచు లెంచ నేల? నేడు నన్ను దప్పించుకొని చనిన కదా? నన్ను ఛార్లెస్ నిజముగా ప్రేమించ లేదే యనుకొందము. అయినను, నా మాట ద్రోసి వేయునా? పురుషు లట్టి కఠినత బూనుదు రనుట కల్ల!...ఇంకను రాడేల?...” అనుచు దనలో బలు పరి విధముల దలపోయుచు, నెల్లీ తెలియరాని హృదయ వేదనంబడి

యుండెను. ఊలుబంతి చేతనున్నదే గాని, నెల్లీ యల్లినది కొంచెమే! ఆమె కేమియు దోచకుండెను. ఇంతలో నొక స్థూలకాయుడగు పురుషుడు గదివద్దకు వచ్చి యొక కవరును నెల్లీ వద్దకు విసరెను. త్రుళ్ళిపడి లేచి, యామె కవరు దీసికొని, కోపముతో నా పురుషుని చూచుచు 'బిల్లీ—తటాలున వచ్చి నన్నదరజేయవలెనా? వచ్చుచున్నావని తెలియజేయరాదా? కవరు మీద బడగనే, త్రుళ్ళిపడి లేచితిని! —సరియే, వెళ్ళుము' అనుచు మరల సోఫాజేరి కవరు విప్పుచుండెను. ఇంతలో ట్రేసీ వచ్చి తలుపుదరి నిలచెను. నెల్లీ కవరును సగము చించి, కవాటమువైపు జూచునంత, ట్రేసీ యగుపడ, నామె యానందము పట్టజాలకుండెను. బుగ్గలు లొత్త బడ చిరునగవుతో ట్రేసీని పలుకరించి "రమ్ము" అనెను. తోడనే ట్రేసీ ముందుకువచ్చి, తలుపుల గొంచెము మూసి యామెను సమీపించెను

"నెల్లీ, నేను కొంచె మాలస్యమైనది. క్షమింపుము."

"క్షమించుటకు నే నెవరు? నీ దయయున్న నొకసారి యీ దీనురాలిని చూడవచ్చెదవు; లేకున్న లేదు" అని నెల్లీ మొగము ప్రక్కకు దిప్పి, పల్కెను.

ట్రేసీ తనలో నవ్వుకొని, 'సుందరీ, నాపై నంత కోపమేల? మనఃపూర్వకముగ నీ చెలిమి నే గోరకున్న, ననుదినమును నీ చెంత కేల రావలయు? ఆసంగతినైన గ్రహింపవా?' అనుచు వేడుకొను వానివలె, నెల్లీ హస్తముల బట్టుకొనెను. ఆమె చేతనున్న యుత్తర మంత వాని కంటబడెను.

స్త్రీల కోపమునకు, ప్రియుల యాదరణవాక్యములే కదా విరుగుడు! నెల్లి ట్రేసీవైపు దిరిగి, కన్నులు విప్పి, పక్కున నవ్వెను

"ఛార్లెస్—నిజముగ నన్ను ప్రేమించుచున్నావా? లేక మొగము తుడుపు మాటలచే భ్రమ పెట్టుచున్నావా? నీ వను దినమును నిటకు వచ్చుచున్నావే గాని యొకనాడును నీ యనురాగము వెలిబుచ్చియుండవు. నీపై గోప మనియా, యంటివి? నిజమే. ఒకానొక పురుషు డొక జవ్వని చెలిమింజేసి, యామె తన్ను ప్రేమించుచున్నదని యెరిగియు, తన కౌగిలి నొసగకున్న, నట్టి కుమారునిపై నామె కోపము జూపిన దన, సహజము కదా?" అనుచు నెల్లి తన రెండు చేతులతో వాని కంఠము బట్టుకొనెను. అప్పు డామె చేతనున్న కవరు క్రిందబడెను.

*　　*　　*　　*　　*

"బార్నాడ్, నీ కిప్పుడు నయముగా నున్నదనుకొందును?"

"అమ్మా, మీ దయ కెన్నివి వందనములు. నేడు నాకెంతయో నయముగ నున్నది. లేచి, తిరుగుటకు వలయు శక్తి కలిగినది శరీరమున మరి యెట్టి బాధయు లేదు—కొంచెము బలహీనత తప్ప—" అనుచు వాడు కృతజ్ఞతాదృష్టితో దన్ను జూడవచ్చిన డాక్టరువైపు మొగము ద్రిప్పి, హీనస్వరముతో బలికెను.

తన రోగికి మేలుగా నున్నదని సంతసించి, డాక్టరు చిరునవ్వుతో దలనూచి, వాని నాడి బరీక్షించి, ప్రశ్నల నడిగి, వైద్యశాలనున్న యితరుల జూడ, వడివడిగ నా హాలులోనుండి చనెను. డాక్టరు వేరొక రోగిని పరీక్షింప నరిగిన తోడనే, బార్నాడ్ వద్ద నుపచారముల జేయు "నర్సు" యొకర్తు వచ్చి, వాని పలుకరించెను. ఆమె సుమారిరువదియేండ్ల జవ్వని.

జీవనాధారము వేరొండు గానక, యాసుపత్రిలో రోగోపచార మునకై, స్వల్ప వేతనమునకు కుదురుకొనెను.

"బెట్టీ—నిన్ను చూచిన తోడనే ప్రాణములు లేచి వచ్చుచున్నవి. కడు దాహముగ నున్నది. ఏమైన నిమ్ము." అని బార్నాడ్ 'నర్సు'ను వేడుకొనెను.

బెట్టీ యంతట వాని కొరకొక గాజుపాత్రతో కాఫీ దెచ్చి, యొసగెను. బార్నాడ్ లేచి మంచముపై కూర్చుని, యా బాలిక హస్తములో నుండి కోపానందుకొని యెత్తి త్రాగెను.

"బెట్టీ, కాఫీ మా యడిగితిని—?"

"మరేమి కావలెను—?" అని యామె చిరునగవుతో నడిగెను.

"నే గోరినది—నాకిమ్ము. నీ పుణ్య ముండును" అనుచు వాడామెను ప్రార్థించెను.

"ఇప్పు డిచ్చుటకు వీలులేదు. డాక్టరు మరల రావచ్చును. రాత్రి యొసగెదను—లెమ్ము" అని పల్కి, బెట్టీ వాని హస్తమునుండి కాఫీ గిన్నె నందుకొని, హాలు వీడి చనెను.

బార్నాడ్ నకు మధుపాన వ్యసనము కలదు. కడచిన రాత్రియే వా డాసుపత్రికి గొని తేబడినను, యిప్పటి నుండియు వాడు బెట్టీని మచ్చిక జేసికొని, యధికారులకు దెలియ రాకుండ విస్కీ—సి కొని తెమ్మని వేడుకొనుచుండెను. బెట్టీ హృదయము చాల మెత్తనిది. తన యుపచారము క్రింద నున్న రోగులనామె కడు దయతో జూచుచు, వారి కష్టములను తన కష్టములుగ భావించుచు, శ్రద్ధతో సేవనములనొసగుచు, వారి కష్టసుఖముల నెల్ల జెప్పుమని యొక స్నేహితురాలు బాలికవలె

కడు ముచ్చటతో వారిచరిత్రల నాలకించుచుండును. వైద్య శాలకువచ్చిన దాదిగ, బెట్టీ యనుతుణము బార్నా డనువాని చరిత్ర దెల్పుమని కోరుచుండెను. విస్కీ నిచ్చినచో వాడు సర్వమును చెప్పెదనని యామెను దువ్వుచుండెను. పడవననిం చుతరి, వా డెట్లు జీవములతో రాగలిగెనో, తెలిసికొన బెట్టీ కుతూహలపడుచుండెను. సహచరులగు యితర నర్సు లామెకు బార్నాడ్ గూర్చి పరిపరి విధములగు వింతచరిత్రల జెప్పుచుండి రి. ఎటులైన వాని నోటనే సర్వమును దెలిసికొన నిచ్ఛగించి, బెట్టీవాని తులితగవుర కంగీకరించెను. వాడు బ్రాందీ విస్కీని కోరునప్పుడు, కూడ దని యెరిగియు, నధికారులకు దెలిసిన, దన పై గోపింతురని జంకియు, నామె రహస్యముగ వానికా కృతిని మహానీయము నొసగుట కియ్యకొనెను.

కాఫీ త్రాగినపిమ్మట బార్నా డామెను కడు దీనముగ వేడుకొనుటచే, బెట్టీ వానిపై గనికరమూని, యప్పుడే లోని కేగి కొద్దిగ, విస్కీనొక గళాసులోబోసి, వానికొసగెను. పిమ్మ ట వానిదరి గూర్చుని యాబాలిక, వాని చరిత్ర జెప్పవలెనని ప్రార్థించెను. ఒకటి రెండుత్తరములు వానికై నామె వ్రాసిపె ట్టినచో, దనకథ దెల్పువాడనని బార్నాడ్ అనెను. కా దనక, బెట్టీ వానికొరకై యుత్తరముల వ్రాసెను. ఇక జెప్పకున్న బాగుగ నుండదని యెంచికాబోలు, వా డంత దనచరిత్ర నిట్లు చెప్పదొడగెను:—

"హుకర్ నాయకత్వమున 'తుపాను' పడి సముద్ర మున యగ్నిహోత్రిని వాత బడెనని నీవు దెలసిన విషయమే ఆయోడపైనుండిన ప్రయాణీకులలో నేనొకడను. ఓడ, నిరూ

లముగ గాలిసవిదవ, యెక్కడికక్కడ పడవ భాగములన్నియు నూడి, పేలినవి. ప్రాణములపై నణుమాత్రము నాశ జూపక, హూంకర్, పడవలోనే యుండి, దానితో తా గూడ నీట మునిగెను. ఓడ శిథిలమగునప్పుడు జనులందరును నీటగ్రుంకిరి. దైవ కృపవలన, నా కొక ధృఢమగు కర్రబల్ల చేతికిక్కినది. నాకు, యీత బాగుగ వచ్చియుండుటం జేసి యాబల్ల నూతగా బట్టుకొని, యెట్టెటులో కొంతదనుక నీటిపై దేలియుండ గలిగితిని. చాలసేపట్లు పిడికిట ప్రాణములబట్టుకొని, యీదులాడుచుండ. సమీపమున నాకొక తెప్ప కానవచ్చెను. అది ప్రాణరక్షణ పడవలలో నొకటియని దెలిసికొంటిని. అందుండిన జనులేమైరో నాకు తెలియదు. ప్రవాహముచే నది తిరుగబడినప్పుడు, వారందరును, నీటమునిగిరనియే నానమ్మకము. ఏమైననేమి, దేవుడది నాకొఱకే ఖాళీచేసి పంపెనని సంతసించి యందుపై నెక్కితిని. పడవలో నీరు చేరియుండుటగాంచి, ముందుగా నీటినెల్లతోడి వేసితిని ఒక్కడనే యగుటచే పడవ నాకెట్టును విశాలముగనే యుండెను. కాని పడవలో తినుబడి పదార్థము లెవ్వియును లేకుండెను. చేయునదిలేక, దైవముపై భారమునునిచి, యందు కూర్చుంటిని. పడవ గడుపుటకు శక్తి చాలకుండెను. కెరటముల చిత్తము వచ్చిన దిక్కునకు పడవ పోవుచుండెను. పడవ ప్రక్కకే మాత్రము వంగుచున్నను 'నాపని సరి' యనుకొనుచుంటిని. ఏవైపు జూచినను తీరము కానరాకుండెను. అట్లుంటినిగ, ప్రతినిముషము మరణమునకు సిద్ధమై, కూర్చుండియుంటిని. ఆకలి వేయుచుండెను. దాహమునకు మితిలేకుండెను. అలసి యుంటచే గన్నులు మూతబడుచుండినను, నిద్రరాకుండెను. కొంతసేపటికి

నాకు స్మారకము తప్పిపోయెను. ఎంతసేపట్లు స్మృతిలేక పడి యుంటినో తెలియదు. మరల నేగనువిచ్చునరికి జిహ్వ చీకటియై యుండెను. ఆసకము మబ్బుగ్రమ్మి యుండెను. చంద్రోదయ మైనదో లేదో తెలియరాలేదు. అంతలో మేఘములు గర్జింప సాగెను. ఆ సమయమున మెఱుపులు గానవచ్చెను. చిన్న వర్షము ప్రారంభించెను. రొజ్జగాలి వీవ దొడగెను. వర్షపుజల్లు పడున ప్పుడు వెలికిల బడుకొని, నోరు దెరచి, యా చినుకులతో నోరు దడుపుకొన యత్నించితిని; గాని, చినుకులు చిన్నవౌట చే, లాభము లేక పోయెను. పడవలో నేమైన నీరు చేరినచో, నది త్రాగ వచ్చునని సంతసించితిని; కాని యట్టి యదృష్టము జేకూరలేదు. జల్లు వెలిసిపోయెను. ఆ చిఱు వర్షమునకు నే ధరిం చిన దుస్తులైన బాగుగ దడియలేదు. బట్టలు తడిసినచో, పిం డుకొని, యా నీళ్లనైన ద్రాగ వచ్చునను ఆశతో నుంటిని. లాభము లేకుండెను. మరికొంతసేపటికి, మేఘముల చాటు నుండి చంద్రుడు తొంగిచూడ మొదలిడెను. క్రమక్రమముగ మేఘములు చెదరి, యదృశ్యమయ్యెను. వెన్నెలలో నే నేవైపు జూచినను నీరు తళతళ నద్దము వలె మెఱయుచుండెను. ఆకలి గడి యూరకయైయె తెలియ రాకుండెనే గాని, దాహతీవ్రత మాత్ర మధికమై, వేధించుచుండెను. జలమధ్యమున నుండి యు, నొక్క చుక్క నీరైనను త్రాగుటకు లభించకుండె గదా యని, చెప్పరాని దుఃఖము పుట్టెను. అంతకంతకు మొగము తిరిగినట్లయి, కన్నులు చీకట్లుగ్రమ్మి, దృష్టిమాంద్యమాయెను. ఆహార నీరములు లేక యా నౌకపై నే నేకాకినై కూర్చుని, కృశించి చచ్చుటకన్న, నీట దుమికి యొక్కసారి ప్రాణముల

గోల్పోవుటయే యుత్తమ మని, తలచితిని కాని, యట్టి సాహస కృత్యము జేసి యాత్మహత్య నొనర్చుకొనుటకు ధైర్యము చాలకుండెను. ప్రాణములపై మక్కువ, నన్నట్టిపనికి దుక్కగా జేసెను. కొంత సేపటికి నాకు శరీరమున జిరి చమ్మట క్రిమ్మి తెలివి తప్పెను. ఆ పిమ్మట నేమి జరిగెనో నాకు దెలియదు. నేనిచ్చటికి కెప్పుడువచ్చితినో, యెట్లు వచ్చితినో, యెవరు నన్ను గొని తీసుక వచ్చిరో—యేమియుగూడ నాకు లేశమును జ్ఞాపకమునకు రాకున్నది. "తుపాను" దగ్ధమగుచున్నప్పుడు, హఠాక రొసగిన వైర్లెస్ టెలిగ్రాము వలన నేదో స్టీమరు చాల యాలస్యముగ నాప్రదేశమునకు రాగలిగి యుండెనుకొందును. పడవనుండి నన్నది యెత్తి తీసియుండును. రాత్రి నన్నీ తీరమున చేర్చి, మీ యాసుపత్రిలో నొప్పగించి, యదా మోద తనమార్గమున నేగియుండును. బెట్టీ, ఇదియే నాకథ. ఏమియు దాచక నీతో సర్వమును జెప్పితిని.''

# కోటీశుతనయ

## ఏడవ ప్రకరణము

### క్రోత

"సీ॥ గతివిహీన రోదసీకుహర మొక్కటయుండ
నుప్పొంగు వార్ధిజావనయోధికంటె,
జగము లన్నియు నొక్కసారి భస్మము సేయ
నదరెడు కల్పాంతయాగ్నికంటె,
బహుపర్వతారణ్య పటలిఁ జూర్ణము సేయఁ
గడఁగు సంవర్తానిలంబు కంటె;
బ్రహ్మాండ భాండంబుఁ బట్టి బ్రద్దలు సేయఁ
దివిరెడు విలయభైరవునికంటె;
నధిక గాంభీర్య, మతులితంబగుప్రతాప,మున, నధిక వేగమద్భుతంబైనకాద్రి
మియ్యనిల ప్రజలకు కలదిరవి మోహ్రిల, వాలిగలి యూనియుందురే వసుమతీశ."

ఉత్తరరామాయణము.

ప్రొద్దు పోయి, సుమారు, రెండుగంటలై యుండెను. మగఁ డింకను భోజనమునకు రాలేదని, రోజా మిగుల యాతురత తో వేచియుండెను. చీకటి దట్టమై యుండెను. నాఁడు మబ్బు క్రమ్మియుంటచే, నాకసమున నక్షత్రములగుపడకుండెను. భర్త రాకకై నిరీక్షించుచు, రోజా యేమేమియో దలపోసి కొనుచు, గూర్చుని యుండెను.

"నేటి యుదయమునుండియు, నానాథు డేనిమిత్తముననో, మిగుల క్రోధావేశుడై యున్నాఁడు. ఈనాఁ డీ సమయమున నేదో ముఖ్యకార్యము జేయ సమకట్టి యుండినట్లున్నది. లేనిచో

వాని మరణమునకు దా నింత వగచుటేల? ఇటుపై దా నేపని జేయ గడంగినను, 'రోజా, నీ వద్దు జెప్పకుము' అని నాతోన నెను. ఎట్టి విపరీత కార్యము నుద్దేశించెనో! నాకణుమాత్రము బాడగట్టుకున్నది. ఆఫీసు నుండి మరలి వచ్చిన పిమ్మట నెన్న డును, మరల వెంటనే యిలు విడచు వాడు కాడు; నే డేలకో మిక్కిలి వేగముగ దుస్తుల మార్చుకొని, 'యిప్పుడే వచ్చెద' నని పల్కి, చనెను. ఇంతదనుక రాకుండుట జూడ, నేదో య వసరమగు పని మీదనే యరిగి నట్లు దోచును."

ఇట్లు రోజా తనలో దా ననుకొనుచు గూర్చుండియుం డ, వడివడిగ దలుపు దెరచుకొని, బ్లాకీ లోపల బ్రవేశించెను.

"నాథా, చాల యాలస్యమయినది-వంటకములు జల్లా రుచున్నవి. భోజనమునకు వేగిరపడుము" అనుచు రోజా కుర్చీ నుండి లేచెను.

"నాకేమియు నాకలి లేదు.—కాని" అని వాక్యము బూర్తి చేయకయే, తన గదిలోనికి జని, బ్లాకీ, యుడుపుల దీసివేయుచుండెను.

ఉభయులదరి భోజనమునకు గూర్చుని యున్నప్పుడు, కొంత నేపటికి బ్లాకీ, నిజపతి నుద్దేశించి, సంభాషింప దొడగెను.

"రోజా, యింతదనుక నే నేపనిపై బోయియుంటినో తెలియునా?"

రోజా—ఎట్లు తెలియగలదు? నాకు గర్ణపిశాచి లేదే?

(అని మెల్లగ నవ్వెను).

బ్లాకీ—(కొంతదనుక మాటాడక) ఆడబోవు తీర్థము నే డెదురైనది. కాకి వాలుట, పండు పడుట కలసి వచ్చినవి.

రోజా—అనగా?

బ్లాకీ—అనగా నాకోరిక సిద్ధించునను మాట!

రోజా—(తెల్లబోయి చూచుచు) నాకేమియు బోధ పడలేదు.

"అటులైన, వినుము. పీటర్ నెరుగుదువా? మేరీకి మేనత్త కొడుకు. ఇంతదనుక వానితోనే మాట్లాడుచుంటిని. వాడు మేరీని పాప మతి గాఢముగ ప్రేమించుచున్నాడు. ఆమె నడవడిక బట్టి చూడ, వానికి మేరీ వశపడు నట్లు దోచలేదు. రోలో పై నామె మనసు నిల్పియున్నదని పీటరు గ్రహించెను. రోలో లేకుండినచో, నామె పీటరును వరించుట కభ్యంతర ముండదని వాడనుకొను చున్నాడు. పీటర్ చాల ధనవంతుడు. రోలోను వాని కడ్డముగా లేకుండ జేసినయెడ, నాకు పీటరు చాలబహుమానము నొసగుటకు సిద్ధపడెను. ఆపిదప, మేరీయే వానిని చేపట్టినచో, నామె యాస్తికి గూడ వాడే యధికారి యగును. అప్పు డందులో నర్ధ భాగము నిచ్చివేయుట కంగీక రించుచున్నాడు."

"(భయదృష్టితో మగని దిలకించుచు) పీటరుకు దోడ్ప ద నుద్దేశించితివా?"

"అవును; ఈ విషయమున నీ వేమియును, వ్యతిరేకము గా జెప్పకుము. అటుల జెప్పినను, నే నిదివరకే మాటనిచ్చితిని గావున నాయూహ మారదు."

"(ఆలోచించుచు) పీటరు నిన్నెట్లు కనుగొన గలిగెను?"

"ఆ వ్యవహార మంతయు మన "జెనీమా" మూలమున జరిగినది. పీటరు యుద్దేశముల నతి నేర్పుమెయిం గనుగొని

యామె నాకెరుక జేసెను. అందుపై పీటరుకు నేనొక జాబు వ్రాసితిని."

"ఏమని?"

" 'నీ కార్యము నిర్వహించగలవానిని పొద్దు గ్రుంకిన యొక గంటకు 'ఫలానా' ప్రదేశమున గలుసుకొని మాటాడు కొన వచ్చును.' అని."

* * * *

నాటి సాయంకాలము రోలో, లాలీ మంది రమునకు వచ్చి, మేరీతో చాలసేపటివరకును, యుబుసులతో గాల యాపనము చేసెను. పుష్పితారామమున కెదురుగ నుండు మేడ చిడ్డీపై నేయబడిన మెత్తని యాసనముపై సుఖాసీనులై వారిరు వురును సంతోషముతో మాటలాడు కొనుచుండిరి.

"మిత్రమా, రోలో, నీవా విద్యుచ్ఛక్తి యంత్రము నెరుగకుండినచో, నే మరణించియే యుందును కదా? కెన్నీ యత్నములన్నియు గార్యము లేకుండెను. నే నీపాటికి—"

"మేరీ, పోనిమ్ము. ఆ విషయము గూర్చి యిప్పుడాలో చింప నేల? నీవంటి సుకుమారిని తీసుకొని పోవుట దేవునికి మాత్ర మానందమా? నీ మరణము దేవతలకు గూడ కన్నుల నీరు దెచ్చును. అందుచే బరమేశ్వరు డప్పుడు నాకా సాహస ము నిచ్చెను. లేకున్న, నాకంత ధైర్యమెట్లు కలిగెను? అది కాక 'ఎలెక్ట్రికల్ రీససిటేషన్' చికిత్స నే నెన్నడును చేసి యుండలేను. నిన్నటి యత్నమే మొదటిది. యంత్రము నడు చుచుండిన కొన్ని నిముసములకు, నీ కనురెప్ప లదర దొడగె ను. అప్పుడు నాకు గలిగిన యానంద మిట్టిదని తెల్పుటకు

సాధ్యముకాదు. కాని నాకొక యనుమానము కూడ భయపెట్టుచుండెను. విద్యుచ్ఛక్తియే నీ కన్నుల దెఱచెనో, లేక నిజముగ యాశక్తి శరీరములో బ్రసరించుటచే నీకు మరల తెలివి వచ్చి కన్నుల విచ్చితివో—అప్పటికింక నాకేమియును స్పష్టముగ దెలియకుండెను."

(వాని భుజముపై జేయివేసి) "రోలో, నీకు నే నెంతేయు కృతజ్ఞురాలను. నీఋణము దీర్చుకొన లేను. నాకొఱకై నీవు మృత్యుముఖము కూడ నెదుర్కొను చున్నావు! వంతెన పైనుండి సాహసించి నన్ను రక్షించుటకు నీట దుమికితివి. వైద్యుడు విషపాట్రముల నొసగు నప్పుడు నాకక్లై తోడ్పడితివి. చచ్చిన దానిని మరల బ్రదికించితివి!"

"నీ వట్లు వచించుట నాకు విచారము గలుగుచున్నది. స్నేహము పట్ల, మన మొండొరులకు దోడ్పడుట విధాయకము కాదా? అట్లైనచో, నీవడ నేజేసిన ఘనకార్య మెద్ది? నీ చెలిమి గుండిన నా కంతియే చాలును. నిన్నెరుగుటయే నాకొక—"

"ఏమి? చిన్న నాటనుండియు మన మొండొరుల నెఱిసికొని, నైకమత్యముతో నుంటలేదా? నన్ను నీమిత్ర వర్గములో నింక జేర్చుకొన జాలకున్నావా? అవును, నీకు నే నేమి యుపకారము జేయగలిగితిని? నిజమే—"

"చెలీ, అట్లనుట నీకు ధర్మమా? నీకంటె నాకు సన్నిహితమిత్రు లెవరున్నారు?" అని సుందరి హస్తము నదిమిపట్టుకొని, మందహాసముతో నామె వైపు జూచుచుండెను.

ఆకన్యకామణి తన భ్రమర నేత్రములతో రోలో వైపు

చూచినప్పుడెల్ల, యా యువతి గుండియలు ఝల్లు మనుచుండె ను. రోలో చంచలహృదయుడు కాడు. ఏ స్త్రీనికూడ నాత డిదివరకు జేరదీసి ముచ్చటతో ముద్దుల మూయలేదు. మేరీ యన్నచో, చిన్ననాటి స్నేహితురాలు. సుగుణాలకుప్పయగా ము ద్దులాడి. కాని, యామెయెడ గూడ రోలో బహు జాగరూకత తో వర్తించుచుండెను. తన్ను లోలోన ప్రేమించుచున్నాడని, మేరీ యెరుగునేమో కాని రోలో మాత్ర మెన్నడును, ఆమె తో నట్లు ప్రియాలాపము లాడియుండలేదు. కాని, నాడామె గనపఱచిన యనాథత్వ దీనత్వములకు, రోలో హృదయమున నొక్కింతయుదం, శరీరముగరువెక్క పులకరింప దా బట్టుకొనియు న్న హస్తకమలము నొక్కింత యదిమి యభిమానమును వెల్లడి చేయుటయే గాక, యామెను తనవైపునకు కొంచెము లాగెను. ఆలలనామణియు నందు కాటంకము గనపఱచక, రోలో దగ్గరజేరెను. పిమ్మట వారొండొరులతో నేమియు మాటాడ లేదు. మేరీ మాత్ర మొక్కసారి రోలోవైపు తేరిపార జూచి చిరునవ్వునవ్వుచు, మొగము వంచెను. కమల గులాబు లేకీభ వించి యక్కలిక ముఖపద్మముగ నేర్పడెనా యనునట్లు, సుంద రి నెమ్మొగమప్పుడు నూతనశోభచే వికసించెను. జవ్వనిని రోలో తనవైపులాగికొని, తన బాహువల్లికల నామెను చిక్కజేసి హృదయాంతరాళమునండి యుబికి వచ్చుచుండిన మోహము నొక్కసారిగ నణప నుద్దేశించినట్లు, యాతురతతో నాయింతి యధరము ముద్దాడెను.

* * * * * *

"కూలీ—కూలీ...దా!"

కుర్చీదిగి, వెనుదిరిగి పోవుచున్న "కూలీ"ని బ్లాకీ పిలచి తనప్రక్క గూర్చుండబెట్టి, కొంతసేపుదువ్వి, "కూలీ, నీయవసరము వచ్చినది. నీకార్యముజయించుకొని వచ్చితివా, నీకన్న నాకు మిత్రులింకొకరుండరు" అని యేమో యనుచుండెను. యజమానుని యాదరణకు ముదమంది, మర్కటము తలపైకెత్తి వానివైపు జూచుచుండెను బ్లాకీ యుద్దేశము "కూలీ" గ్రహించెనా? వాని పల్కుల నర్థముచేసి కొనగలిగెనా?—.

మానవుని జ్ఞానమున కంతము లేనటుల గానవచ్చుచున్నది! నరుడు సముద్రముల దాటుచున్నాడు; వాయువిమానముల నిర్మించి, గాలిలో పక్షివలె నెగురుచున్నాడు; వేడిమి, వెలుగు, విద్యుచ్ఛక్తి మొదలగు సృష్టివైచిత్ర్యముల దనయుపయోగమునకై వినియోగించు చున్నాడు; భూమి వెకలించి, వెండిబంగారముల ద్రవ్వుచున్నాడు. లోకములోనున్న జీవరాసులలోనెల్ల మానవుడుత్తముడు! జ్ఞానవంతుడు!! బలవంతుడు!!!

వ్యాఘ్రహర్యక్షములవంటి ఘాతుక మృగముల నవలీల మడియించు శక్తియేకాక, నరునకట్టిజంతువులను మచ్చికజేయు బుద్ధి విశేషముగ గూడనున్నది. పులులు, సింహములు, ఏనుగులు, మొదలగు జంతువులను మచ్చికజేసి, వాటిచే ననేక పనుల జేయించుచుండుట మనము "సర్కసు"లో జూచుచున్నాము. పాములవాడు నాగస్వరము బాడి త్రాచుల లొంగదీయుట మనకు వింతకాదు. మానవుడు తన జ్ఞానము వలన ననేక వింతల జేయుచున్నాడు.

"కూలీ" యను కోతిని పెంచి, మచ్చికజేసి, బ్లాకీ యా

జంతువున కనేక విద్యల గరపి, దానినొక సేవకునివలె జేసెను. యజమానుడు నేర్పిన పనులనెల్ల నతివిధేయతతో జేయుచు, “కూలి” బ్లాకీ వద్ద మచ్చికపడి సంచరించుచుండెను.

“కూలీ,—నేడు నీవుచేయవలసిన కార్యము మిక్కిలి కష్టతరమైనది. జయించుకొని రమ్ము!” అనుచు బ్లాకీ, కోతిని దువ్వుచుండెను.

ఇంతలో రోజా లోనికివచ్చి, మగనివైపు జూచి, యాశ్చర్యముతో, కొంతదూరమున నిలచియుండెను. బ్లాకీ యామెను చూచి, “రోజా—వచ్చి, కూలీని దీవింపుము!” అని నవ్వెను.

“నాథా! నేడు కూలీకి పని చెప్పిరా?”

“అవును—ఆఖరు ఆధార మదియే—టామీ పడవలో జచ్చియుండకున్న, నిప్పుడు ‘కూలీ’ యవసర ముండకుండును. కాని, ప్రస్తుత కర్తవ్య మాలోచింప, ‘కూలీ’ చేయవలసిన పనియే ముఖ్యమని తోచినది.”

మగని పల్కులాలించి, రోజా నిశ్చేష్టురాలై, కొంతదనుక నేమియు మాటాడక, పిదప బ్లాకీ భుజముపై జేయవేసి, “ఇంకను టామీ సంగతి రూఢిగ దెలియునిదే యీ కార్యమునకు సాహసింప నేల? కొన్ని దినములు వ్యవధి లేదా?” అనెను.

“ప్రియే, యేమి నీ వెర్రి!” అనుచు నామెను దగ్గరకు లాగి, ముద్దిడి, “రోజా, నీకెందు కాభయము? కాలయాపన మొనరించిన మన కేమి లాభము? కొన్ని దినములు వ్యవధి యున్నదని యుపేక్ష జేసిన, నెంత హానియో నీవు గ్రహింపలేకున్నావు. శీఘ్రముగ వానిని కడతేర్చిననే కాని ముందున్న కార్యములు సాగవు!” అని బ్లాకీ రోజాతో బల్కెను.

"అయిన నీయిష్టము. కాని యీమర్కటమంత సాహస కార్యము జయించుకొని రాగలదా, యనిసంకోచించున్నాను."

* * * *

రోలో, తన గదిలో టేబిలుదరి గూర్చుని, రసాయన శాస్త్రగ్రంథము నొకదానిని పఠించుచు, మధ్యమధ్య తననోటు పుస్తకములో నేదో వ్రాసికొనుచుండెను. నిరూపకుడు కూర్చునియున్న గది, నలుచదరముగనుండి, విశాలమై, యద్దమువలె శుభ్రముగనుండి, కొలదివస్తువులచే నలంకరింపబడి యుండెను. ఆయన శయనించుటకు మెత్తని దూదిపఱుపుతో నొకవైపు యినుపచట్టపు పందిరిమంచ ముండెను. టేబిలుదరి యాయన కూర్చునియున్న కుర్చీకాక, వేరొక సోఫా కుర్చీయును, యింకొక బెత్తుకుర్చీయును, యుండెను. టేబిలునకు కుడివైపున నొక పెద్ద బీరువా పుస్తకములతో నిండియుండెను.

దక్షిణమున నున్న కిటికీ గాజుతలుపులతో మూయబడి యుండెను. గది ద్వారమునకు వ్రేలగట్టబడిన తెర క్రిందవరకును జారి పడుచుండెను. నిశ్శబ్దముగనున్న యాగదిలో నొంటరిగ గూర్చుని రోలో వ్రాసికొనుచుండ, ట్రేసీ ప్రవేశించి, యతని యెదుటనిలచెను. రోలో వానిని కూర్చుండుమని కుర్చీ జూపి, "ట్రేసీ, ఇంత రాత్రి యిప్పుడు తిరుగ వచ్చెదవని యనుకొనలేదు. నీకొఱకై కొంతదనుక నిరీక్షించి, మరి నేడు రావని నిశ్చయించుకొంటిని. నీవేగిన కార్య మేమైనది?" అని యనెను.

రోలో చూపిన యాసనమున సుఖాసీనుడై ట్రేసీ కొంతదనుక నేమియుబలుకక, చిరునవ్వు నవ్వి జేబులోనుండి యొక యుత్తరము తీసి, రోలో కిచ్చెను. రోలో అందుకొని,

యాలేఖ జదివి, యేమియు సగ్గను జేసికొనలేక, యాలోచించుచు గూర్చుండెను.

"కొలది దినములలో వచ్చుచున్నాను. నే జచ్చితినని యెల్లరు దలచుట మంచిదే నైనది.

ఫ్రాన్సిస్ బొగ్నాడ్."

"ఫ్రాన్సీ, ఈ యుత్తరమున కర్థమేమి?" అని రోలో యనెను.

"(చిరునవ్వుతో) ఇందుమూలమున బాబా జీవించి యున్నాడనియే గాక, కొలదిదినములలో నా డిచ్చటికి వచ్చున్నాడని కూడ విశదమగుచున్నది."

"(తన డైరీపుస్తకము దీసి, యందు బొగ్నాడ్ లేఖను వ్రాసికొని) అయిన, వాని నిజమగు నామ మిదియేనా?"

"అవును."

"ఈ యుత్తరమును హోటేలువద్ద నే సంపాదించితివా?"

"అవును."

"ఎట్లు?"

"నే నచ్చటి కేగుసరికి, నెల్లీ యీ యుత్తరము గల కవరు విప్పుచుండెను. అంత నే నామెను సమీపించితిని. నేదగ్గరకు రాగానే, నెల్లీ, యుత్తరము నటుమరచి, నాకంఠముబట్టుకొని-"

"సరియే, అటులైన నీ వీయుత్తరమును తీసి భద్రపరచితి వని యామెకు దెలియదు?"

"కాదు. ఆమెకు నే నీయుత్తరముదీసి చదివితినని కూడ దెలియును."

"(ఆశ్చర్యముతో) అయిన, నెల్లీ నిన్ను సమాధానపరచక,

నీచేతి కీ లేఖ నిచ్చినదా?"

"లేదు లేదు. ఉత్తరము జదివి బల్లపై బడవేసి, నెల్లీతో నాకు తీవ్రమగుదాహము పుట్టుచున్నదని యంటిని. ఆమె వెంటనే లోనికి జని యొక షాంపేని బుడ్డి దెచ్చి మూత దీసెను. రెండు గ్లాసులలో నాద్రావకము బోసి, యామె చూడకుండ మత్తుమందు నొకగ్లాసులో గలిపితిని. నే నొక గ్లాసును సేవించుచు, నెల్లీనికూడ త్రాగుమని బలవంతముచేసితిని. నామాట ద్రోసివేయలేక, యామెయు, గ్లాసుపట్టి త్రాగనారంభించెను. కొంతసేపటి కామెకు చైతన్యముతప్పి, పిచ్చిదానివలె నయ్యెను. సోఫాపై నామెను పండుకొనబెట్టి, యీ లేఖగల కవరుదీసి యుత్తరముసంగ్రహించి, మరల కవరును బాగ నంటించి, తలుపులు మూయకనే, గదివీడి, వెలుపలికి వచ్చితిని. పూర్తిగా నామె కింకను స్మారకము దప్పియుండక మునుపే, నామెతో వెర్రివెర్రి ప్రేమవాక్యముల బల్కుచు, వార్సాన్ సంగతి యడిగితిని. ఆమె మాటలబట్టి నాకే డాపిరా యని నిర్ధారణజేసికొంటిని.

* * * *

అర్ధరాత్రము కావచ్చినది. జనసంచారము తగ్గి పట్టణమెల్ల నిశ్శబ్దముగ నుండెను. జనులు వారివారి కార్యముల నాటికి ముగించికొని, శయ్యలజేరి నిద్రాముద్రితులై యుండిరి.

కోతిని వెంటబెట్టుకొని బ్లాకీ వచ్చుచుండెను. యమభటునివలె నిర్దయత్వమూని యొక ప్రాణనాశనమునకై యుక్తి బన్ని యరుదెంచుచున్న బ్లాకీ నవ్వును చూడగలుగువారికి, వాడొక పిశాచమువలె నగుపడును. నల్లని దుస్తుల ధరించి, శిర

సున్నమీదుగా నొక యున్నివలువ గప్పుకొని, రోడ్డుపక్కనుండి నడుచుకొని వచ్చుచున్న యా ముసలి పురుషుని హృదయమెంత కఠినమైనదో కాని, వానికెట్టి కఠిన కార్యములలోనైనను జంకు లేకుండెను. నాటి నిశా సమయమున, తన పెంపుడు కోతిని వెంట దీసికొని బ్లాక్, నడచి నడచి, తుదకు రోలో నివసించియున్న గది కిటికీవద్దకు వచ్చి నిలచెను.

నిరూపకుడు తన సహచరుడగు పేర్సీని పంపివేసిన పిదప, కొంతదనుక నేమో యాలోచించుకొని, రాత్రి యగుటచే జాగాలము మెలకువతో నున్నచో, దేహారోగ్యము చెడు నని యెరిగి, సెజ్జజేరి, పండుకొనియెను. పగలెల్ల బనిలో నీదులాడు చుండుటచే, వానికి కన్నులు మూయగనే తెలివిదప్పి నిద్ర పట్టవలసినది. కాని నాడు వానికి కన్నులనిండ నిద్ర రాకుండెను. సెజ్జ జేరిన దాదిగా, వాని కొక మనోహారిణి మోహనాకారము కన్నులయెదుట నాట్యమాడు చుండెను. బ్లాకీని జయించుటకు నడ్డిగట్టి, సాహసముతో బని చేయుచున్నాడే కాని, రోలో నిజవైరియగు మన్మధుని బారికి దాళలేకుండెను. మేరీపై వాని మనసు తగులుకొని, మరలించుటకు వాని నశక్తునిగా జేసెను. గదిలోనుండిన విద్యుత్కాంతిని, వెన్నెలలోని మెరపువలె, లేనవ్వు వాని ముఖమంతట నాక్రమించ, కన్నులు మూసియున్నను, వానిని మెలకువలో నున్నవానివలె నగుపడ జేయుచుండెను.

బ్లాకీ సులభ సాధ్యముగ కిటికీ తలుపుల నూడదీసి, తూలీ చేతికొక వాడి చురకత్తినిచ్చి, కోతిని మరల మరల దువ్వి, దాని చెవులో నేమో చెప్పి, లోనికి బంపెను. చప్పుడు

చేయక కొత్తలో బ్రవేశించి, గదిలో శయనించి యున్న మంచము నెక్కెను. బ్లాకీ కవాటము దరినిలచి కనిపెట్టు చుండెను.

కమ్మని నిద్దుర కన్న, భూలోకమున నానంద దాయకమగు యుత్తమావస్థ వేరొండు లేదు. మెత్తని దూదిపరుపుపై మేనువాల్చి, వెచ్చగ బండుకొన బోవు సమయము కన్న, మెలకువావస్థలో ముదము గూర్చు తరుణము వేరేదియు లేదు. శయనించ బోవునపుడు, మనకు, పొందవలసిన మేలు, ముందుకింక రానున్నదని దెలియుటచే, హృదయమునందొక విధమగు తాపి, వెచ్చదనము, ఆమోదము, ధీరత్వము—ఒక సర్వరాగసమ్మిళిత వికారము, జనించును. పగలెల్ల బనిపాట్లచే నలసియుంటచే, శరీరము చైతన్యావస్థ నుండి దూరపడుట కాయత్తపడుచుండును. జోకొట్టుచుండిన తల్లిచేయి ముద్దుబిడ్డనుండి తీసివేయబడినట్లు, కనులను మూసికొనిన పిదప, మెల్లమెల్లగ మనకు తెలివితప్పి, యొక నిర్విచారావస్థ వచ్చును. దానినే పెద్దలు నిద్ర యనిరి. నిద్ర, పెద్ద నిద్దురకు దోబుట్టువు! అట్టి యవస్థలో మనకీ ప్రపంచముతో నెట్టి సంబంధమును లేదు. అంతయు మరచి యొక దివ్యస్థితియందుందుము.

ఒకానొకప్పుడట్టి గాఢనిద్రయం దుండక, మనము కలతనిద్దురకు లోనగుదుము. అత్తరుణమున మనకు స్మారకము దప్పియే యున్నను, ప్రపంచజ్ఞానము పూర్తిగ నుండక పోదు. శయనించియే యుందుము—కన్నులు మూతవడియే యుందుము—కానియొక విధమగు తెలివిగొనుందుము. అట్టి యవస్థలో శరీరము మన యధీనమున నుండదు. కాని మనసు మాత్రము స్వాధీనమై యుండును. ఈ స్థితి నిద్రకును, మెలకువకును, మధ్య

సమర్థమై యుండును. అప్పుడు మనమొక నిండుకలలో గూడ నుండవచ్చును. మనము నిద్రించియుండగ పరిసరముల ధ్వనులను, వస్తువులను కూడ మన కప్పుడు తెలియుచుండును. సమీపమున నెవ్వరైన మాటాడుకొనుచుండినచో వినగలుగుచుందుము—అన్యులెవ్వరైన దగ్గరపడుచుండినచో, గనిపెట్ట గలుగుదుము. కాని ప్రాతఃకాల మేల్కొనిన పిదప నేమియు జ్ఞాపకమునకు రాకపోవచ్చును. అట్టి వైరస్యములతో, నిద్రయు నవనవమున, నిజస్థితిని, భావనా కల్పిత నావస్థయను, భేదమేమియు గానరాదు. నిజమే కలగను, కలయే నిజమునను, తోచును. శయనించుటకు ముందు మన సమీపమున నెవ్వరును లేకుండినను, కన్నులు మూసి నిద్రించుచున్నప్పు డెవ్వరైన మన శయ్యా సమీపమునకు వచ్చి నిలుచుండిన యెడ, వారిని నిద్రలోనే మనము దర్శింప జాలుదుము.

నీరసపడి శయనించియుండిన మంచముపైనెక్కి, సూలి! కుడిచేతి గట్టి బిగించి, హస్తము పైకెత్తి, లోలో గుచ్చుచున్న దన కత్తి కొనదాని నాకంఠమునకు గురిపెట్టి నాయను పట్టెను. పాపమా నరహంతకుడు తన యజమానుని యాజ్ఞ నిరవహించుచుండెనని తెలియును కాని, తానెట్టి నవవయస్కుఁడగు లోకోపకార పరాయణుని చంపుచున్నాడో లేశమును తెలియనుకదా! వీని పూర్వసంగతి వారెవరైన నిట్టి ఘాతుక చర్యల జేసి యుండిరా? సీతాన్వేషణమున రామునికి తోడ్పడి యా మహాపురుషుని కనేక యుపకారముల జేసిన హనుమంతుని బలగమున కీ నాటి వంటివారు జనించు టెట్లో తెలియకున్నది,

పాతికను నిర్మూలము చేయుట నిజముగ సులభసాధ్యముగు నుండెను! కాని యంతలో గోలో కన్నులు విచ్చెను. నిద్రాపరుడైనట్టి తన చెంత నేయున్న రివాల్వరుదీసి యొక్కటే ల్చెను. కాని యతడా నర్కటమును గోలో కన్నులు విచ్చెనని యీ యవమానకార్యమును భరింపక యతడాయన తుపాకిని నీయకపూర్వమె ఆతనిని కొండెను. గుండ్లలో నొకటి నాపుడతని భుజముపై బొడిచెను. కాని 'గోలీ' గుండు దెబ్బవలన వెంటనే ప్రాణము గోల్పోయి నేలబడెను.

సుమనాటి నేలపైమున గోరి నీ గారోటకలో పైపు ... సూర్యుడు, త్వరగా సాగె కాంతిమునై నేమో యని ప్రొద్దు ప్రాకు చుండెను.

# కోటీశుతనయ

## ఎనిమిదవ ప్రకరణము

### ఛాయాపటము!

"మ॥ ధనమా, మానవమానసాపహరణోద్యచ్చింతనో న్నిద్రిసా
ధనమా, సౌఖ్య రసాణు సంతతవన చింతాపావకాధార కేం
ధనమా, దుష్పథమాయి వైషయిక సంతానైకతాదాయి బం
ధనమా, ముక్తిక్షాప నీవు, మానవ ధనద్రాక్షిణ్యమాస్ నీవుమా."

వేంకటకవి గ్రంథమాల, తృతీయాచార్కిచి— పేరితము.

"రావెన్ రెస్టు" మందిరమున బ్లాకీ యొంటరిగ దన గదిలో గూర్చుండి, నోట నొక సువాసనగల పొగచుట్ట నుంచుకొని, హస్తమున నొక వార్తాపత్రిక బట్టుకొని, చదువుకొనుచుండెను. "గౌరవనీయుఁడగు డాక్టరు రోలో మహాశయుని యాకస్మిక మరణము" అను వార్త పెద్దమ్ముల్లో నా పత్రికయందు పొందుపఱచియుండుట గమనించుచుండె, బ్లాకీ త్వరపడి లేచి, నిలబడి, నోట నున్న చుట్ట దీసి పారవేసెను. నిజపత్ని యగు రోజా యప్పుడే దుస్తుల మార్చుకొని లోనికివచ్చి, మగని త్వరపాటును గని, యచ్చెరువడి, "నాధా, యేమిటి కట్టులికిపడితిరి?" అని వానిని తీక్ష్ణముగ జూచుచు నడిగెను.

కొంతదనుక నేమియు బ్రత్యుత్తర మీయక, బ్లాకు వారల పత్రికవైపు జూచి, హస్తమును వస్త్రములను నుంచుకొని, తన్న తెల్లగాలిని చూచి, పకపకన నవ్వెను. ఎద్దియో సంతోషకరమగు విషయమని తలచి, రోజా భర్తను సమీపించి, భుజముపై జేయివేసి, చిరునవ్వుతో క్షణముఁదనుక వాని మోము

నిదానించి, పిమ్మట టేబిలుపై పడియుండిన వార్తాపత్రిక నందు కొని చదివెను. తోడనే, యిదివరకు మందహాసప్రవృత్తమై యుండిన యామె ముఖబింబము నిశ్చలత నొంది కాంతిహీన మయ్యెను. పత్రికయం దామె చూచిన విషయ మిట్లుండెను:-

గావనీ మూలగు

## డాక్టర్ రోలో మహాశయుని

**ఆ క స్మి క మ ర ణ ము !**

కడచినరాత్రి యాయన సుఖనిద్ర నున్న యవసర మున, గదిలో నొక పెద్దజాతి మర్కటము ప్రవేశించి, మంచము నెక్కి, యొక చురకత్తితో నిరూపకుని యెడ మభుజముపై బొడిచినది. కోతి గదిలో నేలపై గుండు దెబ్బవలన జచ్చి పడియున్నది. మోటుగాయము తగిలి యుంటచే, రోలోగారు మంచముపైనుండి లేవ నశక్తులై యుండిరి. ప్రక్కనేయున్న గంట నాయన మోగింప, పెర్సీ యను సేవకుడు లేచి గదిలోనికి వచ్చి చూచెను. యజమానుని యాజ్ఞప్రకారము డాక్టరు కెన్నీకి వర్తమానము బంపబడెను. ఆయన వచ్చి, తగిన యుపచారముల జేసెనేకాని, రక్తము స్రవించుచునే యుండెను. ఉదయమున డిటెక్టివ్ ట్రేసీ, యిన్స్పెక్టరు, మేయో మొదలగువా రందరును వచ్చిరి. లాలీ మందిరపు యజమానురాలగు మేరీ కూడ వచ్చి యాయన దరి గూర్చుండెను. గాయము తుద కాతని సొమ్మసిల జేసి, ప్రాణముల హరించెనని తెలియవచ్చినందుల కందరును దుఃఖించవలసియున్నది.

సహజముగ నాడువారు మెత్తని హృదయము గలవారు. పాపభీతి వారి కధికము. సుఖదుఃఖములు వారి చేతముల నల్లల లాడించునట్లు, మగవారిని చేయజాలవు. నిరూపకుడు చనిపోయె నని తెలియరాగానే, రోజా వ్యాకులచిత్తయై, తొలుత నా పత్రికలోని వార్త విశ్వసించక, మరల జదివి, బ్లాకీ నుద్దేశించి,

"ఇది నిజమే యందువా?" అని మెల్లగ బ్రశ్నించెను.

"ఏమి? యనుమాన మెందుకు? మన 'కూలీ' వానిని భుజముపై బొడుచుట నే గన్నులార జూచితిని. ఆ గాయము వలన రోలో చచ్చియుండుట కభ్యంతరము లేదు. కాని పాపము నోరులేని జంతు వొకటి మృతి నొందవలసి వచ్చెగదా యని విచారించుచున్నాను. 'కూలీ' చాల విశ్వాసముగల కత్తి!"

తన వైరి చచ్చెగదా యని ముదమందుచుండిన మగనిపై నొకసారి దీర్ఘముగ జూచి, యా మగువ మొగము దించుకొని, "పాపము శమించు గాక!" అని తనలో మెల్లగ వినీ వినబడునట్లుచ్చరించుకొనుచు, వెనుదిరిగి, గది వీడ బోయెను.

ఆమె నడవడిక గనిపెట్టి, బ్లాకీ ముందొక యడుగు వచ్చి, సుందరిని కరమున బట్టుకొని, "రోజా, ఏ మట్లు గొణుగుచు నరుగుచున్నావు? రోలో మృతి నొందుట నీ కంతగా నిష్టము లేనట్లున్నది—కారణమేమి?" అని యడిగెను.

"ఆయన మరణించిన మన కేమిలాభము?"

"సరిసరి—అటులనా యంటివి? రోలో చచ్చిన వెనుక మన మే కార్యము దలపెట్టినను నాటంకము లుండవు. వాడు సామాన్యుడు కాడు. ఈ కేసులో రోలో, పానకములో పుడక వలె నడ్డువచ్చి, నే దలపెట్టిన కార్యముల కన్నిటికిని భంగము

గలుగజేయుచున్నాడు. లేకున్న నే నీసరికి గోటీశ్వరుడనే."

"నాథా, నిజమే కాని, విత్తమున కాసించి, యొక యుత్తమపురుషుని వధించవచ్చునా?" అని రోజా మెల్లగ విచారసూచక కంఠముతో బలికెను.

"న్యాయాన్యాయ విచక్షణలలో దిగి, స్వలాభముల నాగొట్టుకొనువానికి నా యుద్యోగము తగదు" అనుచు బ్రాకీ కోపించెను మొగ మెఱ్ఱజేసి రోజావైపు జూచెను.

"కాని యొకప్పుడు 'నిరపరాధుల దుఃఖపెట్ట' నని నాతో వాగ్దానము చేసియుంటిరే! లాలీని నిడతేర్చుటకు నే నేమైన నాటంకము జెప్పితినా? అప్పటి స్థితిగతులు తల ముంచి తాటి ప్రమాణమై యుండెను. లాలీ మిక్కిలి పట్టుదలతో గుట్టు బయలు బెట్ట సిద్ధపడెను. సర్వతుణ నీ కష్టము వినిమ్మై యుండెను. లాలీని వధించకుండినచో, నీ కష్టము ముప్పు తెప్పకుండును. కాని, పాపము రోలో మన కేమిహాని యొనర్చెను? అష్టకష్టములకు లోనైన యొక యనాథను కాపాడుచున్నాడు. చాల చిన్నవాడు కాడను. లాలీ యన్ననో, మిగుల వృద్ధుడు. లోకానుభవము లన్నియు దీరినవాడు."

"అయిన, రోజా,—ఈ యుపన్యాసము నిచ్చుటలో నీ భావ మేమి?" అని మొగము చిట్లించుకొనుచు, బ్రాకీ యడిగెను.

"ఏమియును లేదు. రోలో మరణము నాకు మిగుల విచారము గలుగుచున్నది. అదియునుగాక, మా మేనమామ గారి మనుమన వాని యనుస్పుల హరించుటలో ఘనత యేదీ? బుద్ధికుశలత జూపుకొనుటకు నాకు నవకాశ మొసగి, వానిపై గట్టి గట్టవచ్చును—అది నిందనీయము కాదు. ధర్మయుద్ధమున జయ

మూఁగిన గదా చెప్పు!" అనుచు రోజా యేమియు జంకక,
ధైర్యముతో దన యూహల నన్నిటిని వెలిబుచ్చెను.

ఆమె పల్కుల నాశ్చర్యముతో నాలించుచు, బ్రాకీ కొంత
సేపటివరకు నేమియును మారు వలుకక, యూరకుండెను. పి
మ్మట వాడొక వాలుకుర్చీపై గూర్చుని, నిజపతి నొకపక్క
యాసనముపై గూర్చుండజేసి, తదేకదృష్టితో నామెను జూ
చుచు, "అయిన రోజా, రోలో గతించెనని నీవింతవగవనేటికి?
వానిని నే జంపుట నీ కిష్టము లేకుండిన, దొలుతనే యట్లేల
నాతో జెప్పకుంటివి?" అని యాలోచించుచు బల్కెను.

"మున్ముందు 'నన్నే విషయమున గూడ వ్యతిరేకముగా
మాటాడవల'దని యాజ్ఞాపించితివే. అటుపై 'కూలీ' ని నీవు దీ
వింప నన్ను బిలచినదనుక, నాకు నీ యుద్దేశ మేమియు దెలి
యలేదు. ఇంత శీఘ్రముగ నీ విట్టి సాహసకృత్య మొనర్చెద
వని నే ననుకొనలేదు. అదిగాక, 'కూలీ' ని నీవు చేరదీసి దు
వ్వునపుడు, 'తొందరయేల' నని నే ననలేదా? నా మాటల
నప్పు డేమైన బాటించితివా? ఇప్పుడు వగచి యేమిప్రయోజ
నము? నిరపరాధులగు రెండు ప్రాణము లిప్పుడు వృథా నశిం
చినవి! రోలో యొకడు—మన 'కూలీ' యొకటి! కోతిని చేతు
లారా నీవే చంపుకొంటివి!"

"రోజా, ఆలోచించక నే నీకార్యము జేయలేదు. రోలో
వలన నాకు హాని రాగలదని యెంచి, యిట్టిపని కియ్యకొంటిని.
అందుకు దోడు ధనాశ కూడ మెండాయెను. అయిన దయి
నది. ఇప్పుడు వగచిన లాభ మేమి? ఇటుపై కర్తవ్యము నా
లోచింపవలెను. నీట దిగినవెనుక లోతుకు జంక రాదు. పోని

ము—పీటరు చెప్పిన 'పీలు' విషయమై నీ వేమం దువు?" అని బ్లాకీ భూతాపు సమాధానపరచుచు, నడిగెను.

"నా కేమియు దెలియదు. ఇటుపై నాతో నేమియు జెప్పకయే చేయుచుండుము" అనుచు నలిగినదానివలె, కుర్చీ నుండి దిగ్గున లేచి, వెనుదిరిగి లోనికి జన నెంచెను.

వెంటనే బ్లాకీ యామెను దన కరమున బట్టుకొని "రోజా, నీవుకూడ నిట్లే యనిన, నా మనసె ట్లుండును? నీ పలుకులు ములుకులవలె నా హృదయసీమ నగులుచున్నవి. ఆలోచింపక నీ వనుచుండిన మాటలు నా కెంతయు నొచ్చుచున్నవి। కార్యసిద్ధికై నే నింతటి తెగింపు పని బూనితినని నీ వెరుగుదువు. టామీ మృతినొందుట యింత చేసినది." అని మెల్లగ ననెను.

"టామీ చచ్చినట్లు రూఢిగ దెలియదే? 'తుపాను' నశించినచో, వా డేటికి చావవలయు? అదృష్ట వశమున బ్రతికి యుండునేమో, యని యేల దలపరాదు?.........ఏ మైనను నీ వీ విషయమున జాల తొందర పడితివి! నాకందుకు మిక్కిలి విచారముగానున్నది. నిజముగ రోలో మరణించియే యున్న—"

"రోజా" అని యింక నేమో యనుచుండగనే బ్లాకీ యామె నాపి, "రోజా, నీ కింక నిట్టి యనుమాన మేల దట్టుచున్నదో తెలియకున్నది! 'మరణించియే యున్న—' అని యనుటలో నీ యుద్దేశ మేమి?" అని ప్రశ్నించెను.

రోజా యేమియు బదులు పలుకక, యూరకుండెను.

* * * * * *

"ఏమిది? ఈ మగువ యేమియు విచారములోనున్న దానివలె నగుపడదే? అరే, నా నీడ జూచి నేనే భయపడితిని!

ఆమె నిశ్చయముగ వానిని ప్రేమించియుండదు. లేకున్న నీ సంగతికి తల్లడిల్లుచుండునా? రోలో యామె ప్రియుడైయుండినచో, వాని మరణ వార్త కామె యెంత దుఃఖించవలసి యున్నది?" అనుచు తనలో నింకనేమో తలపోసి కొనుచు, పీటరు నాటి యుదయమున లాఫ్రి మందిరమున యాఫీసు చావడిలో బచారు చేయుచుండెను.

ఇంతలో రాస్ మేడ మీదికి వచ్చి, ఆఫీసులో బ్రవేశించెను. పేటరును పలుకరించి, వాడంత దన యథాప్రకారము కూర్చుని పని చేసుకొనుచుండెను.

"రాస్—నేటి పత్రికలో రోలో చనిపోయెనను వార్త జూచితివా?" అని పేటర్ సెక్రెటరి నుద్దేశించి యడిగెను.

"చూచితిని. పాపము చాల యోగ్యమైన చిన్నవాడు. నాకు పరిచితుడు. ఆయన గతించెనని విన్న దగ్గర నుండియు నా మనసు మనసువలె లేదు. నా యజమానురాలెంత విచారించుచున్నదో? ఆమెకు రోలోపై విశ్వాసము మెండు. తన తండ్రి హత్యా కేసులో నామె ప్రత్యేకముగ వానినే నియమించినది." అని సెక్రెటరి తన విచార గ్రస్తతను వెలువరచెను.

"ఆమె మన మనుకొనినంత దుఃఖములో లేదు! ఉదయమున క్రేసీ లన రోలో మరణవార్తవిని, యామె లోకమునకు వెరచి, యొకసారి శవము జూడనేగెను. మరల వెంటనే మోటారుపై యరుదెంచెను. కాని యెవ్వరితోడను మాటలాడకున్నది." అని పీటర్ ఆశ్చర్యముతో ననెను.

రాస్ త్రుళ్లిపడి, "ఏమి? ఆమె విచారగ్రస్తురాలివలె లేదా!" అని, కనులు పైకెత్తి యాతురతతో బ్రశ్నించెను.

"లేదు"

"ఓయ్యా, నీవు పొరబడియుందువు. ఆమె యంత కఠిన హృదయ కాదు. అందులో గోలోయే స్మృతిపొందెనని వినినప్పుడామె యాందోళన మెట్లుండునో, నాకు తెలియును" అని సెక్రటరి పలికెను.

*　　　*　　　*　　　*

నాటి సాయంకాలము జూలియా మేరీ లిరువురును కూర్చుని సంభాషించుకొనుచున్న సమయమున, పెలిస్ఫర్గులో టెలిఫోను నుండి గంట వినవచ్చెను. బాలికల నిరువురను లేబొరేటరీకొకసారి రావలెనని ట్రేసీ ప్రార్థించెను. వెంటనే బయలుదేర నాయత్తపడి, మేరీ తన మోటారును సిద్ధము జేయుమని యొక సేవకుని కాజ్ఞాపించెను. ఆమె జూలియాతో మేడ దిగనున్నప్పుడు, రాస్ యెదురుగ వచ్చి, మేరీనుద్దేశించి, "నాకొక మూడు దినములు సెలవొసగ వేడుకొన్నాను. అవసరమగు కార్యముపై నేటిరైలుపై నే నొక గ్రామమునకు బోవలసియున్నది." అని పలికెను.

"అట్లనే కానిమ్ము. త్వరలో మరలి వచ్చుటకు ప్రయత్నింపుము. ఆఫీసు మూసి పొనుము" అనుచు మేరీ వానికి సెలవొసగి, మేడదిగి మోటారు నెక్కెను.

పీటరు, సోఫియాను తోడ్కొని యెన్నో దినుసులను కొనుటకై బజారునకు పోయియుండెను. పాలీన్ మాత్రము గృహముననే యుండెను.

మేరీ జూలియాలు లేబొరేటరీకి జేరునప్పటికి గచ్చుట యథాప్రకారము, వాకిట పెస్సి కూర్చుని యుండెను. లోని

జని, వాడు ఛేబ్రిసీకి మేరీ రాక నెరుగ జేయగనే, "రమ్మనుము" అని ఛేబ్రిసీ పల్కెను. పెన్నీ వారల దోడ్కొని యొక గది బ్రవేశించెను. ఛే. సీ., కెన్నీ, మేమోలు ముగ్గురును మాటాడుకొనుచు నాగదిలో గూర్చుండి యుండిరి. మేరీ జూలియాలు కూడ నచట సుఖాసీనులైరి. పిమ్మట వారందరును చాల సేపటివరకు నేమో మాటాడుకొనిరి.

లేబొరేటరీవీడి, మరల లాలీ మందిరమునకు మరలుచున్నప్పుడు, మోటారులో సంభాషించుకొనుచు, బాలిక లిరువురును యుప్పెనగా నవ్వుకొనుచుండిరి.

* * * * *

నాటిరేయి లాలీ మందిరమున నందరును కమ్మగ శయనించిన వెనుక, పీటరు లేచి తన గదిలోనుండి వెలుపలికి వచ్చి, ద్వారము చెంత నొక్కింత దనుక నేమో యాలోచించుచు, నిలచెను. చేత నొక తాళము బట్టుకొని వాడు చప్పుడు జేయక, "రాస్ ఆఫీసు" చావడి ద్వారమువద్దకువచ్చి, మెల్లగా దలుపుల దీసెను. ఆఫీసు లోనికి జని, మరల గవాటము మూసి, యార్పియుండిన దీపముల వెలిగించకయే, చీకటిలో కొన్ని యడుగుల దూరము నడచి, కొంచె మాలోచించి, తన జేబునుండి యొక విద్యుద్దీపము దీసి, వెలిగించి, చేత బట్టుకొని నాలుగు వైపుల బరీక్షించెను. అంత నొక మూలకు వాని కొక యినుప "సేఫ్" (అనగా ఖజానా దాచుకొను పెట్టె) యగుపడెను. లాలీ వ్రాసియుంచిన 'వీలు' కాగితమా 'సేఫు'లో నుంచబడినట్లు బ్లాకీ వానికి దెలియజేయ, పీటర్ వాని నడిగి యెట్లో వాడు సంపాదించి యుంచుకొనిన తాళముల నడిగి పు

చ్చుకొని సులభముగా సేఫ్ తెరచి, తన ప్రకాశమానమైన చేతి లాంతరు వెలుగులో, పెట్టెనంతయు గలయ వెదకి దనకు గావలసిన కాగితములను సంపాదించెను. పిమ్మట మరల సేఫ్ తాళము బిగించి, యానందముతో మెల్లగ దగ్గర నవ్వుకొనుచు, ఆఫీసునుండి వెలుపలికి వచ్చి, తలపులు మూసి, తన పడక గది జొచ్చెను.

ఆ సేఫ్-రహస్యము నెరిగియుండినచో పీటర్ తగిన జాగ్రత్త వహించి యుండును. కాని పెట్టె గుట్టు వానికేమియు దెలియదు. అది యొక అమెరికా దేశపు కొత్తరకము పెట్టె. మిక్కిలి బలిష్ఠమై యుండుటయే గాక, యీ ఖజానా పెట్టెకు దొంగల బట్టు నేర్పుకూడ గలదు! సేఫ్ లోపల నొక కెమేరా యంత్రము నేర్పాటు చేయబడి యున్నది. పెట్టె తెరువ బడగనే, తెరచువారి రూపపటము దానికి దెలియకనే ముద్రించబడును. వన్నెతొంగిని పీటర్ రూపపటము స్పష్టముగ ముద్రించబడి, సేఫులో నిమిడియుండెను. ఆ సంగతి వానికణుమాత్రము దెలియకుండెను. ‘వ్రతులు’ సంపాదించగలిగినందుల కపరిమితానంద మంది, పిటర్ తత్క్షణమే గృహము నుండి వీలు జేసికొని వెలుపలికేతెంచి, బ్లాకిని కలసికొనుటకై చీకటిలో నడచుచుండెను.

“బ్లాకే నిజముగా సామాన్యుడు కాడు. మాట్ల ఖరారు ప్రకారము మున్ముందు రోజులోనే చంపగలిగినాడు! వీలు సంపాదించుటకు నాకు తోడ్పడి, యీ తాళము చెవుల నొసగను— ఎట్లుపదేశ మిచ్చెనో, యట్లే నడచి చూడ, నిజముగా నాయత్నము ఫలించినది. వాని కా తాళము లెట్లు దొరకెనో తెలి

యయున్నది. నాకు మోక్షము నాకేను జేయగలుగునా, నా కింక దైవము నాడే!" అనుచు దిగులో దలపోసికొనుచు, పలుక చకుచుండెను.

కొంత దూరమున నీకటిలో సరగిన నీడ, నాకెదె భుజముపై నెవరో తట్టినట్లయ్యెను. వెంటనె నెనుదిరిగి చూడ, బ్రాకేమో చిరుగన్నులో దనముంచు నక్షత్రములుండుటచే, పలు రాశ్చర్యపడి పోయెను.

* * * * * *

మరునాడు మధ్యాహ్నము కోటిగారి మేడ వద్ద పెక్కుమంది గుమిగూడి యుండిరి. గ్రామము వారు వెను వబడి యుండెను. హాలులో నొక [illegible], [illegible] యుండెను. చెక్కవాకిట నిలబడి, సామానులను జూచుచుండెను. గ్రామమువద్ద మూగిన జనులు నారిలో నాలు విధముల మాటలాడుకొనుచుండిరి. 'ఇంటియజమాని [illegible] గించిన వెనుక [illegible] గ్రామము [illegible] కేదా [illegible] మంచునుందురు?'— 'ఎప్పటికి కెవ్వరి కేగెనొ యెవ్వరో తెలియునుకదా?'— 'భువి నేదియు శాశ్వతము కాదుకదా?'— అని యిట్లు [illegible] వచ్చి నవ్వా వారనుచుండిరి. నాడు వేలము వేయబడు సామానులు కొన్ని ఒకరి మనుకు పెట్టబడెను. వేలము వేయబడునని, చా కచేరిలకు వస్తువులకొనుటకై పలువురు వచ్చియుండిరి. పెక్కు సామానుల నన్నిటిని వరుసగా కూలీలచే బరపించి, సరి జూచుచుండెను. బండ్లు, బగ్గీలు, మోటారులు, గుర్రాలు, వరుసగా నిల్చి సాగుచుండెను. ఇంటి యావరణములో నొకరియనునకై కుర్చీలు, బీరువాలు, మేజా బల్లలు, అద్దములు, పటములు,

సామ్రాలు, చిత్రపటములు, లాంతరులు, పుస్తకములు, కొలువులు మొదలగు నన్నియు నుంచబడెను.

వేలాము ప్రారంభమగు సమయమునకు పెద్ద మోటారు కారొకటి వచ్చి వాకిట నాగెను. అందొక పురుషుడును వానితో నత్యంత సొగసుగ నుండిన యొక స్త్రీయు కూర్చుండిరి. ఆపురుషుడు వాహనము నుండి దిగి, వాకిలి సమీపమున నిలువబడి యున్న యొక యుద్యోగస్తు నుద్దేశించి, "యజమాన్యా, సామాగ్రి యిప్పుడెవరి యాధీనములో నున్నది?" అని ప్రశ్నించెను.

"రోలో చనిపోవునప్పుడు లేబారేటరీకేగిన యుత్తరక్రియ కప్పగించెనట! రోలోగారి వకీలను వచ్చియున్నారు. ఆయనే సామగ్రిని విక్రయించుచున్నాడు." "అట్లనా? సరియే"

ఇంతలో మరియొక పెద్ద మోటారు వచ్చి, లేబారేటరీ ముఖద్వారములో నాగెను. అందు జూలియా మేరీ యిద్దరును కూర్చుని యుండిరి. "జూలియా, మన మిప్పు డీ స్థానమునకు వచ్చుటకేమి పని?" అని మేరీ తనచెల్లెలి నడుగ, నామెయును తలయూచి, "యజమానులనే కాని" యనెను.

వేలాము ప్రారంభమైన కొంతసేపటికి, మేరీ యేమియు కొనకుండెను. జూలియా మాత్రమొక భూమాపటమును దీసి యుంచుకొనెను. చిల్లర సామానులు మిక్కిలి చౌకధరలకు విక్రయించబడుచుండెను. మేరీ నాకపూర్వము మోటారుపై నెక్కి వచ్చిన దంపతులు, యితరులకన్న నధికముగ కొనుచుండిరి. "రోలో నాకు చిన్ననాటి నుండియు ప్రాణస్నేహితుడు. మేమిద్దర మొక్క స్కూలులో జదువుకొంటిమి. వాని వస్తువులపై నాకభిమానము మెండు. వానిగనే భావించి, యీ

వస్తువు నావద్ద నుంచుకొనుము" అనుచు నాపురుషుడు తా నంత సామానేల గొనుచున్నా'డని యడిగిన వారితో నెల్ల జెప్పుచుండెను. పుస్తకముల వేలాము వచ్చునపుడా పురుషుడు" "అన్ని గ్రంథములను కలపి యొక్కసారి వేలాము పాడుడు, అని సలహానిచ్చెను. అందు కెల్లరు నంగీకరించిరి ఎంతధర కైన నా గ్రంథముల దానే కొనుట కా పురుషుడు నిశ్చయించుకొనెను. కాని, మూడవ సారి పాటకు, వానికన్న నధికవెల, దాపాడి మేరీ తా గ్రంథముల నన్నిటిని తీసికొనెను. అందు కా పురుషుడు కోపించుకొని, "స్త్రీల కీ గ్రంథము లేలనో!" అని తన ప్రక్కనున్న వారితో మెల్లగ విసుగుకొనుచు ననెను.

"స్నేహమే!—రాలోపై నామెకు గల భక్తిచే మేరీ కొనినది" అని ఒకడు బదులు పలికెను. కోపించుకొనుచు నాపురుషుడు మేరీనై పొక్కసారి నిదానించి చూచెను. మేరీ, మోటారులో గూర్చుని యుండి, యా పురుషుని ముఖవైఖరి గమనించి జూలియాతో మెల్లగ నేమో చెప్పి, చిరునవ్వునవ్వెన. అంత జూలియా, యా పురుషుని వై పొక్క సారి చూచి, యామె కేమి దట్టినో కాని, మేరీని భుజముపై దట్టుచు, "యిప్పుడే వచ్చెద నుండుము" అని పలికి, మోటారునుండి దిగి లేహారేటకీ హాలులోనికి జనెను. పెర్సీ జూలియా లేమేమో కొంతసేపు మాట్లాడుకొనిన పిదప, మేరీవైపు కోపదృష్టితో జూచిన పురుషుని పెర్సీ నిదానించి క్షణముదనుక జూచెను. పిమ్మట వాడు జూలియా చెవిలో నేమో చెప్పి, యామెను మరల మేరీవద్దకు బంపివేసెను. జూలియా మోటారుపై నెక్కి, తన చెలియ ప్రక్క గూర్చునెను.

"మేరీ, యిప్పుడేలనో యాపురుషునివైపు జూచుటకు నాకు భయమగుచున్నది."

మేరీ పక్కున నవ్వి, "ఎంత సంగనాచివే? నీకెప్పుడు నిట్టి బెదరులే కలుగుచుండును. ట్రిసీతో గుసగుసలాడి యిప్పుడే రాబట్టి, యా యువకునితప్ప, నింకేపురుషుని చూచినను నీకు భయమే!" అని యెగతాళి జేయసాగెను.

"చెలీ, పరిహాసము కాదు. నిజముగనే భయపడుచున్నాను. నామాట నమ్ముము." అనుచు జూలియా, రహస్యముగ మేరీ చెవులో నేమో గొణిగెను.

అంత మేరీ భయాశ్చర్యములతో గక్కురు మనెను. గాని వెంటనే యేమో సమాధానము జేసికొని, జూలియా చెప్పిన యాలోచనకు సంతసించి, యామె చేతినుండి కెమేరాను తా దీసికొనెను. యంత్రమును సరిజూచి, మేరీ యంతట నాపురుషుని రూపపటమును తీసెను.

"చెలీ, మేరీ, ఆ మోటారులో నున్న యువతి వాని సాధ్వి వలె నున్నది?"

మేరీ తలయూచి, "అవును కాబోలును. ఆమె 'ఫోటో' గూడ దీసెద నుండుము" అని కెమేరాను మరల సరిచూచి పట్టుకొనెను. ఆ దంపతుల ఛాయాపటముల దీసిన వెనుక, మేరీ జూలియా లొండొరుల జూచుకొని, చిరునవ్వు నవ్విరి.

వేలాము ముగిసిన పిదప, ట్రిసీ లేచి, దుస్తుల సవరించుకొని, తన పెంపుడు కుక్కను వెంట బెట్టుకొని, చేబెత్తము నాడించుచు, మెల్ల మెల్లగ నడచి బిల్లీహోటేలుకు బ్రయాణమందెను. హోటేలుకు వచ్చి, యందరికన్న నధిక సామగ్రి

కొని, యీ పాలిమగలు సామానుల మోటారులో బంపి వేసి, బిల్లీ హా  టేలువద్ద దిగి, లోనికి జనిరి. సేవకు డొకడు వచ్చి, సలాము చేసి, కూర్చుండుట కా దంపతులకు యాసనముల చూపి, "ఏమి కావలయు?" నని సవినయముగ నడిగెను.

"బిల్లీ యెక్కడ?"

ఆ సేవకు డంత లోనికేగి, యజమానుని దోడ్కొని వచ్చెను. బిల్లీ యూ వచ్చిన వారిని బహుకరించి. లోనికి రమ్మని చేసి, వారిని దోడ్కొని యొక గదిలోని కేగెను. గది జొచ్చిన వెనుక, దలుపుల మూసికొని, వారు ముగ్వురును సుఖాసీనులై, తమలో దా మేమో రహస్యముల మాట లాడుకొనజొచ్చిరి.

హోటేలుకు వచ్చుచు, టేసీ మార్గమున నొక పోలీసు భటుని పిలచి, తన డైరీపుస్తకము నొకసారి తెరచి చూచి, వాని నిట్లు ప్రశ్నించెను:

టేసీ—ఓయీ, అరగంటలోపున నీ మార్గమున నెన్ని మోటారు లేగి యుండెనో, చెప్పగలవా?

పోలీసు—సుమారు రే డెనిమిది పోయి యుండును?

"గోధుమ వన్నె మోటారు రం దేదైన నుండెనా?"

"(కొంచె మాలోచించి) అట్టి రంగువి రెండు బండ్లు పోయినట్లు జ్ఞాపకము."

"రెండును, ఒకే సైజువా? లేక—"

"కావు—అం దొకటి పెద్దదియు, మరొకటి చాల చిన్నదియును."

"పెద్దబండిలో నెందరు కూర్చుండిరో తెలయునా?"

"బండి నడుపువాడు కాక మఱి యిరువురు."

"వా రెవరో యెరుగుదువా?"

"ఎరుగను. ఎవరో ధనికులవలె నున్నారు. భార్యాభర్త లనుకొందును."

"పోనిమ్ము; ఆ మోటారు నంబరు చూచితివా?"

"చూచితిని కాని జ్ఞాపక ముంచుకొనలేదు."

"మోటారే వైపుకు బోయెనో చెప్పగలవా?"

"ఆవైపు (అని బిల్లీ హోటేలున్న దిక్కు వ్రేలితో జూపెను)."

'సరియే,' యనుచు, పోలీసువాని చేతిలో నొక నాణెము నుంచి, వడి వడి హోటేలువైపు ట్రేసీ నడచుచుండెను. శునకము వెన్నంటి యాయనతోనే యరుగుచుండెను. హోటేలుకు జని, ముందుచావడిలో నున్న సేవకుని దగ్గరకు బిలచి, మోటారుపై నిప్పు డెవరైన నిచ్చటికి వచ్చియుంటిరా?" అని ప్రశ్నించెను.

"ఎవరో యొక పురుషుడును, వాని చెలియు గలసి వచ్చిరి" అని వాడు ప్రత్యుత్తర మొసగెను.

"వారేరి?"

బిల్లీ వా రిరువురను వేరొక గదిలోనికి దోడ్కొని పోయెననియు, వారేదో రహస్యము మాట్లాడు కొనుచుంటచే గాబోలు, కవాటము మూసి లోన గూర్చుండిరనియు, సేవకుడు బదులు చెప్పెను. ఆలస్యము జేసిన మంచిదికాదని, ట్రేసీ వెంటనే కొంచెము పైక మా సేవకుని కొసగి, యా గదివద్దకు దన్ను దోడ్కొని పొమ్మనెను. తొలుత నొకింత జంకినను, చేతనున్న నాణెము జూచి, యభ్యంతరము జెప్పక, వాడు

ట్రేసీ నచ్చటికి దోడ్కొని పోయెను. సేవకుని పొమ్మని, కవాటమునకు సమీపమున నొక మూలను నిలువబడి, ట్రేసీ చెవుల రిక్కబెట్టి పొంచి యాలించుచుండెను. బిల్లీకంఠము ట్రేసీ యెరుగనిది కాదు. స్త్రీకంఠము సులభముగ బోల్చవచ్చును. ఆ మూడవ వాని గొంతుక యా నూతన పురుషునిదై యుండవలయునని ట్రేసీ నిర్ధారణ జేసికొనెను. వారి సంభాషణ యంతయు వానికి స్పష్టముగ వినరాకుండెను. మధ్య మధ్య కొన్ని పదములు దెలియనే తెలియకుండెను.

స్త్రీ—అయిన బిల్లీ, వానిజూడ నీకేమీ దెలియదా?

బిల్లీ—తెలియదు. కాని 'తుపాను' ......నిశ్చయము.

పురుషుడు—'తుపాను' లో నెక్కిన వా రెవరును జీవించి రాలేదా?

బిల్లీ—నాకు తెలియదు.

స్త్రీ—వాడు మృతినొంది యుండుననియే యందువా?—బిల్లీ, నీ యభిప్రాయమేమి?

బిల్లీ—చచ్చెననియే నానమ్మకము.

స్త్రీ—..........................................

పురుషుడు—రోజా, నీ కెందుకిట్టి యనుమానము. కలుగుచున్నదో తెలియకున్నది. రోలోగూర్చి కూడ తొలుత నీ విట్లే యంటివి?

స్త్రీ—పోనిమ్ము ఆ సంగతి యిప్పుడేల...బిల్లీ, నీ భార్య యేమిచేయుచున్నది?

బిల్లీ—నెల్లీయా? ఆమెకు శరీరమున బాగులేదట.

పిమ్మట కొంతవఱకు నెవ్వరి మాటలును ట్రేసీకి విన

రాకుండెను. కుర్చీనుండి గదిలోని వారిలో నొకరు లేచి నిలబడినట్లు సవ్వడి యయ్యెను. తోడనే ట్రేసీ యటనుండి వెనుకకువచ్చి, చావడిలో నిలబడెను. కుక్కను పిలచి, ట్రేసీ యొకటి రెండు గదుల దాటి మేడమీదకు జని, నెల్లీ యుండు గదివద్ద నిలచి, తలుపు దట్టెను.

* * * * *

సాయంకాలమున జూలియా చల్లగాలికై సముద్రతీరమున కేగ బయలు దేరెను. సన్నని పట్టుగౌను కట్టుకొని, వక్షస్థలమున నొక గులాబి పుష్పము ధరించి, చేత నొక గిల్టుకవరు పుస్తకము బట్టుకొని యామె మెల్లగా నడచుచుండెను. అస్తమించుచున్న సూర్యుని బంగరు కిరణములు చెట్ల సందులనుండి యామెపై బడినప్పుడు, జూలియా సహజ సౌందర్యము ద్విగుణమై, కన్నులకు విందొసగుచుండెను. పట్టువలె మెత్తనై, యుంగరములుగా బెరగిన యామె శిరోరుహములు పసిడి వన్నెదాల్చి నొసటిపై బడినప్పుడు, చంద్రుని దోసిరాజన జేయు నామె ముఖకమలము శోభాపరివృతంబై యసమాన సొగసుందనమును సూచించుచుండెను. హాయి హాయి యనిపింప వీచుచున్న మలయమారుత మామె ఫాలతలంబునవ్రాలిన బంగరు ముంగురుల నల్లల నాడించుచు, జూలియా కెంతయో ముదము గూర్చుచుండెను. దూరమున నగుపడుచున్న సృష్టివైచిత్ర్యముల కెల్ల నచ్చెరువందుచు, సుందరి తన హృదయమున నెట్టి చింతను జొరనీయక యానందమ్మున మైమరచి, యరుగుచుండ తన కెదురుగ వచ్చుచున్న యొక తరుణ వయస్కునిపై నామె దృష్టిపారచిరునగవుతో వానింబలుకరించి తొం

దగపనిపై బోవుచుంటివా?'' యని ప్రశ్నించెను. సంతోషముతో వాడును 'లే' దనుచు తల నూచెను. 'జూలియా! నీతో వత్తునా? ప్రస్తుతము మరేమియు ముఖ్యకార్యములు లేవు. బిల్లీ పశాక్రేలు వద్ద పని చాల త్వరగా ముగిసినది. ఇప్పుడచ్చటి నుండియే వచ్చుచున్నాను" అని వాడు చిరునవ్వుతో ననెను.

"నీకిష్టమున్న రమ్ము—చల్లగాలికై పోవుదము." అని జూలియా యన, నా పురుషుడు తన హస్తము నామె బట్టుకొన నొసగి, యామెతో గలసి నడువ జొచ్చెను. "ఫ్రేసీ! మరేమైన క్రొత్త సంగతులు తెలిసెనా!'' ఇంక నెన్ని దినములు మన మిట్లు నాటకము నాడవలెను?"

"కొద్ది రోజులలో నేమైన దెలియవచ్చును."

"పోనిమ్ము — ఆ విషయములగూర్చి యిప్పుడేల మాట్లాడవలయును? వేరే సంగతులున్నచో జెప్పుము—"

"అవును నిజమే—సంతోష సమయమున విచారకరమగు సంగతుల నేల దల్చుకొనవలయు? ప్రకృతి శోభావంతమగు పూతపసిండి మెరుంగుల దాల్చి, వృద్ధుల జీర్ణహృదయముల సయితము ప్రేమామోదముల నంకురింప జేయుచుండ, మనవంటి యువ్వనప్రాయు లేల యట్టి యానందము ననుభవింపరాదు?" అనుచు ఫ్రేసీ యామెతో గొంత దూరము నడచిన పిదప, "జూలియా—ఇచ్చటి దారి రెండు పాయలుగ విభజింపబడినది, చూడుము. ఏవైపు మనము దిరుగుదము?" అని యడిగెను.

"నీయిష్టము."

"అయిన నీ యొంటరి మార్గమున నేగుదము" అని ఫ్రేసీ యామెను నా దారిని తోడ్కొని నడచుచుండెను. వెడల్పు

తక్కువగా నున్నను, ఆదారి కిరు ప్రక్కల సరిపడునను నాటబడిన వృక్షముల శోభచే, కడు రమ్యమై యుండెను. అన్య జన సంచారము లేని యామార్గమున జూలియా పెర్సీలు తమ యిచ్ఛకువచ్చిన రీతి స్వేచ్ఛగా మాట్లాడుకొనుచు, బోవు చుండిరి.

"చెలీ, నే డెంత హాయిగనున్నది?"

"అవును. నే డేకారణముననో నా హృదయము పట్ట రాని యానందమున మునిగి తేలుచున్నది."

"ఆనందము గోక్షీరము వంటిది. మోహాగ్నిపై వెచ్చగి లినచో, పొంగిపొరలుచుండును. నిర్మలమై, మధురమై, శోషిను యవ్వనరోగికి బలము నిచ్చు దివ్యౌషధము! మఱియు నది దీప మువలె ప్రకాశమానమై తన వేడిమిని, నల్దిక్కుల బ్రసరింప జేయును. జూలియా, నీలో జనించిన యామోదజ్యోత్స్న, దివ్యకాంతితో నా హృదయమును వెచ్చజేసి, వెలుగిచ్చు చున్నది."

(చిరునవ్వుతో) "ఈ సిద్ధులభాష నెప్పుడభ్యసించితివి?"

"నీ చెంత నున్న నెట్టి పురుషునికైనను వాని యంతరాత్మ యొకవింత భాషనునేర్పును. ఏమీ—గ్రంథములలో ఈ భాష కదా యుండును?" (అనుచు మెల్లగ నవ్వెను).

"ఉత్తమమూల్య గ్రంథమున నట్టికీర్తిని లే దనుకొందును." అనుచు చేతనున్న పుస్తకము జూపెను.

"అ దే గ్రంథము?"

"రోమియో జూలియట్ నాటకము"

"విషాదాంత నాటకము—కాని, 'రోమియో జూలియ

టుల ప్రేమానురాగము నిరుపమానమైనది. ఆ జూలియటు వంటి యుత్తమ చెలియ నాకును లభించు నను యాశ కలుగు చున్నది."

"ఆ భాగ్యురా లెవతెయో కదా?"

"నీకు గోపము రాకున్న జెప్పెదను."

"నా కేటికి కోపము రావలయు?"

"అయిన వినుము. చాలదినములనుండి నీతో నీవిషయమై ప్రసంగింప నెంచియుంటిని. కాని సమయము చిక్కకుండెను. ఒకానొక స్త్రీరత్నమును నేను మిగుల బ్రేమించుచున్నాను. ఆమెను జూచిన దాదిగ నామెపై నాకు భరింపరాని వలపు కలిగెను. రోమియోవలె నప్పటినుండియు నామనసు కలవరపడెను. నా జూలియట్ నన్నేలుకొనునో లేదో యను భయముతో డెందము బాధ నొందుచున్నది. అన్నివేళల నాసుందరి మోహనాకారమే నా కన్నులకు గనపడుచుండును. నేటికి దైవము మమ్ముద్దర నొకచో జేర్చి, నా ప్రేమను వెలిబుచ్చుటకు సావకాశము నిచ్చెను."

"అందుపై నామె యేమనెను?"

"చెలీ, జూలియా, ఆమె యేమనునో నీవు గ్రహింపలేవా?"

"నీప్రేమను గ్రహించి, వివాహ మాడుటకు సంతసించె ననుకొందును."

"నిజముగ నట్టి యదృష్టమే చేకూరినచో, నేను ధన్యుడనే యగుదును."

"నీమాటలు నా కర్థము గాకున్నవి."

(జూలియా భుజముపై జేయివేసి, యామెను దగ్గరజేర్చి) "ప్రియే, నా మనోహారిణి యగు జూలియట్, జూలియాకాక యిం కెవరగుదురు? ఇన్ని దినములనుండియు, నీ వది పోల్చి కొనలేదా? నాకు నీపైగల గాఢానురాగమును నీవు గన జాల కుంటివా? జూలియా, నిన్ను నే నిక్కముగ ప్రేమించుచున్నాను. నా ప్రార్థన నంగీకరించి నన్ను జేకొనుము. ఆసంధ్య వలె నా ప్రేమము తీవ్రమై, నిర్మలమై హృదయసీమను వ్యాపించి యున్నది."

(సిగ్గుచే దలవంచి, మందస్మిత వదనారవిందముతో క్రీగంట జూచుచు) "సంజవలె నీరాగ మశాశ్వతమై యంధకారమున నస్తమించుననియా యందువు?"

"ప్రేయసీ, నీ వీ విపరీతార్థముల దీసి, నన్ను వేధించిన నే కేమి యానందము? నిన్ను నేను ప్రేమించుచున్నా ననిన, నేల విశ్వసింపవు?"

(తన భుజముపై నుండి ప్రేయసీ చేతిని దీసివైచి) "మిత్రిమా, క్షమింపుము. నన్ను నీవు గాఢముగ బ్రేమించుచున్నావని యెరుగుదును. కాని క్షమింపుము. నిన్ను నే జేకొన నశక్తురాలను."

(నిర్ఘాంతపడి) "జూలియా, నా జన్మము వ్యర్థపఱచెదవా? న న్నేల బడయజాలవు? నన్ను ప్రేమింపజాలవా? లేక—వేరొకని—?"

"ప్రాణప్రియుడవగు నిన్ను నే బ్రేమింపక కాదు. నీవు దప్ప నింకొక పురుషునికి నా హృదయము సమర్పింప నాకు సాధ్యమా? నిన్ను నే నెంత ప్రేమించుచున్నానో దైవమునకే

యెఱుక. నిన్ను భర్తగా గైకొనలేనందుకు నే నెంత దుఃఖించు చున్నానో నీ వెఱుంగజాలవు."

"సుందరీ, మన మొండొరుల బ్రేమించుకొనిన పిదప పెండ్లియాడ నభ్యంతర మేమి? ప్రేమజనిత మగు వివాహము కన్న నుత్తమమేది? నా పల్కుల ద్రోసివేయక, జూలియా! నన్ను బడయ సమ్మతి నిమ్ము. అటంకముల జూపకుము."

అనుచు ప్రేసీ యామెను తన దగ్గరకు లాగి, కౌగిట జేర్చి కడు మోహమున నధరము ముద్దాడెను.

"నా హృదయము హరించిన నీవు నా హృదయేశ్వరు డవే యగుదువు కాని, ప్రేసీ, నన్ను బలవంతపరుపకుము. ఆపై వివాహించిన నేమి ప్రయోజనము? నాచరిత్ర నెరిగినచో, నీవు నన్ను జేకొనవు. నిన్ను ప్రేమించుటచే నేను చపలచిత్తనే యగుదును కాని, నీ సౌఖ్యము భంగపఱచునంతటి దుర్మార్గురాలను కాను......నన్ను వదలుము—నీకు నేను తగను" అని జూలియా యనెను.

"కలికీ, అది వెట్టిమాట. నీవంటి సుందరి రాజాధిరాజునకు తగ దనినను నేను నమ్మను. నీవు నన్ను ప్రేమించుచున్నా వనుట నాభాగ్యము! నీచరిత్ర యెట్టిదైనను సరియే. నీవే నా మనోహారిణివి; నిన్నుదప్ప నే నన్యకాంతను సతిగా గోరను" అని ప్రేసీ పల్కెను.

"అయ్యో, నా తలిదండ్రు లెవరో నే నెఱుగనే! బీద దాన నగు దాసీనే!" అని జూలియా కన్నీరు గార్చుచు, ప్రేసీ వక్షస్థలమున శిరస్సు నానుకొని దుఃఖించెను.

"జూలియా, అంతమాత్రమున నీపై నాప్రేమ తగ్గునని

మొంచితివా? అకీర్తి యనాథవు గనుకనే పూర్వముకన్న నిన్ను నే నధికముగ ప్రేమించెదను. నీకులమెట్టిదైనను, తలిదండ్రు లెవరైనను, నీ చరిత్ర మెంత హీనమైన దైనను—నీవే నా మోహినివి—నా ప్రాణసమానురాలవు—” అనుచు రెండు చేతుల నామె నదిమికొని, మోదార్చుచు శిరము ముద్దిడెను.

“మనోవల్లభా, నేను నీ యధీనురాలను. నిన్ను బడయలేకున్న నే నొరుల బెండ్లియాడుదు ననుకొంటివా? నా దీనస్థితి నీ ప్రేమను క్షీణింపజేయునని వెఱచితిని. నీపల్కుల విని నా డెందము హర్షాబ్ధి నోలలాడుచున్నది. నా కిప్పుడు గలుగుచున్న యానందము జన్మములో నెన్నడును యెఱిగియుండను. ప్రియుల దృష్టి కడు మాంద్యము. కావున మోహావస్థలో నున్న నీవు నిలకడపై నీమాటల మఱతువేమో?” అనుచు ప్రేసీ కంఠము నిరుగేల బట్టుకొని, తన విశాల నేత్రములతో వాని మోము జూచుచు జూలిమీరా సాశ్చర్యముగ బలికెను.

“ముద్దులగుమ్మా, నా ప్రేమ తగ్గునని నీ వొకనాటికిని ఊహింపకుము—హృదయఫలకమున దృఢముగ నాటబడిన ప్రేమబీజము, నీ యధరామృతవర్గముచే దినదినాభివృద్ధిగాంచి జన్మఫలము నొసంగకపోదు” అని ప్రేసీ యనెను.

అంతట ప్రియు లొండొరుల బాహువల్లికల దగుల్చబడి, కొంతదనుక, దనివిదీర బిగి కౌగిటనుండి, యన్యోన్య చుంబనోల్లాసముల బరవశులై, సౌఖ్యాంబుధి మునిగి తేలుచుండిరి.

# కోటీశుతనయ

## తొమ్మిదవ ప్రకరణము

### తోటమాలి

"తే.గీ. మిగుల నుపకారి యైనను మిత్రుఁడైన
కానిపని సేయుమనఁ జేయఁగలఁడే నరుండు?
యరసి పాలిచ్చి పెంచిన యమ్మయైన
విసముఁ బెట్టినఁ గుడుచునే ప్రియసుతుండు?"

—గయోపాఖ్యానము.

"అవును—కాని నీ కిప్పుడేమి భయము? రోలో గతించెను కదా?"

"రోలో కన్న, ట్రేసీని చూచిన నా కెక్కుడు భయము. మొట్టమొదట ట్రేసీయే నన్ను గనిపెట్టెను. వాడు చాల కాని వాడు. ఘడియకొక రూపముతో దిరుగుచుండెను."

"ఇంతకును నీ వొనర్చిన దోషమేమి? బ్లాకీ వలలోజిక్కుట నీ కింత జేసినది."

ఇట్లు తోబుట్టువు లిరువురును గదిలో గూర్చుని సంభాషించు కొనుచున్న సమయమున, మేడమీద కెవరో వచ్చుచున్నట్లు సవ్వడి యయ్యెను.

"చెల్లెలా, నెల్లి! ఎవరా వచ్చుచున్నది? బిల్లీయై యుండును కద? బిల్లీ కింకను నేను వచ్చినట్లు తెలియదు."

నెల్లీ కొంత వినుక జెవులు రిక్కబెట్టి, నిదానించి, ధ్వని బట్టి, "ఛార్లెస్ వచ్చుచున్నది." అని మెల్లగ బలికెను "వాడే కావలెను. అన్నట్లు మరచితిని,—నేడు 'చీకటి పడులోపున రాలేనని' చెప్పియుండెను."

సోదరి పలుకుల నాలించి, బొర్నాడ్ మిగుల యాతురతతో, "'చార్లెస్' అనగా నెవరు?" అని యడిగెను.

"నీ వెరుగవేమో—వాడొక ధనికుని బిడ్డడు. రూపవంతుడగు చిన్నవాడు; యువకుడు; విద్యావంతుడు. చాల యమాయికుడు గూడను. చెప్ప మరచితిని—నిన్ను చూడవలెనని చాల కుతూహలముతో నున్నాడు." అని నెల్లీ చెప్ప సాగెను.

"నీకు వాని పరిచయ మెక్కడ?"

"పరిచయమే కాదు—స్నేహ మనుము! క్రొత్తగా మే మిరువురమును స్నేహితులమైతిమి" అని యనుచు, నెల్లీ మెల్లగ నవ్వెను.

గదిలో బొర్నాడ్ నెల్లీ లిట్లు సంభాషించుకొను చుండిన సమయమున, నశివడి దలుపు దోసికొని, యొక పురుషుడు లోబ్రవేశించెను. వానిని చూచి, నెల్లీ సిగ్గిలిపడెను. బొర్నాడ్ కూడ కొంత చిక్కుపడినను, మరల ధైర్యము దెచ్చుకొని, యీ వచ్చినవానిని చిరునగవుతో బలుకరించెను.

క్రొత్తగా వచ్చినవా డంత నెల్లీ సోదరు నుద్దేశించి "బాబూ—నీ వెప్పుడు వచ్చియుంటివి? నెల్లీ కేదో యుత్తర మిదివరలో వచ్చియుండెనని నెల్లీ యనగా వింటిని. అది నిన్ను వారించియుంటి వేమో యని నా కేలాగో యనుమానము కలిగినది. రోజా కూడ నట్లే యూహించినది. కనుగొందమని నెల్లీవద్దకి

ష్టపు రాగ, ప్రత్యక్షముగ నీవే యగుపడితివి. మంచిది—” అనుచు నా పురుషు డొక కుర్చీపై జతికిలబడి, బార్నాడ్ నేమేమో ప్రశ్నింప మొదలుపెట్టెను. కొంతదనుక టామీతో ముచ్చటించినపిదప, వాడు టామీని తోడ్కొని, గదినుండి వెలుపలకు వచ్చెను. పిమ్మట వే రొక రహస్యప్రదేశమునకు బోయి, వా రిరువురును చాలసేపు మాటలాడుకొనిరి.

నెల్లీ యొక్కతెయే గదిలో గూర్చునియుండెను. ‘‘వీని మూలముననే నాయన్నకు లేనిపోనియిక్కట్లు గలుగుచున్నవి’’ అని విసుగుకొనుచు, నెల్లీ యేమో తలపోయుచుండెను. ఇంతలో ఫ్లారెన్స్ వేసమున నుండిన ట్రిసీ వచ్చి, యాగది జొచ్చెను. చిరునగవుతో నాయువకు నెదుర్కొని నెల్లీ—“ఫ్లారెన్స్, నేడొక వింత దెల్పెదను. అదియేమో పోల్చికొనగలవా?’’ అనెను.

క్షణ మాలోచించి ట్రిసీ, “పోల్చితిని. నీ సహోదరుడు—’’ అని మాత్ర మని యూరకుండెను.

“అవును. వా డిప్పుడే వచ్చి చేరినాడు. ఇంతదనుక వానితోనే మాటలాడుచుంటిని.’’

ట్రిసీ మొగమున నానందచిహ్నములు విశదమగుచుండెను. వెంటనే వాడు గదితలుపు జేరవేసి, నెల్లీని సమీపించి యామె చెక్కిలి ముద్దాడి, ప్రియే—నేడు నే నిచ్చటికి బయలుదేరునప్పుడు శుభశకునము లెదురయ్యెను. నీ కేదో సంతోషవిషయ ముండునని యప్పుడే యనుకొంటిని! చచ్చిపోయెనని యనుకొనిన తోబుట్టువు తిరిగివచ్చుట కన్న, వేరు శుభ మేమి కావలెను? నీకు శుభము జేకూరుట నాకెంతి యానందదాయకమో నీ వెరుగవా?’’ అనుచు ప్రియోక్తుల నామెకు, యరచే

యని స్వర్గము జూపెట్టుచుండెను. "నీ కోరిక నేను, తప్పక దీర్చెదను! ప్రియాలింగన చుంబనములతో నేను మాత్ర మెట్లు సంతుష్టి నొందగలను? ఇన్నాళ్లను వెఱ్ఱినై, యేదోయొక నెపమున ననసందర్భముగ వెనుదీయు చుంటిని! పురుషుడన య్యు నేనిట్లు లజ్జించుట కూడదని తెలిసినది. నేను మన మిత్రు ప్రరమును సంతోషముగా నున్నాము! కాని నెల్లీ, నీవు నన్ను నిజముగ గాఢముగా ప్రేమించుచున్నావా? లేక—"

నెల్లీ కన్ను లెత్తి యొక్కసారి వాని వైపు జూచి, వాని పైబడి యధరము ముద్దాడి, కంఠము నిరుచేతుల బట్టుకొని, వాని వక్షస్థలముపై శిరము వాల్చి, కన్నుల నీరు గార్చెను. నెల్లీ పూర్ణముగ తనకు వశ మయ్యెనని ఛేరిస్ గ్రహించెను. ఆ క్షణమున సహజముగ జాలియూ వాని తల పుకు వచ్చెను. తనలో మెల్లగ నవ్వుకొని, పదిలముగ నెల్లీని తన కౌగిటినుండి విడదీసి, యామె నడుముపై నొక జేయివేసి, సోఫాపై నామెను గూర్చుండ బెట్టి, తానును యామెదరి గూరుచుండెను. "పాప మీమె నాపై మనసుగలిగి యున్నది. మాయోపాయమున నెట్లైన దప్పించుకొన వలెను. అటు యటుండ, నీమె సహాయ్యముననే టూవీరా నివ్వాసు పట్టవలెను" అనుచు తనలో దలపోసి కొనుచు, ఛేరిస్ నెల్లీతో కామాంధునివలె నటించుచు, యామె వాగేవ గురుల దువ్వసాగెను.

"ముద్దులాడీ — మన మిట్లున్నప్పుడు మీ యన్న వచ్చె నచో నేమనుకొనును?"

"ఛార్లెస్, నీ వందుకు జడియకుము. క్రిందికి నేనొక సారి యేగి వచ్చెదను. ఇంక నొక గంట దనుక నెవ్వరును నా

గదిలోనికి రాకుండునట్లు తగిన యేర్పాటు జేసివచ్చెదను" అని పలికి, నెల్లీ లేచి నిలువబడెను.

ఆమె హస్తము బట్టుకొని "ప్రియురాలా, నీ యూహ తెప్పునను శ్లాఘనీయములే! నీ విట్టి యుక్తి బన్నెదవని నే నెరుగుదును—కాని—" అనుచు నామెను మరల దన ప్రక్క గూర్చుండబెట్టి, చెక్కిలి నొక్కుచు, "నీయన్న మరలి వచ్చినందుకు, మనమిప్పుడు 'ఛాంపేని'తో విందు జేసికొందుము. బార్నాడ్—అదియేకదా నీ సోదరుని నామధేయము—బార్నాడ్ నింకొక గంటలో నీ గదిలోనికి రమ్మనుము. నేనిక్కడ నుందునని చెప్పకుము. వానితో నీవే యేమో మాట్లాడ నున్నావని యనుము" అని బోధపరచెను. నెల్లీ తలనూచి, యటులనే యని పలికి, వెంటనే మేడ దిగెను.

సారాయి బుడ్లుంచబడు గదిలో, టామీ యొక బెంచీపై గూర్చుని, యొక పనికత్తెతో బరియాచకము లాడుచుండెను. నెల్లీ వానిని వీపుపైదట్టి, "బ్లాకీ యెక్కడ?" నని యడిగెను.

"కొన్ని నిముసముల క్రిందటనే యేగెను. ఏమి?" అని టామీ యామె వైపు దిరిగి ప్రశ్నించెను.

"ఏమియును లేదు. వెనకనుండి నీతో గొన్ని సంగతులు మాట్లాడ వలసియున్నది. ఇంకొక గంటయైన పిదప, నా గదిలోనికి రమ్ము. ఈలోపున నాకు వేరే పని యున్నది." అని పలికి, నెల్లీ యొక బీరువా నుండి ఛాంపెని బుడ్డి దీసి, బిరడా మూడదెసి, చేత బట్టుకొని, మేడ నెక్కెను.

* * * * * *

"రోజా, నీ వనినది నిజమే! టామీ జేరంచియున్నాడు."

బ్లాకీ మాటలకు దృష్టిపడి యామె మగనివైపు నిర్ఘాంతపడి, చూడ జొచ్చెను.

“ ‘బ్లూ హొటేలు’ లో నిప్పుడు వానిని కలసికొంటిని. నే జెప్పిన కొన్ని యేర్పాటులకు వాఁ డొడఁబడ కున్నాఁడు. పీటర్ మాటల బట్టి చూడ, మేరీ వానిని వరించునట్లు దోచదు కావున మేరీని కూడ వధించుట యుత్తమము కాదా యని యంటిని. అందుకొక పన్నాగ మాలోచించి, టామీతో జెప్పితిని. ‘ఆమెను చంపిన మన కేమి లాభము?’ అని టామీ యడిగెను. ‘ఆమె గతించిన వెనుక, పీటరే కదా లాలీ యాస్తికి హక్కుదారుడు? అప్పుడు వాడు లాలీమందిర నాయకు డగును’ అని టామీకి బోధించితిని. వాఁడందుల కేమియు మనస్కరించక, తన యజమానురాలిని చంపుటకన్న, దాఁజచ్చుటే యుత్తమమని పలికెను.” అని బ్లాకీ సవిస్తరముగ దన సఖితో జెప్పెను.

వాని మాటల కాశ్చర్య పడుచు రోజా, “పాపము, టామీ మేరీపై నెట్లు చేయి జేసికొన గలఁడు? ఏమైనను, యామె వాని యజమానురాలు గదా? టామీ కీ మాత్రము సుగుణ మైనను కలదని తెలిసికొనుట నా కానందముగా నున్నది” అని నిర్భయముగ పలికెను.

“అయిన మేరీని వధించుట నీకు గూడ నిష్టము లేదా?”

“లేదు.”

* * * * * *

నెల్లీతో సరససల్లాపముల జేయుచు, పెర్సీ యామె తెచ్చిన నిషాపదార్థము నొక గ్లాసులో బోసి, యమితమాత్రము దా సేవించి, నెల్లీచే నధికముగ ద్రాగించెను. ఆ సరుకు దెలి

యరాఘండ నందేమి కలిపెనో కాని, యామె శీఘ్రములో నొంటిపై స్మారకము లేనిదై ట్రేసీపై బడి వాని వక్షస్థలముస ముఖము వాల్చి నిద్రించెను. ట్రేసీ తనలో జిరునవ్వు నవ్వుకొని, వెంటనే యామెను పదిలముగ నొక పరుపుపై బరుండబెట్టి, తానొక కుర్చీపై గూర్చుని, దుస్తుల సరి జేసికొనుచుండెను.

ఇంతలో నొడలిపై గొంత స్మారకము లేనివాడై, యిటునటు జూచుచు, మెల్ల మెల్లగ మేడమీదికొక పురుషుడు వచ్చుచున్నట్లు యాచోకీ యగుటచే, ట్రేసీ దిగ్గున లేచి, చేత నొక రివాల్వరు బట్టుకొని, తలుపు వారకు జని నిలచెను. కొంచమోరువాకిలిగా వేసియుండుక వాటములదెఃచికొని,టామీ గదిలోనికి వచ్చెను. తోడనే ట్రేసీ వానిపై బడి, చేతులు నదిమి పట్టుకొని, "టామీ—యిప్పుడింక తప్పించుకొన జాలవు." అని పలికెను. "నోరెత్తి యరచినచో పిస్తోలుతో గాల్చెదను."

నిర్ఘాంతపడి, టామీ క్షణముదనుక నోట మాటలేక గజ గజ వణకుచు, నిలువెల్ల జిరి చెమ్మటలు గ్రుక్కుకొనుచు, ట్రేసీ వైపుజూచి "అయ్యా, క్షమింపుడు; శరణు వేడుచున్నాను." అని దీనముగ బలికెను.

"ఏమియు బలుకక నాతో రమ్ము" అని ట్రేసీ మిగుల యసూయతో బండ్లు గొరుకుచు, ననెను.

"ట్రేసీ—నన్ను కాపాడితివేని, నీ కొక మహోపకారము జేసెదను." అని యనెను.

క్షణ మాలోచించి, ట్రేసీ, "చెప్పుము. నీవు చేయగల సహాయ్యము బట్టి యుండును. అంత దనుక నే నెట్టి యభయము నిచ్చువాడను గాను."

"లాలీ హత్యకేసులో హంతకుని బట్టి యిచ్చుటకు నిశ్చయించితిని—నన్ను రక్షింపుము."

ట్రేసీ ముఖ మానందముతో వికసించెను. "సరియే నీకు హాని రాకుండ గాచెదను. నీకు దెలిసిన రహస్యముల నన్నిటిని జెప్పుము" అనుచు ట్రేసీ వాని నొక కుర్చీపై గూర్చుండ జేసి, గది తలుపులు మూసి తాళము బిగించి, తానును టామీ ప్రక్కనే గూర్చుండి, "చెప్పుము." అనెను.

"నన్ను తప్పక కాపాడెదవా? నా కెట్టి హానియు రాకుండ జూచెదవా? అటుల నాకు వాగ్దాన మిమ్ము-లేనిచో జెప్పజాలను." అని టామీ భయముతో నుడివెను.

"నీకు శరణ మిచ్చితిని; భయపడకుము. సవిస్తరముగా నంతయు జెప్పి వేయుము" అని ట్రేసీ హెచ్చరిక గావించెను.

"అటులైన ట్రేసీ—యిదిగో నీ చేతుల బట్టుకొని ప్రమాణము జేయుచున్నాను. దైవ సాక్షిగా నుడివెద వినుము నేను కేవలము నిర్దోషిని. బ్లాకీకి భయపడి నేనొన్ని దోషముల జేసితిని. బ్లాకీయే లాలీని చంపినవాడు. లాలీ గారి మరణము హత్యయే!"

"నీవు బ్లాకీ నెరుగుదువా? నాకు వానిజూపించ గలవా?"

"అది నాకు సాధ్యము కాదు. నే జచ్చెదను!"

"పోనిమ్ము నీ వేమి చెప్ప దొడగితివో, చెప్పుము. వెనుక నుండి బ్లాకీని గూర్చి యోచించెదను." అని ట్రేసీ యనుచు మిగుల జాగ్రత్తతో నాలకించుచుండెను.

"లాలీ రేపటి యుదయమునకు మృతినొందు ననగా, నేటిరాత్రి సుమారర్ధరాత్రి సమయమునకు బ్లాకీ నా వద్దకు

వచ్చి, తోటలోని యొక సారి తాబోవ గార్యమున్నదని యనెను. అటులనే కానిమ్మని తలుపులుదీసి, యా రాత్రి వానిని పూదోటకు దోడ్కొని పోతిని. లోనికి నన్ను రావలదని బ్లాకీ వారించెను. కారణ మరయుటకు వెరచి, నేనట్లే ద్వారము దరి వేచి యుంటిని. తన జోళ్ల నూడదీసి వాడు నా కాళ్ల కుండిన బూట్సు నిమ్మని కోరెను. అడ్డు జెప్పక తీసి యొసగితిని. సుమారొక యిరువదినిముసములదనుక నారామమందే యుండి కొన్ని పూవుల గోసికొని, వాడు మరలి వచ్చెను. "టామీ! ఉదయము పెందలకడ పూవులగోసి, నీ యజమానురాలి కిమ్మ' అని నాతో ననెను" అని టామ్ నివేదించెను.

"సరియే—ఆ పై కథ నాకెరుక. కాని లాలీ యెట్లు చంపబడెను?" అని టీసీ ప్రశ్నించెను.

"నాటిరాత్రి తొలి ఝాముననన్ను లాలీగదిలోనికి రహస్యముగ బొమ్మని, యటగల ఖజానా పెట్టెకు సమీపమున నొక మాయ పాము నుంచుమని యాజ్ఞాపించెను."

"ఏ మంటివి? సర్పమా?"అని ట్రేసీ యాశ్చర్యముతో నడిగెను.

"అవును, సర్పమే. కాని నిజముగ పాముకాదు. రబ్బరు పామువలె నగుపడినది. కాని దూరమునుండి, చూచినచో నిజముగ నొక త్రాచువలెనే యగుపడును. 'టామీ భద్రము సుమీ! ఆ పాము 'పొటాష్' బంతి వంటిది. అగ్నికి దూరముగా [illegible]వలెను. ప్రమాదమున చేతి నుండి నేల జారవిడిచి తివా, [illegible] ప్పదప్పు' అని బ్లాకీ నా కుపదేశించెను. 'ఏమి? పేలునా[illegible]?' అని భయపడుచు, వాని నడిగితిని. మెల్లగ

నవ్వుచు, వాడు, 'లేమ. అది మామూలు 'బాంబు' ల వలె పేలదు. నిప్పంటుకొని కాలును. చప్పుడు కాదు. అది కాలునప్పుడు మంట కూడ కాంతిగా నుండదు. గంధకము కాలునట్లు నీలి రంగుతో కాలును; అమోనియమ్ అకోనైట్ పొగలు వెడలును.'' అని యూహాము గుట్టు జెప్పెను. ఆ సర్పము నేల, గదిలో నుంచమనుచున్నాడో ధయిర్యముతో నడుగ లేకుంటిని. బ్లాకీకి వశపడుట వానికి జడియుటే!''

"చాలును—ఆ పాము గూర్చి యంతయు గ్రహించితిని. కాని బ్లాకీ యెవరు? వానికి నీ వెట్లు వశమయితివి?''

"ఆసంగతి మాత్రము నన్నడుగవలదని వేడుచున్నాను. పగ లెన్నడును నేను కూడ బ్లాకీని చూచియుండలేదు. రాత్రిపూట బ్లాకీ సహజముగా మారువేషముతో నుండునని యే నా నమ్మకము. ఈయూరులో నేవాని కనేకగృహము లున్నవి. బ్లాకీ యొక చక్కని యిటలీకన్యను వివాహమాడి సుమారొక సంవత్సరమై యుండును. ఆమెతో నా దేహ్యమును కలసియుండును.''

"టామీ—యింకొక సంగతి నడిగెదను. లాంబీనేల బ్లాకీ వధించెనో చెప్పగలవా?''

"నాకు తెలియదు.''

"పోనిమ్ము ఆయన గతించిన వెనుక, మేకీ నేల హింసించు చున్నాడు?''

"అదియును తెలియదు. మేకీ నెటులైన నెత్తుకొని పోయినచో, జాల ద్రవ్యము లభించునని యొక సారి యని యుండెను. ఆమెచే గొన్ని కాగితములను సంతకము జేయించ నుదేశించుచున్నట్లు దెలిసినది. ఇప్పుడా తలపు మార్చుకొని—''

"ఏమి? ఇటుపై నామెజోలికి రా నిష్టము లేదా?"

"కాదు కాదు. వే రొక పన్నాగము బన్నియున్నాడు. ఆమెను పీటరు కిచ్చి పెండ్లి సేయ యత్నించుచున్నాడు. అది సాధ్యము కానప్పు డామెను కూడ హత్య జేయ నిశ్చయించినాడు"

తృళ్లిపడి టేర్సీ, "పీటర్ బ్లాకీ కేమగును?" అనియడిగెను.

"నాకు తెలియదు—" అనిటామీ మరల చెప్పదొడగెను.

"పీటరేదో కుట్రలో బ్లాకీతో గలసి యున్నాడు."

"అటులైన మున్ముందు పీటరును పట్టుకొనవలెను." అని తనలో టేర్సీ యేమో యాలోచించుకొన సాగెను.

"టేర్సీ, నే నిప్పుడు చాల పశ్చాత్తాప పడుచున్నాను. నే జేసిన దోషముల కిప్పుడు చాల వగచుచున్నాను. నేడు ముఖ్యముగా బ్లాకీపై నాకు జెప్పరాని కోపము గలిగినది. రోలోను చంపెనని విని నా మనసు నీరై పోయినది! అదిగాక, మేకీని చంపుటకు నన్ను నియమించెను! నే నందుకు సమ్మతించక పోవుటచే, నాపై వానికి గినుక జనించినది. 'టామీ, బాగుగ నాలోచించుకొనుము. రెండు దినములింక వ్యవధి యున్నది' అని బ్లాకీ నన్నుద్దేశించి పలికెను. కాని భూమి తోడుగా పలుకుచున్నాను—టామీ నేటినుండియు బ్లాకీకి వశమై యుండడు! నా శక్తి కొలదిని ప్రయత్నించి, వానిని మీ కప్పగించుటకే మనో నిశ్చయము జేసికొంటిని. ఇటుపైని టామీ బ్లాకీక శత్రుడే!"

"టామీ, ని న్నిప్పుడు నమ్ముచున్నాను. నీ కెట్టి శిక్షయు రాకుండ జూచెదను. నిజముగా నీవు నాకు చాల సహా

యము జేసితివి. కొన్ని ముఖ్యమగు సంగతుల దెల్పితివి— ఇటుపైని నే జెప్పినట్లు నడచుకొందువా?"

"అంతకన్న నేనేమి కోరెదను?"

"ఐన సరియే. రేపు నే నిచ్చటికి రాను. నీవేనన్న గలసికో."

ఇంక గొన్ని విషయములు వానితో బ్రసంగించి. ట్రసీ వాచీదీసి చూచుకొని, బిర బిర లేచి నిజగృహమున కేగెను.

* * * * * *

"చెలి మేకీ, నీకింక నిద్ర రాలేదా? నాకు గన్నులు పడిపోవుచున్నవి."

"జూలియా, యెంతయో రాత్రి కాలేదు! అప్పుడే పండుకొనుట యేమి?"

గదిలో కూర్చుని, మేకీ జూలియాలు చాల సేపటి నుండియును ముచ్చటించు కొనుచుండిరి.

"నీవేమి గ్రహించితివో కాని, మన నాటకము నాకే మియు దెలియరాకున్నది. ఇట్లు దాగుడు మూతలాడుటలో రోలో యుద్దేశమేమో తెలియకున్నది." అని జూలియా యాలోచించుచున్న దానివలె ననెను.

"మ రెన్నాళ్లు? ఇంక రెండు దినములే కదా?"

"కానిమనకు గలుగబోవు లాభ మేమోగ్రహించలేను."

"జూలియా, యేదో కారణము లేనిదే రోలో యిట్లు మనచే నాటకము నాడించడు."

"అది వాస్తవమే, కాని—" అని యేమో సంకోచించు చున్నట్లు జూలియా పలికెను.

"ప్రేసీ నడుగ కుంటివా?" అని మేరీ నవ్వుచు బ్రశ్నించెను.

సిగ్గుచే జూలియూ చిరునవ్వు నవ్వి, యూరకుండెను.

"జూలియూ, రేపటి యుదయమున తప్పక గనుగొందము. రేలోనే యడుగుదము"

"చెలీ మేరీ, నీవే యాయన నడుగవలెను. ఇంకెవరడగినను, లాభ ముండదు." అని జూలియూ పక్కున నవ్వెను.

సమయోచిత మగు జూలియూ సల్లాపము గ్రహించి, మేరీ నవ్వుకొని సంతోష దృష్టితో నామెను చూచెను.

"ఆమాట కేమిగాని, చెలీ, పీటర్ నడవడిక గనిపెట్టితివా? వాడు మేనత్త కొడుకే యైనను,—"

"పాపము వాడు నిన్నతి తీవ్రముగా మోహించెను."

"నే నెరుగుదును. నాతండ్రి జీవించి యున్నప్పుడు కూడ నీ విషయమై ప్రస్తావన వచ్చినది. నా జనకుని కీ సంబంధ మేమియు నిష్టములేదు."

"పీటర్ తో నే డేమంటివి?"

"'ఇకముందు నాతో నట్టి ప్రసంగము లాడకుము' అని కోపముతో బలికితిని."

* * * * * *

అర్ధరాత్రము కావచ్చినది. జనులు వారి వారి శయ్యాల జేరి, సుమారది, నిద్రించుచుండిరి. పట్టణములోని కోలాహాల మంతయు నణగి, నిశ్శబ్దమైయుండెను. పీటర్ మాత్రమెంత యత్నించు చుండినను, వాని కన్నులు మూతవడకుండెను.

మనో వ్యాధిలో బడి కొట్టాడుచుంటచే, వాని హృదయము గలవరపడి, పీటరు నొక యున్మాదుని వలె జేసెను. మేరీ తన్నె న్ను కొనదని, వానికి నిశ్చయముగ దెలిసెను. రోలో గతించి నచో, నామె యవివాహితగా నుంట కైన వెనుదీయును కాని, పీటరును చేబట్టుట కొడంబడదని విశదమయ్యెను. సుందరి తన కు లభించు నాశ లేనితరి, పీట రెన్ని యొసగ్గిన నేమిలాభము? తనకు గల యాస్తి సర్వస్వమునైన గోల్పోవుట కా బాలిక లక్ష్యము సేయదు కాని, పీటరును మాత్రము భర్తగా నేలు కొనదు! స్త్రీల పంత మిట్టిదని పీట రెరుగును. దొంగవీలు గల్పించిన లాభ మేమి? ఆమె చిత్తము హరించలేనితరి, యామె సొత్తు నపహరించిన నేమి ప్రయోజకత్వము? ఇంతకును, మేరీ డబ్బుకై పీటరేల యాసించవలయును! పీటర్ చాల ధనికుడు! పీటరిట్లు తనలో వితర్కించు కొనుచు, క్షణమున కొక విధము గు మనో నిశ్చయమునకు వచ్చుచుండెను. ఆమె వాని నేల ప్రేమించలేకున్నదో యని వాడు తదేక చింతతో నాలోచిం చుచుండెను. అప్పు డప్పుడు మేరీపై వానికి భరింపరాని కోప ము పుట్టుచుండెను. ఇంత తిక్కతో నున్నందున, నామెకు దగి న శిక్ష జేయుటయే యుత్తమ మని యనుకొను చుండెను. ఆమె పై గసి దీర్చుకొనుటకు మంచి యుపాయము నాలోచించు చుండెను, కాని, మరల సుందరిపై వానికి గలమోహాను రాగ ము వానిని వెనుదీయ జేయుచుండెను. మేరీని వధించినచో, దానెట్లు సుఖించ గలడు?......ఇంకొక సారి యత్నించి చూచుటకు పీటర్ నిశ్చయించుకొనెను. నిలకడపై నామె మనసు ద్రిప్పుకొను నేమో? బ్లాకీ సలహా యుత్తమముగా

దోచదు! ఆమె కొఱకే కదా పాపము రోలోను చంపించుటకు పీటరు పూనుకొనెను? ఒక గుణనిధియొక్క నిష్కళంక రక్తము దన చేతులపై బోసికొనుటలో, పీటర్ యుద్దేశము తావలచివ జవ్వని లభించునని యే కదా? అట్టి వాంఛ యీడేరకున్నప్పు డు, వాడేల దుష్ప్రవర్తకుడు కావలెను? హత్యయొనర్చినను, చోరత్వమున కియ్యకొనినను, మనోభీష్ట సిద్ధి యైనచో మన స్తాపము గొంత యుపశమించును. పీటర్ సహజముగ నిర్దయు డు కాడు—అన్యుల హింసించు హంతకుడు కాడు—నీచ కుల స్తుడును కాడు! అట్టి వాడొక హత్య జేయించ బూనుకొనెను!

స్వచ్ఛమై, నిర్మలమై, నిష్కళంకమై, తేజోవంతమై, ప్రకాశించు వజ్రము నయితము నిప్పులో బడినచో నేమగును? తన సహజ కాంతిని బాసి, విలువ లేనిదై, వికృతా కృతికి లోనై, యొక మకమక లాడు నల్లని మసి జొగ్గుగా మారు ను. మానవ హృదయ మొక యపూర్వ వజ్రమువంటిది. మోహాగ్నికి లోనై, యది తన సహజగుణముల బాసి, మసిగా, బొగ్గుగా, బూడిదగా మారి నిష్ప్రయోజక మగును! పాపాగ్నిని రగుల్ప జేసి, జ్వలించుటకు, స్త్రీలగ్ని హోత్రమునకు వలయునమిధల వంటివారు. లోకములోనుండు దారుణ కృత్య ము లెల్లను యీడుదాని మూలముననే కలుగుచున్నవి.

'ఈవ్' మూలముననే 'ఆడమ్' తినరాని ఫలమును భుజించి, నరునకు మరణము జేకూర్ప గారణు డయ్యెను. 'హెలన్' వలననే 'ట్రాయ్' నిర్మూలమై దగ్ధ మయ్యెను. సీత మూలమున రావణునకు పుణ్యము నశించి, చావు కలిగెను. యుద్ధములకును హత్యలకును జారచోరత్వములకును గూడ

మూలకారణము సర్వసాధారణముగ వనితయే! 'మానవుని నరకమున కీడ్చునది స్త్రీ' యని మిల్టన్‌కవి బోధించి యున్నాడు.

మేరీ యను లలనామణి, పీటరు కన్నుల కగుపడ కుండినచో, వాడేల రోలోను చంపు పాపము నొడిగట్టుకొన సిద్ధపడును? మానవునకు యవ్వన మొకా నొకప్పుడు శత్రువుగా బరిణమించి, వానిచే గొన్ని యసాధారణ దోషముల జేయించును. స్త్రీల పాలిట జక్కదన మొక పాపిష్టి దేవతయై, వారి ననుసరించి, హింసించుచుండును. పీటరు, మేరీ సొగసుందనము దిలకించి, యామెను నెట్లైన బడయు నుద్దేశముతో నెంతటి దారుణకృత్యమునైన జేయ వెనుదీయకుండెను. బ్లాకీ యామె సంహారణముదలపెట్టి చెప్పినపుడు మాత్రము, సహజముగ పీటరు హృదయము ఝల్లుమనెను. వాడందు కొడబడకుండెను! బ్లాకీ నావేశించిన దేవత ద్రవ్యాశ—పీటరు నావేశించినది మోహదేవత!

ఏపని జేసినను, పీటరు మనసు స్థిమితముగా నుండకుండెను. శయనించి యున్న నిద్దుర రాకుండెను. పని జేయుట కాలోచన దోచకుండెను. దేనికిని, మనసు వాని యధీనమున నుండకుండెను. నిజముగ నాటి రేయిని పీట రొక పిచ్చివాడే! గదిలో నొంటరిగ గూర్చుని, క్షణక్షణమున కొక విధముగ నాలోచించుకొనుచు, బుద్ధి నిలకడ లేక, యేమియు దోచక, తన యూహాప్రవాహమున మేరీ తలంపులనే యీదులాడజేయుచు, తీరము జేర నసాధ్యుడై వా డమిత వేదనలో బడియుండెను.

---

# కోటీశుతనయ

## పదియవ ప్రకరణము

---

### విందు.

«కరటకశాస్త్రుల్లా! గుంటూరు శాస్త్రుల్లు!»

«అవును. కొంచం చిరిగెడ్డం అంటించుకున్నారు; అంతే భేదం—»

«ఔరా? అతగాడి దాయణం!......యేమిచిత్రము. మేలుకున్నానా నిద్రపోతున్నానా?»

—కన్యాశుల్కము.

"రోజా, ఇప్పుడు టామీని కాచుకొనవలసి యుండు నేమో! నిజముగా వాడు విశ్వాసఘాతకుడై వర్తించుచున్నాడా, లేక—"

"ఏమి? వాడే మొనర్చెను?"

"నిశ్చయించి యింతలో నేమియు జెప్పలేను. కాని నా చారులు కొందరు వానిగూర్చి దెల్పియున్నారు. టామీ శత్రుపక్షమువాడుగా మారనున్నాడని తెలియవచ్చినది. రూఢిగ నేడు కనుగొనగలను."

బ్లాకీ పలుకులనాలకించుచు, రోజా నిశ్చేష్టయై నిల్చెను.

"అట్లైనచో, నాథా! నీ కేమియు నపాయమురాదా?"

"అపాయమేకాదు. పీక పోవునంత ముప్పు వచ్చును. కావుననే యిప్పుడు బయలుదేరుచున్నాను. ఛ్రిసీ కబురంపినట్లు టెలిఫోనులో పిలచి, వాడందుకు జబాబొసగి, ఛ్రిసీతో

మిత్రుని వలె సంభాషించెనా, టామీ జన్మమీ ఘడియతో నాఖరని యెంచుము" అని కోపముతో బ్లాకీ యేదో మనో నిశ్చయము జేసికొనెను.

* * * * *

నాటియుదయము రోలోగారి లేబొరేటరీలో మిక్కిలి యలికిడిగా నుండెను. 'కూలీ' పొడిచిన కత్తిదెబ్బవలన నిరూపకుని భుజముపై మోటగు గాయము తగిలెనే కాని, కేన్నీ వైద్యసహాయమున గాయము మాన్పబడి మరల రోలో నెప్పటి యారోగ్యస్థితికి రానిచ్చెను. కెన్నీ రెండు పూటలును వచ్చి, రోగిని చూచి యౌషధము నొసగుచుండెను. మర్కటముచే బాధపడిన మరునాటి వేకువను, బాగుగ దెలివి వచ్చినపిమ్మట రోలో తన 'జూనియరు'ను ప్రక్కకుబిలచి "ట్రేసీ. నేను మృతి నొందినట్లు పత్రికలో బ్రచురింపుము!" అని యుక్తితో బలికెను. ట్రేసీ తనయజమానుని యుద్దేశము గ్రహించి, వెంటనే టైపు యంత్రమువద్ద గూర్చుని వార్తాపత్రిక కొక వ్యాసము వ్రాసి యంపెను. 'గౌరవనీయులగు డాక్టరు రోలో మహాశయుని యాకస్మిక మరణము' అను నంశము ట్రేసీ ప్రచురించినదే! బ్లాకీ యీ విషయము పత్రికలో గమనించి, నమ్మకొని, క్రొత్త పన్నాగముల బన్నుచు, పూర్వమంత జాగ్రత్త వహించక మసలదొడగెను. రోలో గతించిన వెనుక దన్నింక నెదుర్కొనువారు లేరని బ్లాకీ దృఢముగ నమ్మియుండెను. బ్లాకీ, యొక్క రోలోకే భయపడుచుండెడివాడు. రోలో యొక్క వీలు వ్రాసి, కెన్నీ, మేయో, జూలియా, షేకీల

సంతకముల దీసికొని, లేబొరేటరీనంతయు శ్రీసీ యధీనము జే సెను. రోలో వక్కిళ్లకు గూడ, నిరూపకుడు జీవించియున్నట్లు తె లియదు. పెర్సీ సహితము తన యజమానుని గుట్టు నతి భద్ర ముగ గాపాడుచుండెను. అనుదినమును మేరీ, జూలియానును దోడ్కొని రోలోదరికి వచ్చుచుండెను. శత్రువు నడవడికల నెల్ల శ్రీసీ గనిపెట్టుచు, రోలోతో జెప్పుచుండెను. తెరవెనుక నిల్చుని నిరూపకుడు ఈ నాటకము నాడించుచుండెను.

నాటి యుదయము మేయో కెర్సీ లింకను రాకపూర్వమే మేరీజూలియానాలు లేబొరేటరీకి వచ్చియుండిరి. రోలోతో నొంటరిగ మాటలాడ నిచ్ఛగించి, జూలియానను శ్రీసీతో వదలి, మేరీ, వెనుకటి గది జొచ్చి, రోలోచెంత గూర్చుని, సంభాషించుచుండెను. పీటర్ తన్ననుదినమును వివాహ మాడుమని నిర్బంధించుచున్నాడని వానిపై నసూయత వెలిబుచ్చుచు, మేరీ సర్వము రోలో కెరుకజేసెను. ఆబాలిక చెప్పిన దంతయు నాలకించి, రోలో లేచి, యామె కెదురుగ నొక యీజీ కుర్చీ పై గూర్చుని, కొంతతడ వాలోచించి, తనలో మెల్లగ నవ్వుకొని, సుందరి కొక యుక్తి దెల్పెను. తొలుత మేరీ నిరూపకుడు చెప్పిన యేర్పాటున కియ్యకొనక, కొంత వాదనపై, నట్లే యని సమ్మతి నొసగెను. టామీ, పీటరు గూర్చి చెప్పిన యనుమాన విషయములు నిరూపకుడు లాలీ మందిర రాణితో సర్వము వెలిబుచ్చెను.

"నీతండ్రి వ్రాసిన వీలు గూర్చి బ్లాకీ యేమో, టామీ కేమియు నర్థము కాకుండ జెప్పెనట! ఆసందర్భమున పీటరు నామము బేర్కొని యుండెనట. వీ రిరువురును యేకీభవిం

యేదో పన్నాగము నల్లుచున్నారు. తగిన నిదర్శనములు చూపెట్ట లేకనే పీటరును పట్టుకొన జాలము. నే జెప్పిన యేర్పాటువలన, చాల లాభ ముండునని యెంచెదను."

ఆశ్చర్యముతో వినుచు, మేరీతృళ్లిపడి, "రోలో, నిజముగ పీట రేదో సాహసకార్యము దలపెట్టి యున్నాడనియే తలంచెదవా?" అని ప్రశ్నించెను.

"అందుల కేమియు నభ్యంతరము లేదు. నేడు వానిని నీ వనుగ్రహించి వివాహ మాడుట కొడబడకున్నచో, నిశ్చయముగ రేపటి దినమున వాడు నిన్ను వధింప నెత్నించునని తెలియవచ్చినది!" అని రోలో జవా బొసగెను.

"నన్ను చంపిన వాని కేమి వచ్చును?" అని మేరీ గ్రుక్కరుమని యనెను.

"ఆసంగతి నా కింకి దెలియవచ్చుట లేదు. కాని పీట రేదో ఘోరము దలపెట్టియున్నాడు. బహుశః బ్లాకీ ప్రేరేపణ వలన నిట్లు వర్తించుచున్నాడని నే ననుకొందును" అని రోలో యనెను.

"ఐన, మిల్లీ యనినది నిజమై యుండనోపును" అని మేరీ ఆన్యథా యోచించుచు పలికెను.

"మిల్లీ యేమి చెప్పినది?" అని యామె వైపు దృష్టి నిగిడ్చి, రోలో ప్రశ్నించెను.

"మొన్నరాత్రి పీటరు లేచి ఆఫీసు చావడిలో బ్రవేశించి నట్లు యామె యనుమానించినది" అని మేరీ యనెను.

"మేరీ, నీ కింకను సందియ మేల? నా కంతయు బోధపడినది. రాస్ సెలవు దీసికొని యెటకో చనియున్నా డంటివి

కదా! వా డెప్పుడు మరలి వచ్చును?" అని రోలో ప్రశ్నించెను.

"మూడు దినములే సెలవుగోరెను" అని మేరీ యనెను.

"సరియే. నీతండ్రి వ్రాసియుంచిన వీలు ఆఫీసులోని కొత్త సేఫులో కదా యుంచితివి?" అని రోలో ప్రశ్నించెను.

"అవును" అని మేరీ యనెను.

"పీటర దొంగిలించెను" అని యనెను రోలో.

"నే నట్లూహించలేను. సేఫు తాళము లెట్లు సంగ్రహింపగలడు? నావద్ద కదా తాళము లున్నవి?" అని మేరీ యాశ్చర్యముతో బలికెను.

"నీ కనుమాన మున్నచో, నీవద్ద గల రెండవ తాళముతో సేఫు దీసి చూడుము. అందు వీలు లేకపోవుటయే గాక, పీటరు రూపపటము కూడ నగుపడును" అని రోలో యనెను.

"అవు నవును. వాడే పెట్టె దెరచియున్నచో, వాని ఛాయాపట మందు ముద్రించబడును. ఇటనుండి గృహమున కేగగనే, సేఫు తెరచి చూచెదను" అని మేరీ యానందముతో ననెను.

"ఏ మైన నేమి, నేటి విందుకు మాత్రము తగిన యేర్పాటు జేయుము. పీటరు మరల నీతో సంభాషించునపుడు, తిరస్కారపు మాట లాడక, వానికి గొంతయాశ జూపెట్టుము. విందు ముగిసిన పిమ్మట నిశ్చయముగు జవాబు నిచ్చెదననుము. వాని మిత్రు లెవ్వరైన నున్నచో, వారిని గూడ ముఖ్యముగ రప్పించుమని పీటరుతో జెప్పుము" అని రోలో సలహా చెప్పెను.

"ఆపిమ్మట కథ?" అని మేరీ ప్రశ్నించెను.

"అందుకు నన్ను విడువుము. పైవారి నెవరిని గూడ బిలువకుము. కెన్నీ, మేయో, టేసీ,—సాక్షులుగా నుండుటకు వీరు చాలును. టేసీతో యోచించి, తక్కిన యేర్పాటుల జేయించెదను. మధ్యాహ్నము నీ విచ్చటి కొకసారి వచ్చి, నన్ను గలిసికొనవలెను. నేటి సాయంత్రమునకు, రాస్ మరలివచ్చిన చో, వానిని కూడ బిలువుము. నీ సంతకముతో పీటరు చేతికి గొన్ని కార్డుల నిమ్ము. వా డెవరిని పిలచినను, కాదనకుము. పీటరు నెడ, నేడు మిక్కిలి యభిమానముతో నున్నదానివలె బ్రవర్తించవలెను. గ్రహించుకొమ్ము!" అని రోలో చెప్పెను.

"ఈ నాటక మెట్లు పరిణమించునో చూడవలయు! సరియే, నీ వనినట్లే చేసెదను" అని మేరీ చిరునవ్వుతో ననెను.

ఇంతలో కెన్నీ వచ్చుచున్నట్లు సవ్వడి వినవచ్చెను. మేరీ లేచి నిలువబడెను. లోనికి రమ్మని యనుజ్ఞగొని, కెన్నీ, టేసీ మేయో, జూలియా—అందరును రోలో యుండిన గది బ్రవేశించి, కూర్చుండిరి.

*       *       *       *       *       *

మేరీ నిజగృహమున కేగి, సేఫు తెరచి చూడ, సంచు వీలు లేకుంటయే గాక, పీటరు ఛాయాపట మొకటి యగుపడెను. కాని, బొమ్మ స్ఫుటముగ ముద్రింపబడ లేదు. పటము గాంచి, పీట రని పోల్చుకొనవచ్చును. ఆఫీసునుండి మరలివచ్చి, గదిలో గూర్చుని, మేరీ యాపటము దిలకించుచు, తనలో వివిధరీతుల నాలోచింపదొడగెను. పీటరుపై భరింపనలవికాని యసూయతయు, కోపమును జనించెను. పటమును వెంటనే జూలియా చేతి కొసగి, యామెను లేబొరేటరీ కంపెను.

పీటరు మధ్యాహ్న భోజనమునకు మరలి వచ్చినప్పటికి చాల యాలస్యమాయెను. వాడువచ్చుదనుక మేరీ వేచియుండి, భుజించునప్పుడు వాని ప్రక్కనే గూర్చుని, మాటికిచీటికి నుప్పె నగా వడ్డించు, పీటరుతో నేమేమో మాటలాడుచు, మెల మెల్లగ వానిని రంజింపజేసెను. మేరీకి తనపై నిట్టి యపూర్వ యభిమాన మేల కలిగినదో యని పీట రేమియు ననుమానిం పలేదు. జవ్వని నడవడిక వానిని పరవశునిచేసి, బుద్ధిని హ రించెను.

భోజనానంతరము మేరీ నొంటరిగా గని, పీట రామెను త దేక ధ్యానముతో జూచుచు, చిరునవ్వు నవ్వెను. మేరీ కూడ, వానివైపు దిరిగి మెల్లగ నవ్వెను!

"మేరీ, ఇక నన్ను నిరాశ జేసికొనమందువా యేమి? నా బ్రతుకు భ్రష్టుజేయుటే, నీ యభీష్టమా?" అని పీట రనెను.

"పీటర్, ఓరిమి లాభకారి కాదా? నీ విట్లు తొందరప డిన నే నేమనగలను? ఆలోచించుటకు నాకు వ్యవధి నీయవా? నేటిరాత్రి విందు ముగిసినపిమ్మట, నీ కేదో నిశ్చయముగ దె ల్పెదను. ఇప్పుడు న న్నేమియు నడుగకుము. నిజముగ నన్ను ప్రేమించుచున్నావని కదా యంటివి? నీ మాటల నమ్ముచున్నా ను. నేను నా దొక చిన్నకోరిక గలదు. నెరవేర్చెదవా?" అని చిరునవ్వుతో ప్రశ్నించెను.

"నీ వేమి చెప్పిన, నది చేసెదను. నీయాజ్ఞను మీరుటకు నాకు శక్యమా?—"

"అదిగో, మరల నట్టిమాట లాడవలదు; ఓరిమి లేనివాడ వైనచో—"

"మేకీ, క్షమింపుము. నీకోరిక యేమో చెప్పుము. తప్పక దీర్చెదను."

"ఏమియులేదు నేటిరాత్రి భోజనపంక్తికి నీవు దగ్గర స్నేహితు లెవ్వరైన నున్నచో బిలువుము."

(అని కొన్ని కార్డుల దీసి మేకీ వాని కొసగుచు),

"అత్త వాలీన్, సోఫియా, నీవు, నేను, జూలియా, మిల్లీ, ట్రిసీ, కెన్నీ—ఇంక నిద్దరి నెవరినైన నీవు బిలువుము."

"సరియే, నేటి రాత్రి నాకు తప్పక జబాబు నొసగెదవు కదా?" అని పీట రానందముతో బలికెను.

"మాట యిచ్చి తప్పుదునా? నిశ్చయముగ నేనో యొకటి చెప్పితీరుదును. నమ్ముము. నే నిప్పుడు బజారుకు బోవలసియున్నది. మరచిపోవలదు సుమీ! నీకు మిత్రు లగువారు నాకును మిత్రులే కదా!" అని క్రీగంట జూచుచు, నవ్వి, మేకి లేచెను.

* * * * * *

"రోజా, ఇంక టామీ మన కడ్డముగ నిలువడు. దయ్యమై మన రహస్యము వెలిబుచ్చగల డేమో కాని, జీవములతో జేయుకుండ కాపాడుకొంటిని. అన్నా, వీ డెంత ద్రోహిగా మారెను?"

"శిక్షనుండి కాచెదనని ట్రిసీ యభయ మిచ్చియుండును. లేనిచో వా డంతసాహసముజేయలేడు. అదిగాక రోలో మరణ మొకటి వానికిష్టములేదు. అందుచే మనసు మరల్చుకొని—"

"రోజా, పోనిమ్ము. ఇం కేల వానిగూర్చి జర్చించుకొనవలెను? ఇటుపై వాడు మన కేహానియు జేయలేడు కదా? ఈ సరికి జచ్చియేయుండును" అని బ్లాకీ విరసముగా నవ్వెను.

"ఎవరి నిందుకు నియమించితివి?"

"'డెసీమా'ను. ఆమె నిపుణురాలని నమ్ముము."

ఇట్లు వారిరువురును సంభాషించుకొనుచున్నసమయమున వాకిట గంట మ్రోగెను. లేచి బ్లాకీ ద్వారముదరి కేగి, చూచెను. పీటరు చిరునవ్వుతో బ్లాకీ నెదుర్కొని, లోనికి వచ్చెను. లేఖల నంపినచో, బ్లాకీ విందుకు విచ్చేయునో లేదో యని, స్వయముగ దానే వచ్చి, భార్యాభర్తల నిరువురను రమ్మని ప్రార్థించెను. కొంతదనుక బ్లాకీ విందునుగూర్చి చర్చించెను. 'పీటరు కేమైన యాశ యున్నదా?' యనియు, 'నిజముగ మేరీ మనసు వానిపై మరల్చుకొనినదా?' యనియు, నింక ననేకవిధములగు సంశయముల నడిగి, దీర్చుకొని, తప్పక మేరీ దివ్యభవనమునకు వచ్చుట కొడంబడి సమ్మతి నొసగెను. రోజా కూడ, 'నటులనే చూత' మనియెను, కాని నిశ్చయముగ 'వత్తు'నని వాగ్దానము నీయలేదు. బ్లాకీ వారు వేసమున వచ్చుటకు నిశ్చయించి, పీటరుతో నట్లు జెప్పెను. పిమ్మట పీటరు సెలవు దీసికొని, లాలీ మందిర గృహోన్ముఖుడై యరిగెను.

* * * * *

సాయంకాలము లేబొరేటరిలో సుఖాసీనులై, నాటిరాత్రి జరుగబోవు విందు గూర్చి రోలో మేరీ లనేక విధముల జర్చించుకొనుచు, జేయబోవు యేర్పాటుల నాలోచించుకొనుచుండిరి. రోలో ప్రీసీని పనిపై పోలీసు ఠాణాకు మేయోవద్దకు బంపియుండెను. నాడు తన యింటికి విందుకు రాబోవు యతిథుల నత్కరించుటకు వలయు గొంత సామగ్రిని కొని తెచ్చుటకై